रीजिस्ट्री सं डी — २२१ मूल्य रु 5.00 पैसे
Registered No. D - 221 [Price Rs. 5.00 Paise.
రిజిస్ట్రీ సంఖ్య డి - 221 మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India

## భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది


| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | ४ जून, २००१ / १३ ज्येस्ट, १९२२ शक | खंड १२ |
| No. 1 | New Delhi | Monday | 4th June, 2001 / 13th Jyesta, 1922 Saka | Vol. 12 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 4 జూన్, 2001 / 13 జ్యేష్ఠ, 1922 శక | సంపుటము. 12 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 5th February, 1999 / 15th Magh, 1920 Saka*

The Translation in Telugu of the Factories Act 1948 (Act No. 63 of 1948) is hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

### న్యూఢిల్లీ, 5 ఫిబ్రవరి, 1999 / 15 మాఘ, 1920 శక

ది ఫ్యాక్టరీస్ యాక్టు, 1948 (1948లోని 63వ చట్టము) యొక్క తెలుగు అనువాదము రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురింపబడుచున్నది. ఇది ఆ చట్టమునకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఫ్యాక్టరీల చట్టము, 1948

(1948 లోని 63వ చట్టము)

(23 సెప్టెంబరు, 1948)

ఫ్యాక్టరీలలో శ్రమను క్రమబద్ధము చేయు శాసనమును ఏకీకరించుటకు మరియు సవరించుటకైన చట్టము.

ఫ్యాక్టరీలలో శ్రమను క్రమబద్ధము చేయు శాసనమును ఏకీకరించుట, సవరించుట ఉపయుక్తమైనందున ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది.

## అధ్యాయము — I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఫ్యాక్టరీల చట్టము, 1948 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది 1949 ఏప్రియల్ 1వ తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప— అర్థాన్వయము.

(ఎ) "వయోజనుడు" అనగా పదునెనిమిది సంవత్సరముల వయస్సు పూర్తి అయిన వ్యక్తి అని అర్థము;

(బి) "యువకుడు" అనగా పదునైదు సంవత్సరముల వయస్సు పూర్తి అయి, అయితే పదునెనిమిది సంవత్సరముల వయస్సు పూర్తికాని వ్యక్తి అని అర్థము;

(బిబి) "క్యాలెండరు సంవత్సరము" అనగా ఏ సంవత్సరములోనైనను, జనవరి 1వ తేదీ మొదలుకొని పన్నెండు మాసముల కాలావధి అని అర్థము;

(సి) "బాలుడు" అనగా పదునైదు సంవత్సరముల వయస్సు పూర్తికాని వ్యక్తి అని అర్థము;

(సిఎ) ఈ చట్టములోని ఏదేని నిబంధనకు సంబంధించి "సమర్థ వ్యక్తి" అనగా ఈ చట్టపు నిబంధనల క్రింద ఫ్యాక్టరీలో జరుపవలసిన పరీక్షణలు (టెస్టులు), పరీక్షలు మరియు తనిఖీలు జరుపు నిమిత్తము ఈ క్రింద తెలిపిన అంశములను దృష్టియందుంచుకొని ఛీఫ్ ఇన్‌స్పెక్టరు సమర్థ వ్యక్తిగా గుర్తించినట్టి వ్యక్తి లేక సంస్థ అని అర్థము; ఆ అంశములేవనగా:—

(i) ఆ వ్యక్తికి గల అర్హతలు మరియు అనుభవము; అతనికి అందుబాటులోనున్న సౌకర్యములు; లేక

(ii) అట్టి సంస్థలో నియోగించబడిన వ్యక్తులకు గల అర్హతలు మరియు అనుభవము; అందు వారికి అందుబాటులోనున్న సౌకర్యములు;

ఏదేని ఫ్యాక్టరీకి సంబంధించి ఒకరికంటె ఎక్కువ వ్యక్తులను లేక ఒకటికంటె ఎక్కువ సంస్థలను సమర్థ వ్యక్తిగా గుర్తించవచ్చును;

(సిబి) "సంకటకర ప్రక్రియ" అనగా మొదటి అనుసూచిలో నిర్దిష్టపరచిన ఏదేని పరిశ్రమ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించిననే తప్ప, అందు ఉపయోగించెడి ముడిపదార్థాలు లేక అందలి మధ్యస్థ లేక తయారైన ఉత్పత్తులు, ఉప-ఉత్పత్తులు, వ్యర్థ లేక వ్యర్థ ద్రవ పదార్థాల వలన--

(i) అందు లేక దానికి సంబంధించి నియోగించబడిన వ్యక్తుల ఆరోగ్యమునకు తీవ్రముగా హానికలుగునట్టి, లేక

(ii) సాధారణ పర్యావరణము కలుషితమగునట్టి;

ఏదేని ప్రక్రియ లేక కార్యకలాపము అని అర్థము:

అయితే, రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా మొదటి అనుసూచిలో ఏదేని పరిశ్రమను చేర్చుటచుగాని, వదలివేయుచుగాని, మార్పుచేయుచు గాని ఆ అనుసూచిని సవరించవచ్చును.

(డి) "చిన్నవాడు" అనగా బాలుడుగాని యువకుడుగాని అని అర్థము;

(ఈ) "దినము" అనగా అర్ధరాత్రి నుండి ప్రారంభమగు ఇరువది నాలుగు గంటల కాలము అని అర్థము;

(ఎఫ్) "వారము" అనగా శనివారము రాత్రితోగాని లేక ఒక ప్రత్యేక ప్రాంతమునకు ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టరు వ్రాతమూలకముగా ఆమోదించునట్టి ఇతర రాత్రితోగాని, అర్ధరాత్రి నుండి ప్రారంభమగు ఏడు దినముల కాలావధి అని అర్థము;

(జి) "శక్తి" అనగా విద్యుచ్ఛక్తి లేక యాంత్రికముగా ప్రసరింపజేయ బడునదియు, మానవుల ద్వారా లేక జంతువుల ద్వారా ఉత్పత్తి చేయబడనిదియు అయినట్టి ఏదేని ఇతర రకపు శక్తి అని అర్థము;

(హెచ్) "మూలగతి ఉత్పాదకము" అనగా శక్తిని ఉత్పత్తిచేయు లేక అన్యథా దానిని సమకూర్చు ఏదేని ఇంజను, మోటారు లేక ఇతర ఉపకరణము అని అర్థము;

(ఐ) "ప్రసారణ మెషినరీ" అనగా ఏదేని షాఫ్టు, చక్రము, డ్రమ్ము, పుల్లీ, పుల్లీల సిస్టం, కప్లింగు, క్లచ్చి, డ్రయివింగు బెల్టు లేక ఏదేని మెషినరీకి

లేక ఉపకరణమునకు మూలగతి ఉత్పాదకపు గతిని ప్రసరింపజేయు లేక ఏదేని మెషినరీ లేక ఉపకరణము అట్టి గతిని దాని ద్వారా పొందు ఇతర ఉపకరణము లేక సాధనము అని అర్థము;

(జె) "మెషినరీ" అను పదపరిధియందు మూలగతి ఉత్పాదకములు, ప్రసారణ మెషినరీ మరియు శక్తిని ఉత్పత్తిచేయు, రూపాంతరితముచేయు, ప్రసరింప జేయు, లేక ఉపయోగింపజేయు అన్ని ఇతర ఉపకరణములు చేరియుండును;

(కె) "వినిర్మాణ ప్రక్రియ" అనగా--

(i) ఏదేని వస్తువును లేక పదార్థమును వినియోగించు, విక్రయించు, రవాణాచేయు, ఇచ్చివేయు లేక వ్యయనముచేయు దృష్టితో అట్టి వస్తువును లేక పదార్థమును తయారుచేయు, పరివర్తనముచేయు, మరమ్మతుచేయు, అలంకృతము చేయు, దానికి తుది రూపమునిచ్చు, దానిని ప్యాక్‌చేయు, దానికి నూనెవేయు, దానిని కడుగు, శుభ్రముచేయు, విడగొట్టు, కూల్చివేయు లేక అన్యథా అభిక్రియాన్వితము లేక అనుకూలానుసరణముచేయు, లేక

(ii) నూనె, నీరు లేక మురుగును లేక ఏదేని ఇతర పదార్థమును పంపుచేయు, లేక

(iii) శక్తిని ఉత్పత్తిచేయు, రూపాంతరితముచేయు లేక ప్రసరింప జేయు, లేక

(iv) ముద్రణ కొరకు టైపులు కంపోజుచేయు, లెటరు ప్రెస్సు, లితోగ్రఫీ, ఫోటో గ్రేవూరు, లేక అటువంటి ఇతర ప్రక్రియ ద్వారా ముద్రించు, లేక పుస్తకములు బైండుచేయు, లేక

(v) ఓడలను లేక జలయానములను నిర్మించు, తిరిగి నిర్మించు, మరమ్మతుచేయు, తిరిగి బిగించు, వాటికి తుదిరూపమిచ్చు లేక వాటిని విడగొట్టు, లేక

(vi) ఏదేని వస్తువును కోల్డు స్టోరేజిలో భద్రపరచు లేక నిల్వచేయు,

ఏదేని ప్రక్రియ అని అర్థము;

(ఎల్) "కార్మికుడు" అనగా ఏదేని వినిర్మాణ ప్రక్రియలో, లేక ఏదేని వినిర్మాణ ప్రక్రియకొరకు ఉపయోగించెడి మెషినరీ లేక ఆవరణ యొక్క ఏదేని భాగమును శుభ్రము చేయుటలో లేక వినిర్మాణ ప్రక్రియకు లేక వినిర్మాణ ప్రక్రియ యొక్క విషయవస్తువుకు ఆనుషంగికమైన లేక అందుకు సంబంధించిన ఏదేని ఇతర రకపు పనిలో నేరుగానైనను ఏదేని ఏజెన్సీ (కాంట్రాక్టరుతో సహా) ద్వారా నైనను ముఖ్య నియామకుని ఎరుకతోగాని, అతనికి ఎరుక లేకుండ గాని ప్రతిమూల్యమున కైనను, కాకున్నను నియోగించబడిన వ్యక్తి అని అర్థము; కాని ఈ పదపరిధి యందు సంఘ సాయుధ బలములకు చెందిన ఎవరేని సభ్యుడు చేరియుండడు;

(యమ్) "ఫ్యాక్టరీ" అనగా ప్రాంగణముతోసహా ఏ ఆవరణలో—

(i) పది లేక అంతకెక్కువ మంది కార్మికులు పని చేయుచున్నారో లేక పూర్వవర్తి పండ్రెండు మాసములలో ఏ దినముననైనను పనిచేయుచుండిరో మరియు అందలి ఏ భాగమునందైనను శక్తి సహాయముతో వినిర్మాణ ప్రక్రియ సాగించబడు చున్నదో లేక మామూలుగా అట్లు సాగించబడుచుండునో, లేక

(ii) ఇరవై లేక అంతకెక్కువ మంది కార్మికులు పని చేయుచున్నారో లేక పూర్వవర్తి పండ్రెండు మాసములలో ఏ దినముననైనను పనిచేయుచుండిరో మరియు అందలి ఏ భాగమునందైనను శక్తి సహాయము లేకుండ వినిర్మాణ ప్రక్రియ సాగించబడుచున్నదో లేక మామూలుగా అట్లు సాగించబడుచుండునో—

1952 లోని 35వ చట్టము.

అట్టి ప్రాంగణములతోసహా ఆవరణ అని అర్థము; కాని ఈ పదపరిధి యందు గనుల చట్టము, 1952 యొక్క అమలుకు లోబడియున్న గని, లేక సంఘ సాయుధ బలములకుచెందిన మొబైల్ యూనిటు, రైల్వే రన్నింగు షెడ్, లేక హోటలు, రెస్టారెంటు (ఉపాహారశాల) లేక భోజన గృహము చేరియుండదు.

<u>విశదీకరణ I</u>:— ఈ ఖండము నిమిత్తము కార్మికుల సంఖ్యను లెక్కకట్టుటకు ఒక దినములో వేరువేరు బృందములు, జట్టులలోని కార్మికులందరిని లెక్కించవలెను.

<u>విశదీకరణ II</u>:— ఏదేని ఆవరణలో లేక అందలి భాగములో ఎట్టి వినిర్మాణ ప్రక్రియ గాని సాగించబడుచుండనిచో, అట్టి ఆవరణలో లేక అందలి భాగములో ఏదేని ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ యూనిటును లేక కంప్యూటరు యూనిటును నెలకొల్పినంత మాత్రమున అది ఈ ఖండము నిమిత్తము ఒక ఫ్యాక్టరీ అయినట్లు అన్వయించరాదు.

(యన్) ఏదేని ఫ్యాక్టరీ యొక్క "ఆక్రమణదారు" అనగా ఆ ఫ్యాక్టరీ వ్యవహారములపై అంతిమ నియంత్రణ కలిగియున్న వ్యక్తి అని అర్థము;

అయితే—

(i) ఏదేని ఫర్మ లేక వ్యక్తుల యొక్క ఇతర అసోసియేషను విషయములో దాని భాగస్వాములలో లేక సభ్యులలో ఏ ఒకరినైనను ఆక్రమణదారుగా భావించవలెను;

(ii) ఏదేని కంపెనీ విషయములో డైరెక్టరులలో ఏ ఒకరినైనను ఆక్రమణదారుగా భావించవలెను;

(iii) కేంద్ర ప్రభుత్వమునకు లేక ఏదేని రాజ్య ప్రభుత్వమునకు లేక ఏదేని స్థానిక ప్రాధికార సంస్థకుచెందిన లేక దాని నియంత్రణలోనున్న ఏదేని ఫ్యాక్టరీ విషయంలో ఆ ఫ్యాక్టరీ వ్యవహారములను నిర్వహించుటకు సందర్భానుసారముగా, కేంద్ర ప్రభుత్వముచే లేక రాజ్య ప్రభుత్వముచే లేక స్థానిక ప్రాధికార సంస్థచే నియమించబడిన వ్యక్తిని లేక వ్యక్తులను ఆక్రమణదారుగా లేక ఆక్రమణ దారులుగా భావించవలెను:

అంతేకాకుండా అద్దెకు లభ్యమగు ఏదేని డ్రైడాకులో, మరమ్మత్తు చేయబడు చున్న లేక నిర్వహణ పని జరుపబడుచున్న ఓడ విషయములో,—

(1) ఆ డాకుయొక్క సొంతదారును,——

(ఎ) 6వ పరిచ్ఛేదము, 7వ పరిచ్ఛేదము, 7–ఏ పరిచ్ఛేదము, 7–బి పరిచ్ఛేదము, 11వ పరిచ్ఛేదము లేక 12వ పరిచ్ఛేదము;

(బి) ఆ డాకులో లేక దాని చుట్టు చాలినంత, తగినంత వెలుతురు ఏర్పాటు చేయుటకును, దానిని నిర్వహించుటకును సంబంధించినంతవరకు 17వ పరిచ్ఛేదము;

(సి) అట్టి మరమ్మతు చేయుటకు లేక నిర్వహణకొరకు నియోగించబడిన కార్మికులకు సంబంధించి, 18వ పరిచ్ఛేదము, 19వ పరిచ్ఛేదము, 42వ పరిచ్ఛేదము, 46వ పరిచ్ఛేదము, 47వ పరిచ్ఛేదము, లేక 49వ పరిచ్ఛేదము,

ద్వారా లేక క్రింద నిబంధించబడిన ఏదేని విషయము నిమిత్తము ఆక్రమణదారుగా భావించవలెను;

(2) ఓడయొక్క సొంతదారును లేక అతని ఏజెంటును, లేక మాస్టరును లేక ఓడ బాధ్యతగల ఇతర అధికారిని లేక మరమ్మతు లేక నిర్వహణ పనిచేయుటకు అట్టి సొంతదారు, ఏజెంటు, లేక మాస్టరు, లేక బాధ్యతగల ఇతర అధికారితో కాంట్రాక్టు చేసికొను ఎవరేని వ్యక్తిని——

(ఎ) అతనిచే నేరుగా లేక ఏదేని ఏజెన్సీచే లేక ఏజెన్సీ ద్వారా నియోగించబడిన కార్మికులకు సంబంధించి, మరియు

(బి) అట్టి సొంతదారు, ఏజెంటు, మాస్టరు, లేక ఇతర బాధ్యతగల అధికారిచే అట్టి మరమ్మతు లేక నిర్వహణ పనిచేయుటకు ఉపయోగించెడి మెషినరీ, ప్లాంటు, లేక ఆవరణకు సంబంధించి,

13వ పరిచ్ఛేదము, 14వ పరిచ్ఛేదము, 16వ పరిచ్ఛేదము లేక 17వ పరిచ్ఛేదము (ఈ వినాయింపులో అన్యథా నిబంధింపబడినట్లు తప్ప) లేక అధ్యాయము 4 (27వ పరిచ్ఛేదము తప్ప) 43వ పరిచ్ఛేదము, 44వ పరిచ్ఛేదము లేక 45వ పరిచ్ఛేదము, అధ్యాయము 6, అధ్యాయము 7, అధ్యాయము 8, లేక అధ్యాయము 9 లేక 108వ పరిచ్ఛేదము, 109వ పరిచ్ఛేదము లేక 110వ పరిచ్ఛేదము ద్వారా లేక దాని క్రింద నిబంధించబడిన ఏదేని విషయము నిమిత్తము ఆక్రమణదారుగా భావించవలెను.

(ఓ) x x x x x x x x x

(పి) "విహిత" అనగా రాజ్య ప్రభుత్వముచే ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(క్యూ) x x x x x x x x

(ఆర్) ఒకే రకపు పనిని రెండు లేక అంతకెక్కువ సెట్టులలో (సముదాయములలో) కార్మికులు దినములో నేరువేరు కాలావధులలో పనిచేయుచు

ధేయునెడల, అట్టి ప్రతియొక సెట్టు (సముదాయము) ఒక "బృందము" లేదా "జట్టు" అనబడును మరియు అట్టి ప్రతియొక కాలావధి ఒక "షిఫ్టు" అనబడును.

దినములో సమయమును గూర్చిన నిర్దేశము.

3. ఈ చట్టములో, దినములోని సమయమును గూర్చిన నిర్దేశములు భారత కాలమానమైయుండును; ఇది గ్రీన్‌విచ్ మీన్‌టైం కంటె అయిదున్నర గంటలు ముందుగా ఉండును:

అయితే మామూలుగా భారత కాలమానము పాటించబడని ఏదేని ప్రాంతమునకు రాజ్య ప్రభుత్వము,-

(ఎ) ఆ ప్రాంతమును నిర్దిష్టపరచుచు,

(బి) అందు మామూలుగా పాటించబడు స్థానిక మీన్‌టైంను నిర్వచించుచు, మరియు

(సి) ఆ ప్రాంతములోగల అన్ని ఫ్యాక్టరీలలో లేక ఏదేని ఫ్యాక్టరీలో అట్టి సమయమును పాటించుటకు అనుమతించుచు,

నియమములు చేయవచ్చును.

వేరువేరు శాఖలను, వేరు ఫ్యాక్టరీలుగా, లేక రెండు లేక అంతకంటె ఎక్కువ ఫ్యాక్టరీలను ఒకే ఫ్యాక్టరీగా పరిగణించుటకు అధికారము.

4. తమంతతాము గాని, ఎవరేని ఆక్రమణదారు ఈ విషయమున దరఖాస్తు పెట్టుకొనిన మీదట గాని, రాజ్య ప్రభుత్వము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారాను, తాను సబబని తలచునట్టి షరతులకు లోబరచియు, ఈ చట్టములోని అన్ని లేక ఏవేని ప్రయోజనముల కొరకు, ఒక ఫ్యాక్టరీలో ఆక్రమణదారుకు చెందినట్టి దరఖాస్తులో నిర్దిష్టపరచబడిన వేరువేరు విభాగములను లేక శాఖలను వేరువేరు ఫ్యాక్టరీలుగా ఎంచవలెనని, లేక ఆక్రమణదారుకు చెందినట్టి దరఖాస్తులో నిర్దిష్ట పరచిన రెండు లేక అంతకెక్కువ ఫ్యాక్టరీలను ఒకే ఫ్యాక్టరీగా ఎంచవలెనని ఆదేశించవచ్చును:

అయితే, రాజ్య ప్రభుత్వము తమంతతాముగా ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువేదియు, ఆకర్ణించబడుటకు ఆక్రమణదారుకు అవకాశము ఇచ్చిన పిమ్మటనే తప్ప, అట్లు చేయరాదు.

పబ్లికు అత్యయిక పరిస్థితిలో మినహా యించుటకు అధికారము.

5. పబ్లికు అత్యయిక పరిస్థితి ఏర్పడిన ఏ సందర్భములోనైనను రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, ఏ ఫ్యాక్టరీనైనను ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలనైనను, తాను సబబని తలచునట్టి కాలముపాటు మరియు అట్టి షరతులకు లోబడి, 67వ పరిచ్ఛేదము మినహా ఈ చట్టపు నిబంధనలన్నింటి నుండి యైనను లేక వాటిలో నేటి నుండి యైనను మినహాయించవచ్చును:

అయితే అట్టి అధిసూచన ఏదియు, ఒక తడవకు మూడు మాసములకు మించిన కాలావధికై చేయబడరాదు.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము "పబ్లికు అత్యయిక పరిస్థితి" అనగా యుద్ధము వలన గాని, బాహ్య దురాక్రమణ వలన గాని, అంత:కల్లోలముల వలన గాని భారతదేశము యొక్క, లేక దాని రాజ్యక్షేత్రములోని ఏదేని భాగము యొక్క భద్రతకు భంగము వాటిల్లగల తీవ్రమైన అత్యయిక పరిస్థితి అని అర్థము;

6· (1) రాజ్య ప్రభుత్వము,--

ఫ్యాక్టరీల ఆమోదము లైసెన్సు ఇచ్చుట మరియు రిజిస్ట్రీకరణ·

(ఎ) ఈ చట్టము నిమిత్తము ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల ప్లానులను ఛీఫ్ ఇన్‌స్పెక్టరుకు, లేక రాజ్య ప్రభుత్వమునకు సమర్పించవలెనని కోరుచు,

(ఎఎ) ఫ్యాక్టరీ నెలకొల్పబడు స్థలము కొరకు, మరియు ఏదేని ఫ్యాక్టరీ యొక్క, లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల యొక్క నిర్మాణము లేక విస్తరణ కొరకు రాజ్య ప్రభుత్వము నుండి లేక ఛీఫ్-ఇన్‌స్పెక్టరు నుండి వ్రాతమూలకమైన పూర్వ అనుజ్ఞ పొందవలెనని కోరుచు,

(బి) అట్టి అనుజ్ఞ కొరకైన దరఖాస్తులను పర్యాలోచన చేయుటకొరకు ప్లానులను వినిర్దిష్టతలను (స్పెసిఫికేషనులను) సమర్పించవలెనని కోరుచు,

(సి) అట్టి ప్లానులు మరియు వినిర్దిష్టతల (స్పెసిఫికేషనుల) స్వభావమును తెలుపుచు, వాటిని ఎవరు ధ్రువీకరించవలెనో విహితపరచుచు,

(డి) ఫ్యాక్టరీలను లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలను రిజిస్టరు చేయవలెనని, లైసెన్సు పొందవలెనని కోరుచు, మరియు అట్టి రిజిస్ట్రీకరణ మరియు లైసెన్సుకొరకు మరియు లైసెన్సుల నవీకరణ కొరకు చెల్లించదగు ఫీజును విహిత పరచుచు,

(ఈ) 7వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన నోటీసు ఈయబడిననే తప్ప, ఎట్టి లైసెన్సు మంజూరు చేయరాదని లేక నవీకరించరాదని కోరుచు-

నియమములు చేయవచ్చును·

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎఎ)లో నిర్దేశించిన అనుజ్ఞకొరకైన దరఖాస్తులను ఆ ఉపపరిచ్ఛేదపు ఖండము (బి) క్రింద చేసిన నియమముల ద్వారా కోరిన ప్లానులు మరియు వినిర్దిష్టత (స్పెసిఫికేషను)లతో రాజ్య ప్రభుత్వమునకు లేక ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు రిజిస్టరు టపాలో పంపబడిన మీదట, అది అట్లు పంపబడిన తేదీ నుండి మూడు మాసములలో దరఖాస్తుదారుకు ఎట్టి ఉత్తరువు గాని సంసూచింపబడనియెడల, సదరు దరఖాస్తులో కోరిన అనుజ్ఞ ఒసగబడినట్లు భావించవలెను·

(3) ఫ్యాక్టరీ స్థలమునకు గాని, నిర్మాణమునకు గాని, విస్తరణకు గాని, ఫ్యాక్టరీ రిజిస్ట్రీకరణకు మరియు లైసెన్సునిచ్చుటకు గాని రాజ్య ప్రభుత్వము లేక ఛీఫ్-ఇన్‌స్పెక్టర్ అనుజ్ఞ ఇచ్చుటకు నిరాకరించినయెడల, దరఖాస్తుదారు, అట్టి నిరాకరణ తేదీ నుండి ముప్పది దినములలోపల, ఏ నిర్ణయముపై అపీలు చేయబడుచున్నదో ఆ నిర్ణయము రాజ్య ప్రభుత్వము చేసినదైనచో, కేంద్ర ప్రభుత్వమునకు లేక ఇతర సందర్భములలో రాజ్య ప్రభుత్వమునకు అపీలు చేయవచ్చును·

విశదీకరణ:- ఏదేని ప్లాంటు, లేక మెషినరీ స్థానములో వేరొకటి ఉంచబడినందున లేక విహితపరచబడునట్టి పరిమితులలో, ఏదేని యంత్రము (ప్లాంటు)నకు లేక మెషినరీకి అదనముగా చేర్చినందున ఆ ప్లాంటు లేక మెషినరీ చుట్టు, సురక్షితముగా పనిచేయుటకు కావలసిన కనీసపు ఖాళీ జాగ తగ్గనిచో, లేక

ఆరోగ్యమునకు హానికరమైన ఆవిరి, వేడి లేక ధూళి లేక పొగ బయటికి వచ్చుట వలన లేక వదలబడుట వలన పర్యావరణ పరిస్థితులపై ప్రతికూల ప్రభావముపడనిచో, అట్టి దాని స్థానే వేరొకటి ఉంచినందున లేక దానికి అదనముగా చేర్చినందున మాత్రమే ఫ్యాక్టరీని విస్తరించినట్లు భావించరాదు.

ఆక్రమణదారుచే నోటీసు.

7. (1) ఆక్రమణదారు, తాను ఏదేని ఆవరణను ఒక ఫ్యాక్టరీగా ఆక్రమించుట లేక ఉపయోగించుట ప్రారంభించుటకు కనీసము పదునైదు దినములు ముందుగా ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు వ్రాతమూలకమైన నోటీసు పంపవలెను; ఆ నోటీసులో ఈ క్రింద తెలిపిన వివరములు ఉండవలెను:-

(ఎ) ఫ్యాక్టరీ పేరు, అది ఉన్న చోటు;

(బి) ఆక్రమణదారు పేరు, చిరునామా;

(బిబి) 93వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ఆవరణ లేక భవనము (ప్రాంగణములతోసహా) సొంతదారు పేరు మరియు చిరునామా;

(సి) ఫ్యాక్టరీకి సంబంధించిన సంసూచనలను పంపుటకు చిరునామా;

(డి) (i) ఈ చట్టము ప్రారంభమైన తేదీన ఉన్న ఫ్యాక్టరీల విషయములో, గత పన్నెండు మాసములలో ఆ ఫ్యాక్టరీలో సాగించబడుచుండిన;

(ii) అన్ని ఫ్యాక్టరీల విషయములో మరుసటి పన్నెండు మాసములలో ఆ ఫ్యాక్టరీలో సాగించబడునున్న;

వినిర్మాణ ప్రక్రియ యొక్క స్వభావము;

(ఈ) ఫ్యాక్టరీలో నెలకొల్పబడిన లేక నెలకొల్పబడనున్న మొత్తము నిర్ధారిత అశ్వశక్తి, ఇందు అత్యవసరమునకై విడిగా ఉంచబడిన నిర్ధారిత అశ్వశక్తి చేరియుండదు;

(యఫ్) ఈ చట్టము నిమిత్తము ఫ్యాక్టరీ మేనేజరు పేరు;

(జి) ఫ్యాక్టరీలో బహుశ: నియోగించబడగల కార్మికుల సంఖ్య;

(హెచ్) ఈ చట్టము ప్రారంభమైన తేదీన ఉన్నట్టి ఫ్యాక్టరీ విషయములో గత పన్నెండు మాసములలో ప్రతి దినము నియోగించబడిన కార్మికుల సగటు సంఖ్య;

(ఐ) విహితపరచబడునట్టి ఇతర వివరములు.

(2) మొదటిసారిగా ఈ చట్టము పరిధిలోనికి వచ్చు సంస్థలన్నిటి విషయములో, ఆక్రమణదారు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన వివరములుగల వ్రాతమూలకమైన నోటీసు నొకదానిని ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి ముప్పది దినములలోపల, ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు పంపవలెను.

(3) సంవత్సరములో మామూలుగా ఒక వంద ఎనుబది దినముల కంటె తక్కువ కాలముపాటు వినిర్మాణ ప్రక్రియ జరుపుచుండెడి ఫ్యాక్టరీ, తిరిగి పనిని ప్రారంభించుటకు పూర్వము ఆక్రమణదారు, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన

వివరములుగల వ్రాతమూలకమైన నోటీసు నొకదానిని ఆ పని ప్రారంభించు తేదీకి పూర్వము కనీసము ముప్పది దినములు ముందుగా ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు పంపవలెను.

(4) క్రొత్త మేనేజరు ఎవరైనను నియమింపబడినపుడెల్లను ఆక్రమణదారు, అట్టి వ్యక్తి బాధ్యత చేపట్టిన తేదీ నుండి ఏడు దినములలో వ్రాతమూలకమైన నోటీసు నొకదానిని ఇన్‌స్పెక్టరుకు మరియు దాని నకలును ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు పంపవలెను.

(5) ఏదేని ఫ్యాక్టరీకి ఏ వ్యక్తియు మేనేజరుగా పేర్కొనబడని కాలావధిలో, లేక అట్లు పేర్కొనబడిన వ్యక్తి ఫ్యాక్టరీని నిర్వహించని కాలావధిలో మేనేజరుగా వ్యవహరించుచుండిన వ్యక్తిని లేక అట్లు ఏ వ్యక్తియు వ్యవహరించుచుండనిచో ఆక్రమణదారునే, ఈ చట్టము నిమిత్తము మేనేజరుగా భావించవలెను.

## అధ్యాయము – 2

## తనిఖీ సిబ్బంది

7-ఎ. (1) ప్రతియొక ఆక్రమణదారు, ఫ్యాక్టరీలో కార్మికులు పనిచేయుచున్నపుడు యుక్తముగా ఆచరణ సాధ్యమైనంతమేరకు వారందరికి ఆరోగ్యము, భద్రత మరియు సంక్షేమము ఒనగూడునట్లు చూడవలెను. ఆక్రమణదారు యొక్క సాధారణ కర్తవ్యములు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనల వ్యాపకతకు భంగము లేకుండ, అట్టి కర్తవ్యమును నిర్వర్తించవలసిన విషయములలో ఈ క్రిందివి చేరియుండును:-

(ఎ) ఫ్యాక్టరీలలో భద్రమైనట్టియు ఆరోగ్యమునకు ముప్పుకలిగించనట్టియు ప్లాంటును మరియు పని పద్ధతులను కల్పించి నిర్వహించుట;

(బి) వస్తువులను, పదార్థములను ఉపయోగించుటకు, సంభాళించుటకు, నిలువ చేయుటకు, రవాణా చేయుటకు సంబంధించి భద్రత ఉండునట్లును ఆరోగ్యమునకు ముప్పులేకుండునట్లును ఫ్యాక్టరీలో ఏర్పాట్లు చేయుట;

(సి) పనిచేయుచున్న కార్మికులందరికి ఆరోగ్యము, భద్రత ఒనగూడుటకు అవసరమగునట్టి సమాచారము, బోధన, శిక్షణ, మరియు పర్యవేక్షణ ఏర్పాటు చేయుట;

(డి) ఫ్యాక్టరీలలో పని స్థలాలన్నింటిని భద్రత ఉండునట్టియు, ఆరోగ్యమునకు ముప్పులేకుండునట్టియు స్థితిలో ఉంచుట, అట్టి స్థలములను చేరుటకును, అట్టి స్థలముల నుండి వచ్చుటకును భద్రమైనట్టియు, అట్టి ముప్పు లేకుండునట్టియు మార్గములను కల్పించి, నిర్వహించుట;

(ఈ) ఫ్యాక్టరీలో కార్మికుల కొరకు భద్రమైనట్టియు, ఆరోగ్యమునకు ముప్పులేకుండునట్టియు, సౌకర్యములను చాలినన్ని పని పరిస్థితులను కల్పించి, నిర్వహించుట లేక పరివేక్షించుట (మానిటరుచేయుట) మరియు పనిచేయుచున్నప్పుడు వారి సంక్షేమమునకు వలసిన ఏర్పాట్లు చేయుట.

(3) విహితపరచబడునట్టి సందర్భములలో తప్ప, ప్రతియొక ఆక్రమణదారు, పనిచేయుచున్న కార్మికుల ఆరోగ్యము మరియు భద్రత విషయములో ఒక సాధారణ పాలసీని మరియు అట్టి పాలసీని అమలుపరచుటకై తత్సమయమున అమలునందున్న వ్యవస్థను, ఏర్పాట్లను తెలుపుచు ఒక వ్రాతమూలకమైన కథనమును తయారుచేయవలెను మరియు సముచితమైనంత తరచుగా అట్టి కథనమును సవరించవలెను; అట్టి కథనమును మరియు అందు చేసిన ఏదేని సవరణను విహితపరచబడునట్టి రీతిగా కార్మికులందరి దృష్టికి తేవలెను.

ఫ్యాక్టరీలలో ఉపయోగించెడి వస్తువుల మరియు పదార్థముల గురించి వినిర్మాతలు మొదలైన వారి సాధారణ కర్తవ్యములు.

7-బి. (1) ఏదేని ఫ్యాక్టరీలో ఉపయోగించుటకై ఏదేని వస్తువును డిజైను (రూపకల్పన) చేయు, వినిర్మాణముచేయు, దిగుమతిచేయు లేక సరఫరాచేయు ప్రతియొక వ్యక్తి--

(ఎ) యుక్తముగా ఆచరణ సాధ్యమైనంతమేరకు, ఆ వస్తువును సక్రమముగా ఉపయోగించినపుడు భద్రమైనదిగను కార్మికుల ఆరోగ్యమునకు ముప్పు లేకుండునదిగను, అది డిజైను (రూపకల్పన) చేయబడునట్లును, నిర్మింపబడునట్లును చూడవలెను;

(బి) ఖండము (ఎ) యొక్క నిబంధనలను కట్టుదిట్టముగా అమలు చేయుటకు అవసరమని తలచబడునట్టి పరీక్షణలు మరియు పరీక్షలు జరుపవలెను లేక జరుపుటకు ఏర్పాట్లు చేయవలెను;

(సి) (i) ఆ వస్తువును ఏదేని ఫ్యాక్టరీలో ఉపయోగించుటకు సంబంధించి,

(ii) అది దేనికొరకు ఉపయోగించుటకు డిజైను (రూపకల్పన) చేయబడినదో మరియు పరీక్షణ చేయబడినదో దాని గురించి,

(iii) ఆ వస్తువును ఉపయోగించునపుడు భద్రమైనదిగను కార్మికుల ఆరోగ్యమునకు ముప్పుకలుగకుండునదిగను ఉండుటకు ఏ పరిస్థితులు ఉండునట్లు చూచుట అవసరమో అట్టి ఏవేని పరిస్థితులను గురించి,

తగిన సమాచారము లభించునట్లు చూచుటకు అవసరమైన చర్యలు తీసికొనవలెను:

అయితే, ఏదేని వస్తువు భారతదేశము వెలుపల డిజైను (రూపకల్పన) లేక వినిర్మాణము చేయబడినయెడల--

(ఎ) అట్టి వస్తువు భారతదేశములో వినిర్మాణము చేయబడినచో ఏ ప్రమాణములను కలిగియుండెడిదో తదనురూపముగా అది ఉండునట్లు చూచుట, లేక

(బి) అట్టి వస్తువును వినిర్మాణము చేయుటకు వెలుపలి దేశములో పాటించెడి ప్రమాణాలు భారతదేశములో పాటించెడి ప్రమాణాల కంటె మెరుగైనవైనచో ఆ వస్తువు అట్టి ప్రమాణాలకు అనురూపముగా ఉండునట్లు చూచుట,

దిగుమతిదారుకు తప్పనిసరియైయుండును.

(2) ఏదేని ఫ్యాక్టరీలో ఉపయోగించుట కొరకై ఏదేని వస్తువును రూపకల్పన లేక వినిర్మాణము చేయుటకు పూనుకొను ప్రతియొక వ్యక్తి ఆ రూపకల్పన లేక వస్తువు వలన కార్మికుల ఆరోగ్యమునకు లేక భద్రతకు ఏర్పడగల ఏదేని ముప్పును కనుగొని యుక్తముగా ఆచరణ సాధ్యమైనంతమేరకు, ఆ ముప్పును తొలగించు లేక అతి తక్కువగా ఉండునట్లు చేయు దృష్టితో అవసరమైన పరిశోధన జరుపవచ్చును లేక జరుపుటకు ఏర్పాటు చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) మరియు (2)లలో నున్నదేదియు, ఏ వ్యక్తినైనను, అతనిచేగాని, అతని కోరికపైగాని కాకుండ ఇతర విధముగా జరుపబడిన పరీక్షణ, పరీక్ష లేక పరిశోధన ఫలితములపై అతడు సదరు పరిచ్ఛేదముల నిమిత్తము ఆధారపడుట యుక్తమైనంతమేరకు, అట్టి పరీక్షణ, పరీక్ష లేక పరిశోధన మరల చేయవలెనని అతనిని కోరునదిగా అన్వయించరాదు.

(4) ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2) ద్వారా ఎవరేని వ్యక్తిపై విధించబడిన ఏదేని కర్తవ్యము, అతడు సాగించుచుండెడి వర్తక సరళిలో చేయబడిన వాటికి మరియు అతని నియంత్రణలోనున్న విషయములకు మాత్రమే విస్తరించును.

(5) ఎవరేని వ్యక్తి ఏదేని వస్తువును రూపకల్పన , వినిర్మాణము, దిగుమతి లేక సరఫరా చేయుట, ఆ వస్తువును సముచితముగా ఉపయోగించినపుడు భద్రమైనదిగను కార్మికుల ఆరోగ్యమునకు భంగము కలుగకుండునదిగను ఉండునట్లు చూచుటకై వచనబంధములో నిర్దిష్టపరచిన చర్యలు యుక్తముగా ఆచరణ సాధ్యమైనంతమేరకు తీసికొనుటకు ఆ వస్తువును ఉపయోగించు వ్యక్తి వ్రాసి ఇచ్చిన వచనబంధము ఆధారముగా జరిగినయెడల, ఆ వచనబంధము ఆ వస్తువును రూపకల్పన, వినిర్మాణము, దిగుమతి లేక సరఫరాచేయు వ్యక్తిని, ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (ఎ) ద్వారా విధించిన కర్తవ్యము నుండి ఆ వచనబంధములోని నిబంధనల దృష్ట్యా యుక్తమగునంతమేరకు, విముక్తునిచేయు ప్రభావము కలిగియుండును.

(6) ఏదేని వస్తువును రూపకల్పన, వినిర్మాణము, దిగుమతి, లేక సరఫరా చేసిన వ్యక్తి ఆ వస్తువును ఉపయోగించుటకు సంబంధించి అందించిన ఏదైన సమాచారమును గాని, సలహానుగాని లెక్కచేయకుండా దానిని ఉపయోగించినచో, ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఆ వస్తువును సముచితముగా ఉపయోగించినట్లు ఎంచరాదు.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము "వస్తువు" అను పదపరిధిలో ప్లాంటు మరియు మెషినరీ చేరియుండును.

8. (1) రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము నిమిత్తము ఇన్‌స్పెక్టర్లుగా నుండుటకై విహితపరచబడిన అర్హతలుగల వ్యక్తులను ఇన్‌స్పెక్టర్లుగ నియమించవచ్చును మరియు తాము సబబని తలచు స్థానిక హద్దులను వారికి నియతము చేయవచ్చును. ఇన్‌స్పెక్టర్లు.

(2) రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఏ వ్యక్తినైనను ఛీఫ్-ఇన్‌స్పెక్టరుగ నియమించవచ్చును; అతడు ఈ చట్టము క్రింద ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు ఒసగబడిన అధికారములతోపాటు రాజ్యమునందంతటను ఇన్‌స్పెక్టరు అధికారములను వినియోగించవలెను.

(2-ఎ) రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, చీఫ్-ఇన్‌స్పెక్టరుకు సహాయపడుటకును, చీఫ్-ఇన్‌స్పెక్టరు యొక్క అధికారములలో అట్టి అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి వాటిని వినియోగించుటకును తాను సబబని భావించునంత మంది అదనపు చీఫ్-ఇన్‌స్పెక్టర్లను, జాయింటు చీఫ్-ఇన్‌స్పెక్టర్లను, డిప్యూటీ చీఫ్-ఇన్‌స్పెక్టర్లను మరియు ఇతర అధికారులను నియమించవచ్చును.

(2-బి) ఉపపరిచ్ఛేదము (2-ఎ) క్రింద నియమించబడిన ప్రతియొక అదనపు చీఫ్-ఇన్‌స్పెక్టరు, జాయింటు చీఫ్-ఇన్‌స్పెక్టరు, డిప్యూటీ చీఫ్-ఇన్‌స్పెక్టరు మరియు ఇతర అధికారి తాను నియమించబడిన అధిసూచనలో నిర్దిష్టపరచబడినట్టి చీఫ్-ఇన్‌స్పెక్టరు యొక్క అధికారములకు అదనముగా రాజ్యమందంతటను ఇన్‌స్పెక్టరు యొక్క అధికారములను వినియోగించవలెను.

(3) ఏదేని ఫ్యాక్టరీలో లేక అందు సాగించబడెడి ఏదేని ప్రక్రియ లేక వర్తకములో లేక దానికి సంబంధించిన ఏదేని పేటెంటు లేక మెషినరీలో ప్రత్యక్షముగ గాని, పరోక్షముగగాని హితము కలిగియున్న లేక కలిగియున్నవాడగు ఏ వ్యక్తియు ఉపపరిచ్ఛేదము (1), ఉపపరిచ్ఛేదము (2), ఉపపరిచ్ఛేదము (2ఎ) లేక ఉపపరిచ్ఛేదము (5) క్రింద నియమింపబడరాదు లేక అట్లు నియమింపబడియుండి పదవిలో కొనసాగరాదు.

(4) ప్రతియొక జిల్లా మేజిస్ట్రేటు తన జిల్లాకు ఇన్‌స్పెక్టరుగ ఉండవలెను.

(5) రాజ్యప్రభుత్వము పైన తెల్పబడిన అధిసూచన ద్వారా ఈ చట్ట ప్రయోజనములన్నింటి కొరకైనను లేక వాటిలో నేటి కొరకైనను తాము సబబని తలచునట్టి పబ్లికు అధికారులను వారికి నియతము చేయబడు ఆయా స్థానిక హద్దులలో అడిషనల్ (అదనపు) ఇన్‌స్పెక్టర్లుగ కూడ నియమించవచ్చును.

(6) ఏదేని ప్రాంతమునందు ఒకరి కంటె ఎక్కువ మంది ఇన్‌స్పెక్టర్లు ఉన్నయెడల, రాజ్యప్రభుత్వము పైన చెప్పబడినట్లుగ అధిసూచన ద్వారా ఆయా ఇన్‌స్పెక్టర్లు ఏవి అధికారములను వినియోగించవలెనో మరియు విహిత నోటీసులను ఏవి ఇన్‌స్పెక్టరుకు పంపవలెనో ప్రఖ్యానించవచ్చును.

(7) ఈ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన ప్రతియొక చీఫ్-ఇన్‌స్పెక్టరు, అడిషనల్ చీఫ్-ఇన్‌స్పెక్టరు, జాయింటు చీఫ్-ఇన్‌స్పెక్టరు, డిప్యూటీ చీఫ్-ఇన్‌స్పెక్టరు
1860 లోని 45. ఇన్‌స్పెక్టరు మరియు ఇతర ప్రతియొక అధికారి భారత శిక్షాస్మృతి భావపరిధిలో పబ్లికు సేవకుడుగా భావించబడవలెను; అతడు ఈ విషయమున రాజ్యప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రాధికారికి పదవీరీత్యా అధీనస్థుడైయుండును.

ఇన్‌స్పెక్టర్ల అధికారములు. 9. ఈ విషయమున చేయబడిన ఏవేని నియమములకు లోబడి ఇన్‌స్పెక్టరు, తాను నియమించబడిన స్థానిక హద్దులలో---

(ఎ) ఒక ఫ్యాక్టరీగా ఉపయోగించబడుచున్న లేక ఉపయోగింపబడుచున్నదని తాను విశ్వసించుటకు తనకు కారణముగల ఏ స్థలమునందైనను ప్రభుత్వ సేవలో లేక ఏదేని స్థానిక లేక ఇతర పబ్లికు ప్రాధికార సంస్థ సేవలోనున్న వ్యక్తులలో నుండి తాను సబబని తలచునంతమంది సహాయకులతో లేక ఎవరేని ఒక నిపుణునితో ప్రవేశించవచ్చును.

(బి) ఆవరణను, ప్లాంటును, మెషినరీని, వస్తువును లేక పదార్థమును పరీక్షించవచ్చును;

(సి) ఏదేని దుర్ఘటన లేక అపాయకర సంఘటనను గూర్చి దాని వలన శారీరక క్షతి లేక అశక్తత కలిగినను, లేకున్ననుసరే పరిశీలన జరుపవచ్చును; అట్టి పరిశీలనకు అవసరమని తాను భావించునట్టి కథనమును అచ్చటనే గాని ఇతర చోటగాని వ్రాసికొనవచ్చును.

(డి) ఫ్యాక్టరీకి సంబంధించిన ఏదేని విహిత రిజిస్టరును లేక ఏదేని ఇతర దస్తావేజును దాఖలుచేయుమని కోరవచ్చును;

(ఈ) చేయబడినదని విశ్వసించుటకు తనకు కారణమున్నట్టి ఈ చట్టము క్రింది ఏదేని అపరాధము విషయములో తాను అవసరమని భావించునట్టి ఏదేని రిజిస్టరును, రికార్డును లేక ఇతర దస్తావేజును లేక అందలి ఏదైన భాగమును అభిగ్రహించవచ్చును లేక దాని నకళ్ళు తీసికొనవచ్చును;

(ఎఫ్) ఏదేని ఆవరణను లేక అందలి భాగమును లేక అందు పడియున్న ఏదేని వస్తువును, ఖండము (బి) క్రింద ఏదేని పరీక్షచేయు నిమిత్తము అవసరమగునంతకాలము (సాధారణముగా గాని, ప్రత్యేక విషయములో గాని) యథాతథముగా ఉండనీయవలెనని ఆక్రమణదారును ఆదేశించవచ్చును;

(జి) అవసరమగు ఏదేని ఉపకరణము లేక సరంజామా తనతో తీసికొని పోయి, ఖండము (బి) క్రింద ఏదైన పరీక్షచేయు నిమిత్తము అవసరమని తాను భావించునట్టి కొలతలు, ఫోటోలు తీసికొనవచ్చును మరియు అట్టి రికార్డులను తయారు చేసికొనవచ్చును;

(హెచ్) కార్మికుల ఆరోగ్యమునకు లేక భద్రతకు అపాయము కలిగించినదని లేక బహుశ: కలిగించగలదని తనకు కాన్పించు ఏదేని వస్తువు లేక పదార్థము ఏదేని ఆవరణలో కనుగొనబడినచో, దానిని (ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ఆ పరిస్థితులలో అవసరమైననే తప్ప దానికి చెరుపు కలిగించకుండునట్లు లేక అది నాశనము కాకుండునట్లు) విడగొట్టవలెనని లేక ఏదేని ప్రక్రియకు లేక పరీక్షణకు లోబరచవలెనని ఆదేశించవచ్చును మరియు అట్టి ఏదేని వస్తువును లేక పదార్థమును లేక అందలి భాగమును తన స్వాధీనములోనికి తీసికొని అట్టి పరీక్షకొరకు అవసరమగునంత కాలము ఉంచుకొనవచ్చును;

(ఐ) విహితపరచబడునట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును.

10. (1) రాజ్యప్రభుత్వము అర్హులైన వైద్య వృత్తిదారులను వారికి నియతము చేయునట్టి స్థానిక హద్దులలో, లేక అట్టి ఫ్యాక్టరీ లేక అట్టి వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల కొరకు ఈ చట్టము నిమిత్తము ధ్రువీకరించు సర్జనులుగా నియమించవచ్చును. ధ్రువీకరించు సర్జనులు.

(2) రాజ్యప్రభుత్వ ఆమోదముతో ధ్రువీకరించు సర్జను ఈ చట్టము క్రింద తనకు గల అధికారములలో నేటినైనను తాను నిర్దిష్టపరచు కాలావధిపాటు మరియు రాజ్యప్రభుత్వము విధించుట సబబని తలచు షరతులకులోబడి వినియోగించుటకు అర్హతగల వైద్యవృత్తిదారు కెవరికైనను ప్రాధికార మొసగవచ్చును. ఈ చట్టములో ధ్రువీకరించు సర్జనులను గూర్చిన నిర్దేశములలో, అట్లు ప్రాధికార మొసగబడిన ఎవరేని అర్హతగల వైద్యవృత్తిదారును గూర్చిన నిర్దేశములు చేరి యున్నట్లు భావించబడవలెను.

(3) ఫ్యాక్టరీ ఆక్రమణదారుగానున్న లేక ఆక్రమణదారగు లేక అందులో లేక అందు సాగింపబడు ఏదేని ప్రక్రియ లేక వర్తకములో లేక దానికి సంబంధించి ఏదేని పేటెంటు లేక మెషినరీలో ప్రత్యక్షముగ గాని పరోక్షముగ గాని హితము కలిగి యున్న లేక కలిగియున్నవాడగు లేక ఫ్యాక్టరీలో అన్యథా నియోగించబడియున్న ఏ వ్యక్తియు, ధ్రువీకరించు సర్జనుగా నియమింపబడరాదు లేక ఆ సర్జను యొక్క

అధికారములను వినియోగించుటకు ప్రాధికారమొసగబడరాదు లేక అట్లు నియమింప బడియున్నచో లేక ప్రాధికారమొసగబడియున్నచో, అట్టి అధికార వినియోగమును కొనసాగించరాదు;

అయితే రాజ్యప్రభుత్వము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా మరియు ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచునట్టి షరతులకులోబడి, ఏదేని ఫ్యాక్టరీ లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల విషయములో ఏ వ్యక్తినైనను లేక ఏ వర్గపు వ్యక్తులనైనను ఈ ఉపపరిచ్ఛేదపు నిబంధనల నుండి మినహాయించవచ్చును.

(4) ధ్రువీకరించు సర్జను ఈ క్రింది వాటికి సంబంధించి విహితము చేయబడు కర్తవ్యములను నెరవేర్చవలెను:-

(ఎ) ఈ చట్టము క్రింద చిన్నవారిని పరీక్షచేయుట, మరియు ధ్రువీకరించుట;

(బి) ఫ్యాక్టరీలలో, విహితపరచబడునట్టి ప్రమాదకరమైన ఉపజీవికలలో గాని ప్రక్రియలలో గాని నియోగింపబడిన వ్యక్తులను పరీక్షచేయుట;

(సి) ఏదేని ఫ్యాక్టరీ కొరకు లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల కొరకు-

(i) అందు సాగించబడుచున్న వినిర్మాణ ప్రక్రియ యొక్క స్వభావమునుబట్టి లేక అందలి ఇతర పని పరిస్థితుల వలన రుగ్మత కలిగినదని విశ్వసించుటకు యుక్తమైన కారణమున్నట్టి సందర్భములలో;

(ii) అందు సాగింపబడుచున్న వినిర్మాణ ప్రక్రియలలో గాని అందు ఉపయోగించబడుచున్న పదార్థములలో గాని ఏదేని మార్పు కారణముగ లేక వినిర్మాణ ప్రక్రియలో ఏదేని నూతన వినిర్మాణ ప్రక్రియను లేక ఏదేని వినిర్మాణ ప్రక్రియలో వాడుటకు ఏదేని నూతన పదార్థమును ప్రవేశపెట్టిన కారణముగ ఆ వినిర్మాణ ప్రక్రియలో నియోగింపబడిన కార్మికుల ఆరోగ్యమునకు బహుశః భంగము కలుగునెడల;

(iii) చిన్నవారి ఆరోగ్యమునకు బహుశః హాని కలిగించగల ఏదేని పనిలో చిన్నవారు నియోగించబడియున్న లేక నియోగించబడ నున్నయెడల-

విహితపరచబడునట్టి వైద్య సంబంధమైన పర్యవేక్షణ చేయుట.

1916 లోని 7వ చట్టము.
1933 లోని 27వ చట్టము.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదములో "అర్హతగల వైద్యవృత్తిదారు" అనగా భారత వైద్య డిగ్రీల చట్టము, 1916కు గల అనుసూచిలో లేక భారత వైద్య పరిషత్తు చట్టము, 1933నకు గల అనుసూచిలలో నిర్దిష్టపరచబడిన ప్రాధికారిచే ఒసగబడిన అర్హతలుగల వ్యక్తి అని అర్థము.

## అధ్యాయము - 3

## ఆరోగ్యము

11. (1) ప్రతియొక ఫ్యాక్టరీని శుభ్రముగాను ఏదేని మురికి కాలువ, మరుగుదొడ్డి, లేక ఇతర న్యూసెన్సు నుండి దుర్గంధము వెలువడకుండను ఉంచవలెను మరియు ప్రత్యేకముగా:- శుభ్రత.

(ఎ) ప్రతి దినము పని గదులలోని నేలపై, బెంచీలపై, మెట్లపై మరియు వసారా దారులలో చేరిన దుమ్ము, చెత్తా చెదారమును ఊడ్చుట ద్వారా గాని లేక ఏదైన ఇతర ప్రభావవంతమైన పద్ధతి ద్వారా గాని తొలగించి దానిని తగురీతిగ వ్యయనము చేయవలెను.

(బి) ప్రతియొక పని గదిలోని నేలను కనీసము వారమునకొక పర్యాయము అవసరమైనచోట క్రిమిసంహారములనుపయోగించి కడుగుట ద్వారా లేక ఏదేని ఇతర ప్రభావవంతమైన పద్ధతి ద్వారా శుభ్రపరచవలెను.

(సి) ఏదేని వినిర్మాణ ప్రక్రియ మూలముగా నేల తడిసిపోయి నీరు తీసి వేయుటకు వీలుండునెడల ప్రభావవంతమైన మురుగునీటిపారుదల సదుపాయములను ఏర్పాటు చేసి నిర్వహించుచుండవలెను.

(డి) గదులలోపలి అన్ని గోడలకు మరియు అడ్డుగోడలకు (పార్టిషనులకు) అన్ని పైకప్పులకు లేక పైభాగములకు మరియు వసారాదారుల యొక్కయు, మెట్లయొక్కయు అన్ని గోడల ప్రక్కలకు పైభాగములకు-

(i) కడిగివేయుటకు వీలున్న వాటరు పెయింటుకానట్టి పెయింటు లేక వార్నిషు పూయబడియున్నయెడల, ప్రతి ఐదు సంవత్సరముల కాలావధిలో కనీసము ఒకసారి మరల పెయింటు లేక వార్నిషు పూయవలెను.

(iఏ) కడిగివేయుటకు వీలున్న వాటరు పెయింటుతో, అవి పెయింటు చేయబడియున్నయెడల, ప్రతి మూడు సంవత్సరముల కాలావధిలో కనీసము ఒకసారి అట్టి పెయింటుతో కనీసము ఒక కోటు పూతపూసి తిరిగి పెయింటు చేయవలెను, మరియు ప్రతి ఆరు మాసముల కాలావధిలో కనీసము ఒకసారి వాటిని కడుగవలెను.

(ii) అవి పెయింటు లేక వార్నిషు పూయబడియున్నయెడల, లేక నున్నటి అభేద్యమైన ఉపరితలము కలవైయున్నయెడల, ప్రతి పదునాలుగు మాసముల కాలావధిలో కనీసము ఒకసారి విహితము చేయబడిన పద్ధతిలో శుభ్రపరచవలెను.

(iii) ఏదేని ఇతర సందర్భములో, సున్నము లేక రంగు వేయవలెను, ప్రతి పదునాలుగు మాసముల కాలావధిలో కనీసము ఒకసారి ఆ సున్నము లేక రంగు వేయవలెను.

(డిడి) అన్ని తలుపులకు, కిటికీ చట్రములకు ఇతర కలప లేక లోహపు చట్రి నిర్మాణమునకు షట్టర్లకు పెయింటు లేక వార్నిషు పూసియుంచవలెను; ప్రతి అయిదు సంవత్సరముల కాలావధిలో కనీసము ఒకసారి అయినను ఆ పెయింటు లేక వార్నిషు పూయించవలెను.

(ఈ) ఖండము (డి)చే కోరబడిన పనులు ఏ తేదీలలో [illegible]బడినవో, ఆ తేదీలను విహిత రిజిస్టరులో నమోదు చేయవలెను.

(2) ఏదేని ఫ్యాక్టరీలో లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలో లేక ఏదేని ఫ్యాక్టరీ యొక్క లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల యొక్క ఏదేని భాగములో జరుపబడెడి పనుల స్వభావము దృష్ట్యా ఉపపరిచ్ఛేదము (1) లోని నిబంధనలన్నింటిని గాని లేక వాటిలో నేటినైనను గాని పాటించుటకు ఆక్రమణదారుకు సాధ్యముకానిచో, రాజ్యప్రభుత్వము ఉత్తరువు ద్వారా అట్టి ఫ్యాక్టరీని లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలను లేక భాగములను ఆ ఉపపరిచ్ఛేదపు నిబంధనలలో దేనినుండియైనను మినహాయించి ఫ్యాక్టరీని శుభ్రముగా నుంచుటకై ప్రత్యామ్నాయ పద్ధతులను నిర్దిష్టపరచవచ్చును.

వ్యర్థ పదార్థము మరియు వ్యర్థ ద్రవ పదార్థముల వ్యయనము.

12. (1) ప్రతి ఫ్యాక్టరీలోను సాగించబడెడి వినిర్మాణ ప్రక్రియ వలన ఏర్పడు వ్యర్థ పదార్థమును మరియు వ్యర్థ [illegible]వ పదార్థములను హా[illegible]కరముగా ఉండకుండునట్లు శుభ్రపరచుటకును వ్యయనము చేయుటకును ప్రభావవంతమైన ఏర్పాట్లు చేయవలెను.

(2) రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడవలసిన ఏర్పాట్లను విహితము చేయుచు లేక, ఉపపరిచ్ఛేదము (1) ననుసరించి చేయబడిన ఏర్పాట్లు విహితపరచబడునట్టి ప్రాధికారిచే ఆమోదింపబడవలెనని కోరుచు [illegible]యమము లను చేయవచ్చును.

వాయు ప్రసరణ మరియు ఉష్ణోగ్రత.

13. (1) ప్రతి ఫ్యాక్టరీలోను ప్రతియొక పని గదిలో క్రింది వాటిని సమకూర్చి నిర్వహించుటకు ప్రభావవంతమైన మరియు తగిన ఏర్పాటు చేయవలెను:

(ఎ) స్వచ్ఛమైన గాలి ధారాళముగా వచ్చుటకై చాలినంత వాయు ప్రసరణము, మరియు

(బి) అందలి కార్మికులు యుక్తమైనంత హాయిగా ఉండునంతటి మరియు ఆరోగ్యమునకు హాని కలుగకుండ చేయునంతటి ఉష్ణోగ్రత మరియు ప్రత్యేకముగా—

(i) గోడల మరియు పైకప్పుల నిర్మాణ సామగ్రి ఆ ఉష్ణోగ్రతలను హెచ్చించునదికాక, సాధ్యమైనంత తక్కువగ ఉండునదై ఉండవలెను. మరియు అవి ఆ ప్రకారము రూపొందించవలెను.

(ii) ఫ్యాక్టరీలో జరుపబడెడి పని, అత్యధిక ఉష్ణోగ్రతను ఉత్పన్నము చేయు లేక బహుశ: చేయగల స్వభావముగలదైనయెడల, కార్మికులను అత్యధిక ఉష్ణోగ్రత నుండి రక్షించుటకు పని గది నుండి, [illegible]ట్లు ఉష్ణోగ్రతను ఉత్పన్నముచేయు ప్రక్రియను వేరుచేయుట ద్వారా, వేడిగల భాగములను ఇన్సులేటు చేయుట ద్వారా లేక ప్రభావవంతమైన ఇతర పద్ధతుల ద్వారా ఆచరణ సాధ్యమైనట్టి తగిన చర్యలు తీసుకొనవలెను.

(2) రాజ్యప్రభుత్వము, ఏదేని ఫ్యాక్టరి లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలకు లేక వాటి భాగములకు చాలినంత వాయు ప్రసరణమునకు మరియు యుక్తమైన ఉష్ణోగ్రతకు ప్రమాణమును విహితము చేయవచ్చును; నిర్దిష్టపరచ బడునట్టి స్థలములో మరియు అట్టి స్థితిలో సముచితమైన కొలత ఉపకరణములను ఏర్పాటు చేయవలెననియు విహితపరచబడునట్టి రికార్డులను నిర్వహించవలెననియు ఆదేశించవచ్చును.

(3) ఏదేని ఫ్యాక్టరీలో అత్యధికముగా ఉన్న ఉష్ణోగ్రతను తగు చర్యలు అవలంబించి తగ్గించవచ్చునని ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు తోచినచో, అతడు, ఉపపరిచ్ఛేదము (2) క్రింద చేసిన నియమములకు భంగము లేకుండ, తన అభిప్రాయములో అవలంబించవలసిన చర్యలను నిర్దిష్టపరచుచు వ్రాతమూలకమైన ఉత్తరువును ఆక్రమణదారుకు తాఖీలుచేసి వాటిని నిర్దిష్ట తేదికి పూర్వము తీసికొనవలెనని కోరవచ్చును.

14. (1) ఏ ఫ్యాక్టరీలో వినిర్మాణ ప్రక్రియ సాగించబడుట వలన, అందు వినియోగించబడియున్న కార్మికులకు హానికరము లేక క్లేశకరముకాగల స్వభావపు దుమ్ము లేక పొగ లేక ఇతర మలినము ఏదైనను అట్లు హానికరము లేక క్లేశ కరము కాగలంతగా లేక ఏదైన దుమ్ము గణనీయమైనంతగా ఏర్పడునో అట్టి ప్రతి ఫ్యాక్టరీలోను, ఏ పనిగదిలోనైనను దానిని పీల్చుకొనుటకు లేక అది పోగు అగుటను నివారించుటకు ప్రభావవంతమైన చర్యలు తీసికొనవలెను. మరియు అందు నిమిత్తము ఏదేని నిష్కాసక (ఎగ్జాస్టు) ఉపకరణము అవసరమగుచో దానికి ఆ దుమ్ము, పొగ లేక ఇతర మలినమువెడలు మూలస్థానమునకు సాధ్యమైనంత దగ్గరగా అమర్చవలెను, మరియు అట్టి స్థలమునకు చుట్టు సాధ్యమైనంతవరకు కంచె ఏర్పాటు చేయవలెను. దుమ్ము, పొగ.

(2) ఏ ఫ్యాక్టరీలోను అంతర్దహన శక్తిగల ఎట్టి స్థావర ఇంజనును గాని, దాని నిష్కాసము (ఎగ్జాస్టు) బయట గాలిలోనికి పోవునట్లు ఏర్పాటు చేసిననే తప్ప నడుపరాదు మరియు ఏ గదిలోను అంతర్దహన శక్తిగల ఏ ఇతర ఇంజనును గాని, దాని నుండి వెలువడు పొగలు ఆ గదిలో, నియోగించబడియున్న కార్మికులకు హానికరమగునట్లు నిండుటను నివారించుటకై ప్రభావవంతమైన చర్యలు తీసికొనిననే తప్ప, నడుపరాదు.

15. (1) గాలిలో తేమను కృత్రిమముగా పెంచెడి ఫ్యాక్టరీలన్నిటి విష యములో రాజ్యప్రభుత్వము-- కృత్రిమ తేమదనము.

(ఎ) తేమదనపు ప్రమాణములను విహితపరచుచు,

(బి) గాలిలో తేమను కృత్రిమముగా పెంచుటకై ఉపయోగించెడి పద్ధతు లను క్రమబద్ధము చేయుచు,

(సి) గాలిలో తేమను నిర్ధారణ చేయుట కొరకు విహిత పరీక్షలను సరిగా జరుపవలెననియు రికార్డు చేయవలెననియు ఆదేశించుచు;

(డి) పని గదులలో చాలినంత వాయు ప్రసరణమును సమకూర్చుటకు గాలిని చల్లబరచుటకు అవలంబించవలసిన పద్ధతులను విశదపరచుచు—

నియమములను చేయవచ్చును.

(2) గాలిలో తేమను కృత్రిమముగా పెంచెడి ఏ ఫ్యాక్టరీలోనైనను ఆ ప్రయోజనము కొరకు ఉపయోగించెడి నీటిని, పబ్లికు సరఫరా వనరు నుండి గాని ఇతర మంచినీటి వనరు నుండి గాని తీసికొనవలెను. లేక అట్లు ఉపయోగించబడుటకు పూర్వము సరిగా శుభ్రపరచవలెను.

(3) ఏదేని ఫ్యాక్టరీలో తేమను పెంచుటకు ఉపయోగించెడిదియు ఉప పరిచ్ఛేదము (2) క్రింద సరిగా శుభ్రపరచబడవలసినదియు అయిన నీరు సరిగా శుభ్రపరచబడలేదని ఇన్‌స్పెక్టరుకు తోచినచో అతడు, అవలంభించబడవలెనని తాను అభిప్రాయపడు చర్యలను నిర్దిష్టపరచుచు నిర్దిష్ట తేదీకి పూర్వము ఆ చర్యలు జరుపవలెనని కోరుచు వ్రాతమూలకమైన ఉత్తరువును ఫ్యాక్టరీ మేనేజరుకు తామీలు చేయవచ్చును.

అతి జన సమ్మర్ధము. 16. (1) ఏ ఫ్యాక్టరీలోనైనను ఏ గదిలోను అందు నియోగించబడిన కార్మికుల, ఆరోగ్యమునకు హానికరమగునంత అతి జనసమ్మర్ధముగా ఉండరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క వ్యాపకతకు భంగము లేకుండ, ఈ చట్టము ప్రారంభమగు తేదీన ఉన్న ఫ్యాక్టరీ యొక్క ప్రతి పని గదికి అందు నియోగించబడిన ప్రతి కార్మికునికి కనీసము 9.9 ఘనపు మీటర్ల స్థలము మరియు ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట నిర్మించబడిన ఫ్యాక్టరీ యొక్క ప్రతి పని గదికి అందు నియోగించబడిన ప్రతి కార్మికునికి కనీసము 14.2 ఘనపు మీటర్ల స్థలము ఉండవలెను. మరియు ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము, గదియొక్క నేలమట్టము నుండి 4.2 మీటర్ల కంటె ఎక్కువ ఎత్తుగానైన ఉన్న ఏ స్థలమును లెక్కలోనికి తీసుకొనరాదు.

(3) చీఫ్-ఇన్‌స్పెక్టరు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా కోరినచో, ఫ్యాక్టరీ యొక్క ప్రతియొక పని గదిలో, ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించి ఆ గదిలోనియోగించబడదగు కార్మికుల గరిష్ఠ సంఖ్యను నిర్దిష్టపరచుచు నోటీసును పెట్టవలెను.

(4) ఏదేని పనిగది విషయములో, అందు నియోగించబడిన కార్మికుల ఆరోగ్యము దృష్ట్యా ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించుట అవసరమని చీఫ్-ఇన్‌స్పెక్టరు భావించినచో, అతడు ఏవేని షరతులు విధించుట సబబని తలచినచో అట్టి షరతులకులోబడి వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ఆ గదిని ఈ పరిచ్ఛేదపు నిబంధనల నుండి మినహాయించవచ్చును.

వెలుతురు. 17. (1) ఫ్యాక్టరీలో కార్మికులు ఎచట పనిచేయుదురో లేక ఎచట నుండి వారు వెళ్ళుదురో అట్టి ప్రతియొక భాగములో సహజమైన లేక కృత్రిమమైన లేక రెండు రకముల చాలినంత మరియు యథోచితమైన వెలుతురు ఉండునట్లు ఏర్పాటు చేసి నిర్వహించుచుండవలెను.

(2) ప్రతియొక ఫ్యాక్టరీలోని పనిగదులలో వెలుతురుకై ఉపయోగించెడి అన్ని అద్దాల కిటికీలను, మరియు పైకప్పు అద్దపు కిటికీలను లోపల మరియు బయట రెండువైపులను శుభ్రముగను మరియు 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద చేయబడిన ఏనేని నియమముల యొక్క నిబంధనలను పాటించుట వీలున్నంతమేరకు అటంకమేదియు కలుగకుండునట్లు ఉంచవలెను.

(3) ప్రతియొక ఫ్యాక్టరీలో-

(ఎ) నేరుగ వెలుతురు నుండి గాని నున్నటి లేక పాలీష్ చేయబడిన ఉపరితలము నుండి గాని పరావర్తనము ద్వారా కలుగు మిరుమిట్లు గొలుపు వెలుగు (గ్లేరు)ను;

(బి) ఏ కార్మికునకైనను కండ్లకు బాధను కలిగించు లేక ప్రమాదము కలుగుమేరకు నీడలు ఏర్పడకుండను,

నివారించుటకై సాధ్యమైనంతమేరకు ప్రభావవంతమైన ఏర్పాటు చేయవలెను.

(4) రాజ్యప్రభుత్వము, ఫ్యాక్టరీల కొరకు లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల కొరకు లేక ఏదేని వినిర్మాణ ప్రక్రియ కొరకు చాలినంత మరియు యథోచితమైన వెలుతురు ప్రమాణములను విహితము చేయవచ్చును.

18. (1) ప్రతియొక ఫ్యాక్టరీలో నియోగించబడిన కార్మికులందరికి అందు సౌకర్యముగా నుండు యథోచితమైన స్థలములో స్వచ్ఛమైన మంచినీటిని చాలినంత సరఫరా చేయుటకై ఏర్పాటుచేసి, నిర్వహించుచుండవలెను. మంచినీరు.

(2) ఫ్యాక్టరీలో నియోగింపబడిన కార్మికులలో ఎక్కువ మందికి అర్థమగు భాషలో "మంచినీరు" అని అట్టి స్థలములన్నిటిలో స్పష్టముగ వ్రాసియుంచవలెను. అట్టి స్థలమేదియు ఏదేని కడుగుకొను స్థలమునకు, మూత్రశాలకు లేక పాకీదొడ్డికి, ఉమ్మివేయు పాత్రకు, మురుగు లేక వ్యర్థ ద్రవ పదార్థములు వెడలెడి కప్పులేని కాలువకు లేక ఏదేని అపరిశుద్ధతకు హేతువగు మరేదానికైనను ఆరుమీటర్ల లోపల,- అంతకు తక్కువ దూరమును ఛీఫ్-ఇన్‌స్పెక్టరు వ్రాత మూలకముగా ఆమోదించిననే తప్ప- ఉండరాదు.

(3) మామూలుగా రెండు వందల ఏబది కార్మికుల కంటె ఎక్కువ మంది నియోగింపబడిన ప్రతి ఫ్యాక్టరీలో, వాతావరణము యొక్క ఉష్ణోగ్రత అత్యధికముగా ఉన్నపుడు మంచినీటిని ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా చల్లబరచుటకు మరియు దానిని పంపిణీ చేయుటకు ఏర్పాటు చేయవలెను.

(4) అన్ని ఫ్యాక్టరీల విషయములో లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల విషయములో ఉపపరిచ్ఛేదము (1), (2) మరియు (3)ల యొక్క నిబంధనలు పాటింపబడునట్లు చేయుటకును, ఫ్యాక్టరీలలో మంచినీటి సరఫరాను విహిత ప్రాధికారులు పరీక్షించుటకును రాజ్యప్రభుత్వము నియమములను చేయవచ్చును.

19. (1) ప్రతియొక ఫ్యాక్టరీలో- పాకీదొడ్లు, మూత్రశాలలు.

(ఎ) కార్మికులు ఫ్యాక్టరీలోనున్నప్పుడు అన్ని వేళలందును వారికి అందు బాటులో ఉండునట్లు విహితపరచబడిన నమూనాలో చాలినన్ని పాకీదొడ్లను, మూత్ర శాలలను సౌకర్యముగా ఉండునట్టి స్థలములలో ఏర్పాటు చేయవలెను.

(బి) పురుష మరియు స్త్రీ కార్మికులకు వేరువేరుగా చాటువుండే వసతులను ఏర్పాటు చేయవలెను.

(సి) అట్టి వసతిలో చాలినంత వెలుతురు, గాలి ఉండవలెను మరియు ఏ పాకీదొడ్డిగాని, మూత్రశాలగాని, ఛీఫ్-ఇన్‌స్పెక్టరు వ్రాతమూలకముగా, ప్రత్యే కముగా మినహాయించిననే తప్ప, మధ్యలో ఖాళీ స్థలము లేక గాలి వెలుతురు వచ్చు దారి ఉన్ననే తప్ప, ఏదేని పని గదితో కలుపు ఉమ్మడి ద్వారము కలిగియుండరాదు.

(డి) అట్టి మొత్తము వసతిని అన్ని వేళలందును పరిశుభ్రముగాను, శుచిగాను ఉంచవలెను.

(ఈ) పాకీదొడ్లను, మూత్రశాలలను మరియు కడుగుకొను స్థలము లను శుభ్రముగా నుంచుటయే ప్రధాన కర్తవ్యముగా గల స్వీపర్లను నియోగించ వలెను.

(2) మామూలుగా రెండు వందల ఏబది కంటె ఎక్కువ మంది కార్మికులు నియోగించబడెడి ప్రతి ఫ్యాక్టరీలో-

(ఎ) పాకీదొడ్లు మరియు మూత్రశాలలన్నియు విహితపరచిన పారిశుద్ధ్యపు పద్ధతులలో నుండవలెను.

(బి) పాకీదొడ్లు, మూత్రశాలల మరియు పారిశుద్ధ్యపు బ్లాకుల నేలలు మరియు తొంభై సెంటిమీటర్ల ఎత్తు వరకు వాటిలోపలి గోడలకు, గ్లేజిడ్‌టైల్సు పెట్టవలెను లేక నున్నని పాలీష్ చేయబడిన అభేద్యమైన ఉపరితలము ఉండునట్లు వాటికి ఇతర విధముగా తుదిమెరుగులు దిద్దవలెను.

(సి) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (డి) మరియు (ఈ)ల యొక్క నిబంధనలకు భంగము లేకుండా పాకీదొడ్లకు, మూత్రశాలలకు అట్లు చేయబడిన లేక తుదిరూపమీయబడిన నేలలను, గోడల మరియు బ్లాకుల భాగము లను మరియు స్యానిటరీ ప్యానులను కనీసము ప్రతి ఏడు దినముల కొకసారి యథోచితమైన డిటర్జంటుతో లేక క్రిమిసంహారకములతో లేక రెండింటితో బాగుగా కడిగి శుభ్రము చేయవలెను.

(3) రాజ్యప్రభుత్వము ఏదేని ఫ్యాక్టరీలో సాధారణముగ నియోగించబడెడి పురుష మరియు స్త్రీ కార్మికుల సంఖ్యయొక్క అనుపాతములో ఏర్పాటు చేయ వలసిన పాకీదొడ్లు మరియు మూత్రశాలల సంఖ్యను విహితపరచవచ్చును; ఈ విష యములో కార్మికులకు గల బాధ్యతతోసహా ఫ్యాక్టరీలలో, నియోగింపబడిన కార్మికుల ఆరోగ్యము దృష్ట్యా వాటిలో పారిశుద్ధ్యము గురించి తాను ఆవశ్యకమని భావించు అదనపు విషయముల కొరకు నిబంధన చేయవచ్చును.

20. (1) ప్రతియొక ఫ్యాక్టరీలో సౌకర్యముగా నుండు స్థలములలో చాలినన్ని ఉమ్మిపాత్రలను ఉంచవలెను; వాటిని పరిశుభ్రముగను, ఆరోగ్యము భంగముకాని స్థితిలోను ఉంచవలెను. ఉమ్మిపాత్రలు.

(2) రాజ్యప్రభుత్వము ఏ ఫ్యాక్టరీలోనైనను ఉంచవలసిన ఉమ్మిపాత్రల రకమును, సంఖ్యను, వాటిని ఉంచవలసిన స్థలములను విహితపరచుచూ నియమములను చేయవచ్చును; మరియు వాటిని పరిశుభ్రముగను, ఆరోగ్యము భంగముకాని స్థితిలో ఉంచుటకు సంబంధించిన అదనపు విషయములను గూర్చి నిబంధన చేయవచ్చును.

(3) ఏ వ్యక్తియు ఫ్యాక్టరీ ఆవరణలోపల, ఉమ్మివేయుటక్కై ఏర్పాటు చేయబడిన పాత్రలలో తప్ప, ఇతరత్రా ఉమ్మివేయరాదు, ఈ నిబంధనను మరియు దీనిని ఉల్లంఘించినందులకు శాస్తిని తెలియజేయు నోటీసును ఆవరణలోని యథోచిత స్థలములందు స్పష్టముగ ప్రదర్శించవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (3)ను ఉల్లంఘించి ఉమ్మివేయు వారెవరైనను ఐదు రూపాయలకు మించని జుర్మానాతో శిక్షింపబడుదురు.

## అధ్యాయము - 4

## భద్రత

21. (1) ప్రతి ఫ్యాక్టరీలో ఈ క్రింది వాటికి అనగా:- మెషినరీ చుట్టు కంచెవేయుట.

(i) మూలగతి ఉత్పాదకము యొక్క ప్రతిగతిమాన భాగమునకు మరియు మూలగతి ఉత్పాదకమునకు కలుపబడిన ప్రతియొక గతిపాలకచక్రము (ఫ్లైవీల్)కు- ఆ మూలగతి ఉత్పాదకము లేక గతిపాలకచక్రము ఇంజను హౌవుజులో ఉన్నను లేకున్నను సరే-

(ii) ప్రతియొక జలచక్రము (వాటర్‌వీల్) మరియు జలటర్బయినును యొక్క ఆవాహికుల్య (హెడ్‌రేసు)కు లేక అంత్యకుల్య (టెయిల్‌రేసు)కు,

(iii) లేత్‌యొక్క హెడ్‌స్టాకుకు ముందుకు చొచ్చుకొని వచ్చిన స్టాకు బారుయొక్క ఏదేని భాగమునకు, మరియు

(iv) ఈ క్రింద తెలిపిన వాటికి- వాటికి చుట్టు సురక్షితముగా కంచె వేయబడియుండినచో ఫ్యాక్టరీలో నియోగింపబడిన ప్రతి వ్యక్తికి ఎట్టి భద్రత ఉండెడిదో అట్టి భద్రతనే ఉండునట్టి స్థితిలో అవి ఉన్ననే తప్ప లేక అట్టి నిర్మాణపు వైననే తప్ప- అనేవనగా

(ఎ) విద్యుత్ జనరేటరు, మోటారు లేక రోటరీ కన్‌వర్టర్ యొక్క ప్రతియొక భాగమునకు,

(బి) ప్రసారణ మెషినరీయొక్క ప్రతి భాగమునకు, మరియు

(సి) ఏదేని ఇతర మెషినరీ యొక్క ప్రమాదకరమైన ప్రతిభాగమునకు,

దృఢ నిర్మాణపు రక్షణల ద్వారా సురక్షితముగా కంచె వేయవలెను; అట్టి రక్షణలను కొనసాగించుచుండి అవి దేనికి కంచెగా ఉన్నవో ఆ మెషినరీ యొక్క భాగములు చలనములో లేక ఉపయోగములో నున్నపుడు సరియైన స్థితిలో ఉంచవలెను:

అయితే మెషినరీ యొక్క ఏదేని భాగము, పైన తెలిపినట్లు భద్రత ఉండునట్టి స్థితిలో ఉన్నదా అనునది గాని అట్టి నిర్మాణపువేనా అనునదిగాని నిర్ధారణ చేయు నిమిత్తము-

(i) పైన తెలిపిన మెషినరీ చలనములోనున్నపుడు దాని ఏదేని భాగమును పరీక్షచేయుట, లేక మరియు అట్టి పరీక్ష ఫలితముగా, ఆ మెషినరీ చలనములో నున్నపుడు దానికి కందెనవేయు లేక ఇతర సర్దుబాటుచేయు పని జరుపుట అవసరమైయుండి, మరియు ఆ పరీక్ష లేక ఆ పని అవశ్యకముగా మెషినరీయొక్క ఆ భాగము చలనములోనున్నపుడు మాత్రమే జరుపవలసినదైయుండి,

(ii) (మెషినరీ యొక్క ఆ భాగమును నిలపివేసినచో ఏ ప్రక్రియను నడుపుటలో గణనీయమైన ఆటంకము కలుగునో లేక బహుశః కలుగగలదో అట్టి నిరంతర స్వభావపు ప్రక్రియ అయియున్న) విహితపరచబడునట్టి ప్రక్రియలో ఉపయోగించెడి ప్రసారణ మెషినరీ యొక్క ఏదేని భాగము విషయములో, చలనములోనున్నపుడు మెషినరీ యొక్క ఆ భాగమును పరీక్షచేయుట లేక అట్టి పరీక్ష ఫలితముగా, ఆ మెషినరీ చలనములోనున్నపుడు బెల్టు ఎక్కించుట లేక దానిని మార్చుట లేక కందెనవేయుట లేక ఇతర సర్దుబాటు పని జరుపుట అవసరమైయుండి,

అట్టి పరీక్షగాని పనిగాని 22వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనల ననుసరించి చేయబడిన లేక జరుపబడిన ఏదేని సంధర్భమును పరిగణనలోనికి తీసికొనరాదు.

(2) రాజ్యప్రభుత్వము, ఏదేని ప్రత్యేక మెషినరీ లేక దాని భాగము గురించి తాను అవసరమని భావించునట్టి అదనపు ముందు జాగ్రత్తలను నియమముల ద్వారా విహితపరచవచ్చును, లేక కార్మికులకు భద్రత కల్పించుటకు విహితపరచబడునట్టి షరతులకులోబడి, ఏదేని ప్రత్యేక మెషినరీని లేక దాని భాగమును ఈ పరిచ్ఛేదపు నిబంధనల నుండి మినహాయించవచ్చును.

చలనములోనున్న మెషినరీపై లేక దాని సమీపమున పని.

22. (1) ఏదేని ఫ్యాక్టరీలో, 21వ పరిచ్ఛేదములో నిర్దేశించిన మెషినరీ యొక్క ఏదేని భాగమును ఆ మెషినరీ చలనములోనున్నపుడు పరీక్షించుట, లేక అట్టి పరీక్ష ఫలితనుగా, ఆ మెషినరీ చలనములోనున్నపుడు-

(ఎ) 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)కి గల వినాయింపులోని ఖండము (i)లో నిర్దేశించబడినట్టి సంధర్భములో, కందెనవేయుట, లేక ఇతర సర్దుబాటు చేయు పని జరుపుట, లేక

(బి) పైన తెలిపిన వినాయింపులోని ఖండము (ii)లో నిర్దేశించబడినట్టి సంధర్భములో ఏవేని బెల్టులు ఎక్కించుట, లేక మార్చుట లేక కందెనవేయుట లేక ఇతర సర్దుబాటుచేయు పని జరుపుట,-

చేయవలసినవచ్చినయెడల లేక (ఆక్రమణదారుచే సరఫరా చేయబడిన) బిగుతు దుస్తులు ధరించి, ప్రత్యేకముగా శిక్షణపొందిన వయోజన పురుష కార్మికుడు మాత్రమే అట్టి పరీక్షను చేయవలెను, లేక ఆ పనిని జరుపవలెను; ఈ విషయమై విహితపరచబడిన రిజిస్టరులో అతని పేరు వ్రాసియుండవలెను మరియు అతనికి అతని నియామక ధ్రువపత్రము ఇచ్చియుండవలెను మరియు అతడు అట్లు ఆ పని చేయుచున్నప్పుడు---

(ఎ) అట్టి కార్మికుడు, ఈ క్రింద తెలిపిన షరతులు పూర్తి అయిననే తప్ప, గతిమానపుల్లీపై బెల్టుకు సంబంధించిన పనిచేయరాదు:-

(i) బెల్టు పదిహేను సెంటిమీటర్ల కంటె ఎక్కువ వెడల్పుద్దై ఉండరాదు;

(ii) పుల్లీ, సామాన్యముగా నడిపించుట కొరకే ఉండవలెను కాని కేవలము గతిపాలకచక్రము (ఫ్లైవీల్) లేక సంతులిత చక్రము (బాలెన్సింగువీల్) మాత్రము అయివుండరాదు (అట్టి సంధర్భములో బెల్టు అనుమతించబడదు);

(iii) బెల్టుజాయింటు, బెల్టుతో లేస్ లేక ఫ్లష్‌చేసియుండవలెను;

(iv) జాయింటు మరియు పుల్లీరిమ్‌తో సహా బెల్టు, మరమ్మతు చేసిన మంచి స్థితిలో ఉండవలెను;

(v) పుల్లీకి మరియు ఏదేని స్థిరమైన ప్లాంటు లేక నిర్మాణమునకు మధ్య సముచితమైన దూరము ఉండవలెను;

(vi) ఆపరేటరుకు సురక్షితమైన పాదపీఠము (ఫుట్‌హోల్డు) అవసరమైనయెడల సురక్షితమైన పొందుహోల్డు సమకూర్చబడియుండవలెను;

(vii) పైన తెలిపిన ఏదేని పరీక్ష లేక పనిచేయుటకు ఉపయోగించెడి ఏదేని నిచ్చెన సురక్షితముగా ఉండునట్లు బిగించబడి లేక కట్టబడియుండవలెను, లేక మరొక వ్యక్తి దానిని గట్టిగా పట్టుకొని ఉండవలెను;

(బి) మెషినరీచుట్టు కంచెవేయుటకు సంబంధించి ఈ చట్టములో గల ఏదేని ఇతర నిబంధనకు భంగములేకుండ, అట్టి కార్మికుడు అన్యథా తాకుటకు అవకాశమున్నట్టి ఏదేని రివాల్వింగు షాఫ్టుపై గల ప్రతియొక సెట్‌స్క్రూ, బోల్టు మరియు కీ, ప్రతియొక స్పిండిల్ చక్రము (వీల్), లేక పినియను మరియు మొత్తము స్పర్, వార్మ మరియు చలనములోనున్న ఇతర పండ్లుగల లేక వొరుసుకొనే గేరింగు చట్టు, అట్టి తాకిడిని నివారించుటకుగాను సురక్షితమైన కంచె వేయవలెను.

(2) ఏదేని మూలగతి ఉత్పాదకము, లేక ప్రసారణ మెషినరీ చలనములో నున్నపుడు ఆ మూలగతి ఉత్పాదకము లేక ప్రసారణ మెషినరీ యొక్క ఏదేని భాగమును శుభ్రముచేయుటకు, దానికి కందెనవేయుటకు లేక దానిని సర్దుబాటు చేయుటకు, లేదా ఏదేని మెషిన్‌యొక్క ఏ భాగమునైనను శుభ్రముచేయుటకు దానికి కందెనవేయుటకు లేక దానిని సర్దుబాటు చేయుటకు ఏ స్త్రీనిగాని, చిన్నవానినిగాని– అట్లు శుభ్రముచేయు, కందెనవేయు లేక సర్దుబాటుచేయు పనిచేయుటవలన ఆ స్త్రీకి లేక చిన్నవానికి ఆ మెషిన్‌యొక్క లేదా దాని ప్రక్కనున్న ఏదేని మెషినరీ యొక్క ఏదేని గతిమాన భాగమువలన క్షతికలుగు ముప్పు ఉన్నచో– అనుమతించ రాదు.

(3) ఏదేని నిర్దిష్ట ఫ్యాక్టరీలో, లేదా నిర్దిష్ట వర్గపు, లేక రకపు ఫ్యాక్టరీలలో నిర్దిష్ట మెషినరీ భాగములు చలనములోనున్నపుడు ఆ భాగములను ఏ వ్యక్తియైనను శుభ్రముచేయుటను, వాటికి కందెనవేయుటకు లేక వాటిని సర్దుబాటు చేయుటను రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నిషేధించవచ్చును.

**అపాయకరమైన మెషినులపై చిన్నవారి వినియోగము.**

23. (1) ఈ పరిచ్ఛేదము వర్తించు ఏ మెషినుపైగాని చిన్నవారెవరినిగాని– ఆ మెషిను సంబంధమున ఏర్పడెడి అపాయములను గురించియు పాటింపవలసిన ముందు జాగ్రత్తలను గురించియు పూర్తిగా తెలియజేయబడిననే తప్ప మరియు–

(ఎ) ఆ మెషినుపై పనిచేయుటకు చాలినంత శిక్షణపొందియుండిననే తప్ప, లేక

(బి) ఆ మెషిను గురించి సంపూర్ణ పరిజ్ఞానము, అనుభవము గల వ్యక్తియొక్క పర్యాప్త పర్యవేక్షణలోనున్ననే తప్ప,–

పనిచేయుటకు కోరరాదు లేక అనుమతించరాదు.

(2) పైన తెలిపిన వాటిని పాటించిననే తప్ప, తమ అభిప్రాయములో చిన్నవారు పనిచేయకూడని అపాయకర స్వభావముకలవని రాజ్యప్రభుత్వము విహిత పరచునట్టి మెషినులకు ఉపపరిచ్ఛేదము (1) వర్తించును.

**స్ట్రయికింగు గేరు మరియు శక్తిని ఆపి వేయుటకు సాధనములు.**

24. (1) ప్రతి ఫ్యాక్టరీలో–

(ఎ) తగిన స్ట్రయికింగు గేరు లేక చక్కగా పనిచేయు ఇతర యాంత్రిక ఉపకరణము ఏర్పాటుచేసి నిర్వహించవలెను మరియు దానిని ప్రసారణ మెషినరీలో భాగముగానున్న బిగుతు లేక వదులు పుల్లీల వరకు మరియు వాటి నుండి డ్రయివింగు బెల్టులను నడుపుటకు ఉపయోగించవలెను; మరియు అట్టి గేరును లేక ఉపకరణములను ఆ బెల్టును బిగుతు పుల్లీకి వాపసు రాకుండ చేయునట్లు నిర్మించ వలెను, అట్లు ఉంచవలెను మరియు నిర్వహించవలెను.

(బి) డ్రయివింగు బెల్టులను, ఉపయోగించనపుడు, చలనములోనున్న షాఫ్టుపై ఉండనీయరాదు లేక ఎక్కనీయరాదు.

(2) ప్రతి ఫ్యాక్టరీలోను ప్రతి పనిగదిలో పనిచేయుచున్న యంత్రములకు అత్యవసర పరిస్థితిలో శక్తిని ఆపివేయుటకు తగిన ఉపకరణములను ఏర్పాటుచేసి నిర్వహించవలెను:

అయితే ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము పనిచేయుచున్న ఫ్యాక్టరీల విషయములో, ఈ ఉపపరిచ్ఛేదపు నిబంధనలు విద్యుత్తును శక్తిగా ఉపయోగించు పని గదులకు మాత్రమే వర్తించును.

(3) ఏదేని ఫ్యాక్టరీలో శక్తిని ఆపివేయు సాధనము ఏర్పాటు చేయబడి యుండి ఆ సాధనము "ఆఫ్" నుండి పొరపాటుగా "ఆన్" స్థితికి మారగలదైనపుడు, ఆ సాధనము దేనికి బిగించబడియున్నదో ఆ ప్రసారణ మెషినరీకి లేక ఇతర మెషినులు ఆకస్మికముగా స్టార్టుకాకుండునట్లు ఉండు సురక్షితమైన స్థలములో ఆ సాధనమును తాళమువేసి ఉంచు ఏర్పాట్లు చేయవలెను.

25. ఏ ఫ్యాక్టరీలోనైనను స్వయంచాలక మెషినుయొక్క తిరిగెడి ఏ భాగమును గాని, దానిపై తీసికొనిపోబడు ఏ వస్తువునుగాని, అది నడచుచుండు జాగ, ఎవరైన వ్యక్తి తన ఉద్యోగపు పనిచేయుటలో గాని అన్యథాగాని దానిపై పోవలసియుండున దైనచో, అది ముందునకు లేక వెనుకకు తిరుగునపుడు, మెషినులో భాగముకానట్టి ఏదైన స్థిర నిర్మాణము నుండి నలుబది అయిదు సెంటిమీటర్ల దూరములో నడువ నీయరాదు: స్వయంచాలక మెషినులు.

అయితే ముఖ్య ఇన్‌స్పెక్టరు, ఈ చట్ట ప్రారంభమునకు పూర్వమే స్థాపించబడి, ఈ పరిచ్ఛేదము కోరినవాటిని పాటించనట్టి మిషిను, ఉపయోగమును కొనసాగించుటకు భద్రతను చేకూర్చుటకు తాను విధించుట సబబని భావించునట్టి షరతులపై అనుమతించవచ్చును.

26. (1) శక్తిచే నడుపబడునవియు ఈ చట్టము ప్రారంభమైన తర్వాత ఏదైన ఫ్యాక్టరీలో స్థాపించబడినవియు అయినట్టి మొత్తము మెషినరీలోను– కొత్త మెషినరీకి కప్పు ఏర్పరచుట.

(ఎ) ఏదేని రివాల్వింగు షాఫ్టుపైగల ప్రతియొక సెట్‌స్క్రూ, బోల్టు, లేక కీని ప్రతియొక స్పిండిల్, చక్రము (వీల్) లేక పినియను అపాయము జరుగ కుండునట్లు మరుగుపరచవలెను, దాని చుట్టు కప్పు ఏర్పరచవలెను లేదా అన్యథా ప్రభావవంతముగా సురక్షితముగా చేయవలెను;

(బి) చలనములోనున్నపుడు తరచుగా సర్దుబాటుచేయ అవసరములేని మొత్తము స్పర్, వార్మ్ మరియు ఇతర పండ్లుగల లేక రాపిడి గేరింగు, పూర్తిగా కప్పబడియున్నచో ఎంత సురక్షితముగా ఉండెడిదో అంతటి సురక్షితముగ ఏర్పాటు చేయబడియున్ననే తప్ప, పూర్తిగా కప్పబడియుండవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద చేయబడిన ఏదైన నియమములను పాటించనట్టి, శక్తితో నడపబడు ఏదైన మెషినరీని ఫ్యాక్టరీలో ఉపయోగించుటకై విక్రయించు లేక అద్దెకిచ్చు, లేక విక్ర యించువాని లేక అద్దెకిచ్చువాని ఏజెంటుగా విక్రయింపజేయు లేక అద్దెకు

ఇప్పింపజేయు లేదా విక్రయింపబడునట్లు లేక అద్దెకియ్యబడునట్లుచేయు వారెవరైనను మూడు మాసములదాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని అయిదువందల రూపాయలదాకా ఉండగల జుర్మానాతోగాని ఈ రెండింటితోగాని శిక్షింపబడదగి యుండును;

(3) ఏదైన ప్రత్యేక మెషీను లేక ప్రత్యేక వర్గపు లేక రకపు మెషినుల లోని ఏదైన అపాయకర భాగము విషయములో కల్పింపబడవలసిన అదనపు భద్రత లను నిర్దిష్టపరచుచు రాజ్యప్రభుత్వము నియమములను చేయవచ్చును.

దూదిఏకు సమీపమున స్త్రీలను, బాలురను నియో గించుటపై నిషేధము.

27. దూదిఏకు ఓపెనరు పనిచేయుచున్నట్టి, దూదిని ఒత్తు (ప్రెస్సింగు) ఫ్యాక్టరీయొక్క ఏ భాగములోను ఏ స్త్రీనిగాని బాలునిగాని నియోగించరాదు:

అయితే గదిలోని దూదిఏకు ఓపెనరులో ప్రత్తి వేయబడు చివరిభాగమునకు మరియు దూది వెలుపలికివచ్చు భాగమునకు మధ్య ఇంటికప్పు ఎత్తువరకు లేదా ఏదైన ప్రత్యేక సంధర్భములో ఇన్‌స్పెక్టరుచే వ్రాతమూలకముగా నిర్దిష్టపరచబడినట్టి ఎత్తువరకు అడ్డుగోడ ఏదేని పెట్టబడియున్నచో, ఆ అడ్డుగోడకు ప్రత్తివేయబడు భాగము ఏవైపునగలదో ఆ వైపున స్త్రీలను, బాలురను నియోగించవచ్చును.

హోయిస్టులు మరియు లిఫ్టులు.

28. (1) ప్రతి ఫ్యాక్టరీలో--

(ఎ) ప్రతియొక హోయిస్టు మరియు లిఫ్టు--

(i) మంచి యాంత్రిక నిర్మాణము కలదియు, సరియైన సామగ్రితో తయారుచేయబడినదియు మరియు చాలినంత దార్ఢ్యము కలదియు అయియుండవలెను;

(ii) సక్రమముగా నిర్వహించబడవలెను మరియు ప్రతి ఆరుమాసముల కాలావధిలో కనీసము ఒక పర్యాయము సమర్థుడైన వ్యక్తిచే క్షుణ్ణముగా పరీక్షించబడవలెను, మరియు అట్టి ప్రతి పరీక్ష యొక్క వివిధ వివరములుగల రిజిస్టరు నొకదానిని వ్రాసి ఉంచ వలెను.

(బి) ప్రతియొక హోయిస్టువేకు మరియు లిఫ్టు మార్గముకు గేట్లు బిగించిన ఆవరణ ఏర్పరచి, తగురీతిగా సురక్షితమొనర్చవలెను; ఎవరేని వ్యక్తిగాని ఏదేని వస్తువుగాని హోయిస్టు లేక లిఫ్టుయొక్క ఏదైన భాగమునకును, ఏదైన స్థిర నిర్మాణము లేక కదలెడు భాగమునకును మధ్యన చిక్కుకొనకుండునట్లు అట్టి హోయిస్టు లేక లిఫ్టును మరియు అట్టి ప్రతియొక ఆవరణను నిర్మించవలెను.

(సి) ప్రతియొక హోయిస్టు లేక లిఫ్టుపై అది నిరపాయముగా మోయ గలుగు అత్యధిక బరువును స్పష్టముగా తెలుపు గుర్తువేయవలెను మరియు దానిపై అట్టి బరువుకంటె ఎక్కువ బరువును అందుకొనిపోరాదు.

(డి) మనుష్యులను తీసికొనిపోవుటకు ఉపయోగించెడి ప్రతియొక హోయిస్టు లేక లిఫ్టుయొక్క కేజ్‌కు ప్రతివైపున ఒక గేటు బిగించి దిగుటకు ఏర్పాటు చేయవలెను;

(ఈ) ఖండము (బి) ఖండము (డి)లో నిర్దేశించబడిన ప్రతి గేటుకు ఇంటరులాకింగు లేక ఇతర సమర్థవంతమైన సాధనమును బిగించి, దిగెడి స్థలము వద్ద ఉన్నపుడు తప్ప, గేటు తెరవబడకుండునట్లును గేటు మూసియున్ననే తప్ప ఆ కేజ్ కదలకుండునట్లును చేయవలెను.

(2) ఈ చట్ట ప్రారంభము తరువాత ఒక ఫ్యాక్టరీలో ప్రతిష్ఠించబడి లేక పునర్నిర్మించబడి, మనుష్యులను తీసికొనిపోవుటకు ఉపయోగించెడి హాయిస్టులు మరియు లిఫ్టులకు ఈ క్రింద తెలిపినవి కూడ అదనముగా ఉండవలెను; అవేవనగా:–

(ఎ) కేజ్‌కి త్రాడుతోగాని, గొలుసుతోగాని ఆధారము ఏర్పరచబడి యున్నపుడు, కనీసము రెండు త్రాళ్ళు లేక గొలుసులు కేజ్‌కి మరియు సంతులన భారమునకు వేరువేరుగా ముడివేయబడి ఉండవలెను, మరియు దానికి బంధింపబడిన వాటితోపాటు ప్రతియొక త్రాడు లేక గొలుసు, ఆ కేజ్‌లోని గరిష్ఠ భారముతోసహా కేజ్ భారమును మోయుటకు తగినదైయుండవలెను.

(బి) త్రాళ్ళు, గొలుసులు లేక వాటికి బంధింపబడినవి తెగిపోవుట సంభవించినయెడల దానిలోని గరిష్ఠ భారముతోసహా కేజ్‌కి ఆధారముగా ఉండుటకు తగిన, చక్కగా పనిచేయు సాధనములను అమర్చి నిర్వహించవలెను.

(సి) కేజ్ హద్దు దాటిపోకుండునట్లు చక్కగా పనిచేయు ఒక స్వయం చాలక సాధనమును కేజ్‌కి అమర్చి, నిర్వహించవలెను.

(3) ఈ చట్ట ప్రారంభమునకు పూర్వమే ఒక ఫ్యాక్టరీలో స్థాపించబడినదియు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను పూర్తిగా పాటించనదియు అయినట్టి ఏదేని హాయిస్టు లేక లిఫ్టును ఉపయోగించుటను కొనసాగించుటకు, ఛీఫ్-ఇన్‌స్పెక్టరు భద్రతకొరకు విధించుట సబబని తాను తలచినట్టి షరతులపై అనుజ్ఞ ఈయవచ్చును.

(4) రాజ్యప్రభుత్వము, ఏదైన వర్గపు లేక రకపు హాయిస్టు లేక లిఫ్టు విషయములో ఉపపరిచ్ఛేదము (1) మరియు (2)లలోని ఏదైన అపేక్షితములను అమలుపరచుట యుక్తముకాదని తాను అభిప్రాయపడినచో, అట్టి వర్గపు లేక రకపు హాయిస్టు లేక లిఫ్టునకు అట్టి అపేక్షితము వర్తించదని ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును.

<u>విశదీకరణ</u>:– ఈ పరిచ్ఛేదము నిమిత్తము, ఏదేని లిఫ్టింగు మెషీనునుగాని ఉపకరణమునుగాని దానికి ఒక ప్లాటుఫారం లేక కేజ్ ఉండి దాని దిశ లేక గతిశీలత గైడు లేక గైడ్ల ద్వారా పరిమితపరచబడిననే తప్ప, హాయిస్టుగా లేక లిఫ్టుగా భావించరాదు.

29. (1) ఏ ఫ్యాక్టరీలోనైనను వ్యక్తులను, సరకులను లేక సామగ్రిని పైకెత్తు లేక క్రిందికి దించు నిమిత్తమైన హాయిస్టు మరియు లిఫ్టుకానట్టి ప్రతియొక లిఫ్టింగు మెషీను, మరియు ప్రతియొక గొలుసు, త్రాడు మరియు లిఫ్టింగు మోకుల విషయములో ఈ క్రింది నియమములను పాటించవలెను:– లిఫ్టింగు మెషినులు, గొలుసులు, త్రాళ్ళు మరియు లిఫ్టింగు మోకాలు (ట్యాకళ్ళు).

(ఎ) ప్రతియొక లిఫ్టింగు మెషినులో స్థిరమైనవైనను గతిమానమైన వైనను వర్కింగు గేరుతోసహా అన్ని భాగములు, మరియు ప్రతియొక గొలుసు, త్రాడు, మరియు లిఫ్టింగు మోకులు –

(i) మంచి నిర్మాణము కలదియు, సరియైన సామగ్రితో తయారు చేయబడినదియు, చాలినంత దార్ఢ్యము కలదియు అయి యుండి, లోపములులేనిదై ఉండవలెను;

(ii) సక్రమముగా నిర్వహించబడవలెను; మరియు

(iii) ప్రతి పన్నెండు మాసముల కాలావధిలో కనీసము ఒక పర్యాయము లేక ఛీఫ్-ఇన్‌స్పెక్టరు వ్రాతమూలకముగా నిర్దిష్ట పరచునట్టి కాలావధులలో సమర్థుడైన వ్యక్తిచే క్షుణ్ణముగా పరీక్షించబడవలెను; మరియు అట్టి ప్రతి పరీక్షయొక్క విహిత వివరములు గల రిజిస్టరు నొకదానిని వ్రాసి ఉంచవలెను.

(బి) ఏ లిఫ్టింగు మెషినుపైగాని గొలుసు, త్రాడు లేక లిఫ్టింగు మోకులపైగాని అది నిరపాయముగా మోయగలుగు బరువుకు మించిన బరువును, పరీక్షకొరకు తప్ప, వేయరాదు. దాని గుర్తు, చిహ్నములతోసహా, అది నిరపాయముగా మోయగలుగు బరువును స్పష్టముగా తెలుపు గుర్తు దానిపై వేయ వలెను; మరియు విహిత రిజిస్టరులో తగురీతిగా నమోదు చేయవలెను; అట్లు చేయుట ఆచరణ సాధ్యముకానియెడల, ప్రతి ఒక రకపు మరియు సైజు లిఫ్టింగు మెషిను లేక గొలుసు, త్రాడు లేక లిఫ్టింగు మోకులు నిరపాయముగా మోయ గలుగు బరువులను చూపు పట్టికను ఒక దానిని ఆవరణలో గల ముఖ్యమైన స్థలము లలో ప్రదర్శించవలెను;

(సి) ఏ వ్యక్తియైనను ఏదేని నడుచుచున్న క్రేనుయొక్క వీల్‌ట్రాక్‌పైగాని దాని దగ్గర గాని ఆ క్రేను అతనికి తగులుటకు వీలున్న ఏదేని స్థలములో నియోగించబడి నపుడు లేక పనిచేయుచున్నపుడు, ఆ స్థానమునకు ఆరుమీటర్ల లోపలకు ఆ క్రేను రాకుండునట్లు కట్టుదిట్టమైన చర్యలు తీసికొనవలెను.

(2) రాజ్యప్రభుత్వము, ఫ్యాక్టరీలలో ఉపయోగించబడెడి ఏదైన లిఫ్టింగు మెషిను లేక ఏదైన గొలుసు, త్రాడు లేక లిఫ్టింగు మోకుల విషయములో:–

(ఎ) ఈ పరిచ్ఛేదములో పొందుపరచబడిన వాటికి అదనముగా పాటించబడ వలసిన అదనపు అపేక్షితములను విహితపరచుచు,

(బి) పాటించుట అనవసరమని లేక ఆచరణ సాధ్యముకాదని తాను అభిప్రాయపడినయెడల, ఈ పరిచ్ఛేదపు అపేక్షితములన్నింటినిగాని, వాటిలో దేనిని గాని పాటించుట నుండి మినహాయించుట కొరకు నిబంధన చేయుచు,

నియమములను చేయవచ్చును.

(3) కంటితో చూచియు, అవసరమైనచో, ఇతర పద్ధతుల ద్వారాను మరియు గేరు భాగములను విడగొట్టుట ద్వారాను, పరీక్షించబడు భాగములు

నిరపాయమైనవని నమ్మకము ఏర్పరచుకొనుటకు పరిస్థితులనుబట్టి వీలైనంత జాగ్రత్తగా పరీక్షచేయబడినదో, లిఫ్టింగు మెషీను, గొలుసు, తాడు లేక లిఫ్టింగు మోకులు ఈ పరిచ్ఛేద ప్రయోజనముల కొరకు క్షుణ్ణముగా పరీక్షించబడినట్లు భావించవలెను.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదములో,-

(ఎ) "లిఫ్టింగు మెషీను" అనగా, క్రేను, క్రాబు, వించ్‌టీగిలు, పుల్లీ బ్లాకు, జిన్‌చక్రము, ట్రాన్స్‌పోర్టరు లేక రన్‌వే అని అర్థము;

(బి) "లిఫ్టింగు మోకులు" అనగా స్థిరమైనదైనను కదలించదగినదైనను, వ్యక్తులనుగాని బరువులనుగాని లిఫ్టింగు మెషీనులు ఉపయోగించి పైకి ఎక్కించుటకు లేక క్రిందికి దించుటకు సంబంధించి ఉపయోగించెడి గొలుసు స్లింగు, తాడు స్లింగు, కొక్కెము, సంకెల, స్వివెలు, కప్లింగు, సాకెట్, క్లాంపు ట్రే, లేక అటువంటి ఉపకరణము అని అర్థము.

30. (1) గ్రైయిండింగు ప్రక్రియ జరుపబడెడి ప్రతి ఫ్యాక్టరీలోను ఉపయోగములోనున్న ప్రతి మెషీనుకు లేక దాని దగ్గర, ప్రతి గ్రైయిండు స్టోన్ లేక అబ్రేసివ్ వీల్‌యొక్క గరిష్ఠ నిరపాయ కార్యచాలన పరిధీయ వేగమును, వీలు దేనిపై బిగించబడినదో ఆ షాఫ్టు, లేక కదురుయొక్క వేగమును మరియు అట్టి నిరపాయ కార్యచాలన పరిధీయ వేగమును పొందుటకు అవశ్యకమైనట్టి షాఫ్టు లేక కదురుపైగల పుల్లీయొక్క వ్యాసమును, సూచించు ఒక నోటీసును శాశ్వతముగా అంటించియుంచవలెను లేక పెట్టవలెను. రివాల్వింగ్ మెషినరీ.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నోటీసులలో సూచించబడిన వేగములను మించరాదు;

(3) ప్రతి ఫ్యాక్టరీలోను, ప్రతియొక రివాల్వింగ్ పాత్ర, కేజ్, బాస్కెటు, ఫ్లైవీలు, పుల్లీ డిస్కు లేక శక్తిచే నడుపబడు అటువంటి ఉపకరణము యొక్క నిరపాయ కార్యచాలన పరిధీయ వేగమును మించకుండునట్లు కట్టుదిట్టమైన చర్యలు తీసికొనవలెను.

31. (1) ఏదైన ఫ్యాక్టరీలో ఏదేని ప్లాంటు లేక మెషినరీ లేక దాని ఏదైన భాగము, వాతావరణ పీడనముకంటె హెచ్చు పీడనములో పనిచేయించబడుచుండుచో, అట్టి ప్లాంటు లేక మెషినరీ లేక భాగముయొక్క నిరపాయ కార్యచాలన పీడనమును మించకుండునట్లు కట్టుదిట్టమైన చర్యలు తీసికొనవలెను. ప్రెషర్ ప్లాంటు.

(2) రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడినటువంటి ఏదేని ప్లాంటు లేక మెషినరీయొక్క పరీక్ష లేక పరీక్షణకై నిబంధనచేయు మరియు అందుకు సంబంధించిన ఏదైన ఫ్యాక్టరీలో లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలో తన అభిప్రాయములో ఆవశ్యకమైనట్టి ఇతర భద్రతా చర్యలను విహితపరచుచు నియమములు చేయవచ్చును.

(3) రాజ్యప్రభుత్వము నియమముల ద్వారా, అందు నిర్దిష్టపరచబడు షరతులకులోబడి, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన ఏదైన ప్లాంటు లేక మెషినరీ యొక్క ఏదేని భాగమును ఈ పరిచ్ఛేద నిబంధనల నుండి మినహాయించవచ్చును.

నేలలు మెట్లు మరియు ప్రవేశ సాధనములు.

32. ప్రతి ఫ్యాక్టరీలో--

(ఎ) అన్ని నేలలు, తంతెలు, మెట్లు, వసారా దారులు మరియు గ్యాంగ్వేలు సరిగా నిర్మించబడినవియు సక్రమముగా నిర్వహించబడుచున్నవియు అయియుండవలెను; వ్యక్తులు జారిపడుటకు అవకాశముగల నిర్మాణములు, మరియు పదార్థములు లేకుండ చూడవలెను; భద్రత ఉండునట్లు చేయుటకు అవసరమైన యెడల తంతెకు, మెట్లకు, వసారా దారులకు, గ్యాంగ్వేలకు గట్టి రేలింగులు ఏర్పాటు చేయవలెను;

(బి) ఎవరైన వ్యక్తి ఏ సమయమునందైనను పనిచేయవలసిన ప్రతి స్థలమునకు ఆచరణ సాధ్యమైనంతమేరకు యుక్తముగా నిరపాయమైనటువంటి ప్రవేశ సాధనములను ఏర్పరచి, నిర్వహించవలెను;

(సి) ఎవరేని వ్యక్తి పడుటకు అవకాశమున్నంత ఎత్తున అతడు పని చేయవలసియున్నపుడు, ఆచరణ సాధ్యమైనంతమేరకు యుక్తముగా కంచె ఏర్పరచుట ద్వారా గాని అన్యథాగాని, అట్లు పనిచేయుచున్న వ్యక్తికి భద్రత ఉండుటకు ఏర్పాటు చేయవలెను.

గోతులు, సంపులు, నేలలో కన్నములు వగైరా.

33. (1) ప్రతి ఫ్యాక్టరీలో, భూమిపైగాని అంతస్థులోగాని ఉండి, దాని లోతు, ఉనికి, నిర్మాణము లేక అందలి వస్తువుల కారణముగా ప్రమాదహేతువు గానున్న లేక కాగల స్థిరపరచిన ప్రతియొక పాత్రను, సంపును, ట్యాంకును, గోతిని లేక కన్నమును పకడ్బందుగా కప్పవలెను లేక పకడ్బందుగా చుట్టు కంచెవేయ వలెను.

(2) రాజ్యప్రభుత్వము, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా విహితపరచ బడునట్టి షరతులకులోబడి, ఏదైన పాత్ర, సంపు, ట్యాంకు, గొయ్యి, లేక కన్నము విషయములో ఏదైన ఫ్యాక్టరీని లేక ఏదైన వర్గపు లేక రకపు ఏదైన ఫ్యాక్టరీలను ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించుట నుండి మినహాయించవచ్చును.

అత్యధిక బరువులు.

34. (1) ఏ ఫ్యాక్టరీలోనైనను ఏ వ్యక్తినిగాని, అతనికి క్షతికలిగింప చేయునంతటి ఏదైన బరువును ఎత్తుటకు, మోయుటకు లేక కదలించుటకు నియో గించరాదు.

(2) ఫ్యాక్టరీలలో లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలో లేక ఏదైన నిర్దిష్ట ప్రక్రియను జరుపుటలో నియోగించబడిన వయోజన పురుషులు, వయోజన స్త్రీలు, యువకులు మరియు బాలురు ఎత్తదగిన, మోసికొని పోదగిన లేక కదలించదగిన గరిష్ఠ బరువులను విహితపరచుచు రాజ్యప్రభుత్వము నియమములు చేయవచ్చును.

కళ్లకు రక్షణ.

35. ఏ ఫ్యాక్టరీలోనైనను విహితపరచబడునట్టిదై, జరుపబడెడి వినిర్మాణ ప్రక్రియ అయియుండి--

(ఎ) ఆ ప్రక్రియాక్రమములో చిందిపడు నలుసు, లేక చిన్న తునకల వలన కండ్లకు క్షతికలుగు ముప్పు ఉన్నట్టి, లేక

(బి) అత్యధిక వెలుతురుకు గురిఅగుట వలన కండ్లకు క్షతికలుగు ముప్పు ఉన్నట్టి,

ప్రక్రియ విషయములో రాజ్యప్రభుత్వము, ఆ ప్రక్రియలో లేక అత్యంత సమీపములో నియోగించబడిన వ్యక్తుల రక్షణకై ప్రభావవంతమైన తెరలను లేక తగినటువంటి చలువ కళ్లజోళ్లను సమకూర్చవలెనని నియమముల ద్వారా కోర వచ్చును.

36. (1) ఏ ఫ్యాక్టరీలోనైనను, వ్యక్తులకు ముప్పుకలుగునంతగా ఏదేని గ్యాసు, పొగ, ఆవిరి లేక దుమ్ము ఉండుటకు వీలున్న ఏదేని ఛేంబరు, ట్యాంకు, తొట్టి, గొయ్యి, గొట్టము, పొగచిమ్నీ (ఫ్లూ) లేక ఇతర పరివేష్టిత స్థలమునకు తగిన సైజుగల మాన్‌హోల్‌గాని బయటకు వెళ్లుటకు సరియైన ఇతర మార్గముగాని ఏర్పాటు చేయబడియున్ననే తప్ప, ఏ వ్యక్తినిగాని అందు ప్రవేశించమని కోరరాదు లేక ప్రవేశించుటకు అనుమతించరాదు. అపాయకరమైన పొగలు, గ్యాసులు మొదలైన వాటి గూర్చి ముందు జాగ్రత్తలు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన ఏదేని పరివేష్టిత స్థలములోనున్న ఏదైన గ్యాసును, పొగను, ఆవిరిని లేక దుమ్మును అనుమతించిన పరిమితుల లోపుగా ఉండు స్థాయికి తెచ్చునట్లు దానిని తొలగించుటకు లేక అట్టి గ్యాసు, పొగ, ఆవిరి లేక దుమ్ము చొరకుండునట్లు చేయుటకు ఆచరణ సాధ్యమైన చర్య లన్నింటిని తీసుకొనునంతవరకు మరియు--

(ఎ) ఆ స్థలము యుక్తముగా అపాయకరమైన గ్యాసు, పొగ, ఆవిరి లేక దుమ్ము లేకుండ ఉన్నదని సమర్థుడైన వ్యక్తి స్వయముగా చేసిన పరీక్షణ (టెస్టు) ఆధారముగా వ్రాతమూలకమైన ధ్రువపత్రము ఇచ్చిననే తప్ప, లేక

(బి) అట్టి పరివేష్టిత స్థలములో ప్రవేశించు వ్యక్తి తగిన శ్వాస పరికరమును మరియు పకడ్బందుగా ఒక త్రాడుకు కట్టబడియున్న బెల్టును ధరించియుండి ఆ త్రాడు రెండవకొన అట్టి పరివేష్టిత స్థలమునకు వెలుపల ఒక వ్యక్తిచే పట్టుకొన బడియున్ననే తప్ప,

ఏ వ్యక్తినిగాని అట్టి పరివేష్టిత స్థలములో ప్రవేశించమని కోరరాదు లేక ప్రవేశించుటకు అనుమతించరాదు.

36-ఎ. ఏ ఫ్యాక్టరీలోగాని-- కొనిపోదగిన విద్యుత్తు లైటును ఉపయోగించుటను గురించి ముందు జాగ్రత్తలు.

(ఎ) ఏదేని ఛాంబరు, ట్యాంకు, తొట్టి, గొయ్యి, గొట్టము, చిమ్నీ (ఫ్లూ), లేక ఇతర పరివేష్టిత స్థలములోపల ఇరువది నాలుగు వోల్టులకు మించిన వోల్టేజీగల కొనిపోదగిన విద్యుత్తు లైటునుగాని ఏ ఇతర విద్యుత్తు ఉపకరణమునుగాని, తగిన భద్రతా సాధనములు ఏర్పరచిననే తప్ప, ఉపయోగించ నీయరాదు; మరియు

(బి) అట్టి ఛాంబరు, ట్యాంకు, తొట్టి, గొయ్యి, చిమ్నీ, లేక ఇతర పరివేష్టిత స్థలములో ఏదేని జ్వలనశీల గ్యాసు, పొగ, లేక ధూళి ఉండుటకు అవకాశమున్నచో, జ్వాలసహన (ఫ్లేంప్రూఫ్) నిర్మాణపుదికానట్టి ఏ ల్యాంపునుగాని లైటునుగాని అందు ఉపయోగించనీయరాదు.

విస్ఫోటక లేక జ్వలనశీల ధూళి లేక గ్యాసు మొదలగునవి.

37. (1) ఏదైన ఫ్యాక్టరీలో ఏదేని వినిర్మాణ ప్రక్రియవలన, జ్వలనము (ఇగ్నిషన్)తో ప్రేలుటకు వీలున్న స్వభావపు మరియు ప్రేలుటకు వీలున్నంత ధూళి, గ్యాసు, పొగ లేక ఆవిరి ఉత్పత్తి అగునెడల, ప్రేలుడు సంభవించకుండునట్లు–

(ఎ) ఆ ప్రక్రియలో ఉపయోగించెడి ప్లాంటు లేక మెషినరీమట్లును కట్టుదిట్టమైన ఆవరణ ఏర్పాటు చేయుట ద్వారా;

(బి) అట్టి ధూళిని, గ్యాసును, పొగను లేక ఆవిరిని తొలగించుట ద్వారా లేక అది పేరుకొనిపోవుటను నివారించుట ద్వారా;

(సి) జ్వలనకారకములు కాగలవాటన్నింటిని వేరుపరచుట లేక వాటికి కట్టుదిట్టమైన ఆవరణ ఏర్పాటు చేయుట ద్వారా;

ఆచరణ సాధ్యమైన చర్యలన్నింటిని తీసుకొనవలెను.

(2) ఏ ఫ్యాక్టరీలోనైనను ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడినట్టిదైన ప్రక్రియలో ఉపయోగించబడు ప్లాంటు లేక మెషినరీ, పైన చెప్పబడినట్టి ప్రేలుడు వలన బహుశః కలుగగల ఒత్తిడిని తట్టుకొనగలుగునట్లు నిర్మించబడనిచో, ఆ ప్లాంటు లేక మెషినరీలో ఛోకులు, వ్యారోధములు (బ్యాఫుల్సు) నికాసములు (వెంట్సు) లేక ఇతర ప్రభావవంతమైన ఉపకరణములను ఏర్పాటు చేయుట ద్వారా ఆ ప్రేలుడు వ్యాప్తిని, దాని ప్రభావములను పరిమితము చేయుటకు ఆచరణ సాధ్యమైన చర్యలన్నింటిని తీసుకొనవలెను.

(3) ఏదేని ఫ్యాక్టరీలో ప్లాంటు లేక మెషినరీ యొక్క ఏదైన భాగములో వాతావరణ పీడనము కంటె హెచ్చు పీడనముగల ఏదైన విస్ఫోటక లేక జ్వలనశీల గ్యాసు లేక ఆవిరి ఉన్నయెడల, ఈ క్రింది నిబంధనల ప్రకారము తప్ప ఆ భాగమును తెరువరాదు, అవేవనగా:–

(ఎ) ఆ భాగముతో కలుపబడిన ఏదైన గొట్టము యొక్క ఏదేని జాయింటు కట్టును లేక ఆ భాగములోనికి గల ఏదైన కన్నము యొక్క మూతకట్టును వదులుచేయుటకు పూర్వము, ఏదైన అట్టి గొట్టములోని భాగములోనికి గ్యాసు లేక ఆవిరి ప్రవేశమును స్టాప్-వాల్వు లేక ఇతర సాధనముల ద్వారా కట్టుదిట్టముగా ఆపి వేయవలెను;

(బి) పైన చెప్పబడిన ఏదైన కట్టును తొలగించుటకు పూర్వము, ఆ భాగములో లేక గొట్టములో ఉన్న గ్యాసు లేక ఆవిరి పీడనమును వాతావరణ పీడన స్థాయికి తగ్గించుటకు ఆచరణ సాధ్యమైన చర్యలన్నింటిని తీసికొనవలెను;

(సి) పైన చెప్పబడిన ఏదైన కట్టును వదులుచేసినయెడల లేక తొలగించిన యెడల ఆ కట్టును బిగించునంతవరకు, లేక సంధర్భానుసారముగా దాని స్థానములో మరొక దానిని పకడ్బందీగా ఉంచునంతవరకు ఏదైన విస్ఫోటక లేక జ్వలనశీల గ్యాసు లేక ఆవిరి ఆ భాగము లేక గొట్టములోనికి ప్రవేశించుటను నివారించుటకు కట్టుదిట్టమైన చర్యలను తీసుకొనవలెను:

అయితే ఈ ఉపపరిచ్ఛేదపు నిబంధనలు, బహిరంగ స్థలములో నెలకొల్ప బడిన ప్లాంటు లేక మెషినరీ విషయములో వర్తించవు.

(4) ఏ ఫ్యాక్టరీలోనైనను ఏదైన విస్ఫోటక లేక జ్వలనశీల పదార్థమును కలిగియున్న లేక కలిగియుండిన ఏ ప్లాంటును, ట్యాంకును లేక పాత్రనుగాని మొట్టమొదట అట్టి పదార్థమును మరియు దాని నుండి వెలువడు ఏదైన పొగను తొలగించుటకు, లేక అట్టి పదార్థమును మరియు పొగను అవిస్ఫోటకముగా లేక అజ్వలనశీలమైనదిగా చేయుటకు తగిన చర్యలను తీసికొనినే తప్ప - వేడిచేయవలసి యున్న ఏదైన వెల్డింగు, బ్రేజింగు, సోల్డరింగు లేక కోతపనికి గురిచేయరాదు, మరియు అట్టి ఏదేని పనికి గురిచేయబడిన పిమ్మట, ఆ పదార్థమును అంటుకొనెడి అపాయము లేకుండునంతగా ఆ లోహము చల్లబడునంతవరకు, ఆ పదార్థమును అట్టి ప్లాంటు, ట్యాంకు లేక పాత్రలోనికి రానీయరాదు.

(5) రాజ్యప్రభుత్వము విహితపరచబడునట్టి షరతులకులోబడి, నియమముల ద్వారా, ఏదైన ఫ్యాక్టరీని లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలను, ఈ పరిచ్ఛేదపు నిబంధనలన్నింటిని గాని లేక వాటిలో దేనినైనను గాని పాటించుట నుండి మినహాయించవచ్చును.

38. (1) ప్రతి ఫ్యాక్టరీలోపలను, బయటను అగ్నిప్రమాదము సంభవింప కుండను అగ్ని వ్యాపించకుండను ఆచరణ సాధ్యమైన అన్ని చర్యలు తీసికొనవలెను, మరియు— అగ్ని ప్రమాదమును గూర్చిన ముందు జాగ్రత్తలు.

(ఎ) అగ్నిప్రమాదము సంభవించు సందర్భములో వ్యక్తులందరు తప్పించుకొని బయటకుపోవుటకు సురక్షితమైన సాధనములను;

(బి) అగ్నిని ఆర్పివేయుటకు అవసరమైన సరంజామా మరియు సౌకర్యములను;

సమకూర్చి నిర్వహించవలెను.

(2) ప్రతి ఫ్యాక్టరీలో కార్మికులందరికి అగ్నిప్రమాదము సంభవించు సందర్భములో తప్పించుకొని బయటకుపోవు సాధనములను గూర్చి తెలిసియుండు నట్లును అట్టి సందర్భములలో అనుసరించవలసిన పరిపాటి చర్యలను గూర్చి వారికి తగు శిక్షణ ఇవ్వబడునట్లును కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనవలెను.

(3) రాజ్యప్రభుత్వము, ఏదైన ఫ్యాక్టరీ, లేక ఏదైన వర్గపు ఫ్యాక్టరీల విషయములో, ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2) లోని నిబంధనలను అమలు పరచుటకు అవలంబించవలసిన ఉపాయముల ఏర్పాటును కోరుచు నియమములను చేయవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ)లో గాని ఉపపరిచ్ఛేదము (2)లో గాని ఏమి ఉన్నప్పటికిని, ఫ్యాక్టరీలో జరిగెడి పని స్వభావమును, ఆ ఫ్యాక్టరీ నిర్మాణమును, ప్రాణమునకు లేక భద్రతకు గల ప్రత్యేకమైన ముప్పును లేక ఏదేని ఇతర పరిస్థితిని దృష్టియందుంచుకొని ఛీఫ్-ఇన్‌స్పెక్టరు, ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ), లేక ఉపపరిచ్ఛేదము (2) నిమిత్తము ఫ్యాక్టరీలో

ఏర్పరచిన చర్యలు, విహితపరచినట్లుగ ఉన్నను, లేకున్నను సరే, సరిపోవునంతగా ఉన్నవని అభిప్రాయపడినచో, అతడు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, యుక్తమైనవనియు అవసరమనియు తాను భావించునట్టి అదనపు ఉపాయములను, ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచిన తేదీకి పూర్వము ఫ్యాక్టరీలో సమకూర్చవలెనని కోర వచ్చును.

లోపమున్న భాగముల వినిర్దిష్టతలను లేక స్థిరత్వపు పరీక్షలను కోరుటకు అధికారము.

39. ఒక ఫ్యాక్టరీలోని ఏదైన భవనము లేక భవనములోని భాగము, లేక దారుల యొక్క మెషినరీ లేక ప్లాంటు యొక్క ఏదైన భాగము మానవ ప్రాణమునకు లేక భద్రతకు అపాయకరమగు స్థితిలోనున్నదని ఇన్స్పెక్టరుకు తోచినచో, అతడు, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఒక నిర్దిష్ట దినమునకు పూర్వము—

(ఎ) అట్టి భవనము, దారులు, మెషినరీ లేక ప్లాంటును నిరపాయ ముగా ఉపయోగించవచ్చునో లేదో నిర్ధారణ చేయుటకు ఆవశ్యకమగు రేఖాచిత్రము లను, వినిర్దిష్టతలను మరియు ఇతర వివరములను అందజేయవలసినదిగా, లేక

(బి) ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడిన పరీక్షలు అట్టి రీతిలో జరుప వలసినదిగాను ఇన్స్పెక్టరుకు వాటి ఫలితములను తెలియజేయవలసినదిగాను,

ఆ ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారును లేక మేనేజరును లేక ఇరువురిని కోరుచు ఆ ఉత్తరువును వారికి తామీలు చేయవచ్చును.

భవనముల మరియు మెషినరీయొక్క భద్రత.

40. (1) ఒక ఫ్యాక్టరీలోని ఏదైన భవనము లేక భవనములోని భాగము లేక దారులయొక్క, మెషినరీ లేక ప్లాంటు యొక్క ఏదైన భాగము, మానవ ప్రాణమునకు లేక భద్రతకు అపాయకరమగు స్థితిలోనున్నదని ఇన్స్పెక్టరుకు తోచినచో, అతడు తన అభిప్రాయములో అనుసరించవలెనని తాను అభిప్రాయపడినట్టి చర్యలను నిర్దిష్టపరచుచు, మరియు వాటిని ఒక నిర్దిష్ట తేదీకి పూర్వము అమలు పరచవలెనని కోరుచు వ్రాతమూలకమైన ఒక ఉత్తరువును ఆ ఫ్యాక్టరీ ఆక్రమణ దారుకు, మేనేజరుకు లేక ఇరువురికి తామీలు చేయవచ్చును.

(2) ఒక ఫ్యాక్టరీలోని ఏదైన భవనమును లేక భవనములోని భాగమును లేక దారులయొక్క, మెషినరీ లేక ప్లాంటుయొక్క ఏదైన భాగమును ఉపయోగించుట వలన మానవ ప్రాణమునకు, భద్రతకు అపాయము ఆసన్నమగునని ఇన్స్పెక్టరుకు తోచినచో, అతడు, అది సముచితముగా మరమ్మతు లేక పరివర్తన చేయబడునంత వరకు దానిని ఉపయోగించుటను నిషేధించుచు వ్రాతమూలకముగా ఉత్తరువును ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారుకు, లేక మేనేజరుకు లేక ఇరువురికి తామీలు చేయవచ్చును.

భవనముల నిర్వహణ.

40-ఎ. ఏదైన ఫ్యాక్టరీలో ఏదేని భవనము లేక భవనములోని భాగము కార్మికుల ఆరోగ్యమునకు సంక్షేమమునకు భంగకరమగు పరిస్థితులకు దారితీయ గల పాడుపడిన స్థితిలో ఉన్నదని ఇన్స్పెక్టరుకు తోచినచో, అతడు వ్రాతమూలక మైన ఉత్తరువు ద్వారా, అనుసరించవలెనని తాను అభిప్రాయపడినట్టి చర్యలను నిర్దిష్టపరచుచును ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచిన తేదీకి పూర్వము ఆ చర్యలు తీసికొనవలసినదిగా కోరుచూను ఆ ఉత్తరువును ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారుకు, లేక మేనేజరుకు లేక ఇరువురికి తామీలు చేయవచ్చును.

40–బి. (1) ఏ ఫ్యాక్టరీలో— భద్రత అధికారులు.

(i) మామూలుగా ఒక వేయి లేక అంతకెక్కువ మంది కార్మికులు నియోగింపబడుచుందురో; లేక

(ii) రాజ్యప్రభుత్వము యొక్క అభిప్రాయములో ఏదేని వినిర్మాణ ప్రక్రియ లేక పని జరుపబడుచుండి ఆ ప్రక్రియ లేక పని మూలముగ, ఆ ఫ్యాక్టరీలో నియోగింపబడిన వ్యక్తులు శారీరక హానికి, విషప్రయోగమునకు లేక వ్యాధికి గురియగు ప్రమాదమేదైనను ఉన్నదో;

అట్టి ప్రతి ఫ్యాక్టరీలో ఆక్రమణదారు,– రాజపత్రములో అధిసూచన ద్వారా రాజ్యప్రభుత్వము అపేక్షించిననో – ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడినంత మంది భద్రత అధికారులను నియోగించవలెను.

(2) భద్రత అధికారుల కర్తవ్యములు, అర్హతలు మరియు సేవా షరతులు రాజ్యప్రభుత్వము విహితపరచునట్టివైయుండును.

41. రాజ్యప్రభుత్వము ఏదైన ఫ్యాక్టరీలో లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలో నియోగించబడిన వ్యక్తులకు భద్రత సమకూరుటకు తాము ఆవశ్యకమని భావించునట్టి అదనపు సాధనములను మరియు ఉపాయముల ఏర్పాటును కోరుచు నియమములను చేయవచ్చును. ఈ అధ్యాయమును అనుపూరించుటకు నియమములు చేయు అధికారము.

## అధ్యాయము – 4ఎ

## సంకటకర ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు

41ఎ. (1) ఏదేని సంకటకర ప్రక్రియ ఇమిడియున్న ఫ్యాక్టరీ యొక్క ప్రారంభిక స్థలము కొరకు అనుజ్ఞ నొసగుటకైన, లేక అట్టి ఏదేని ఫ్యాక్టరీ విస్తరణకొరకైన దరఖాస్తులను పర్యాలోచించుటకు తనకు సలహా ఇచ్చు నిమిత్తము రాజ్యప్రభుత్వము ఈ క్రింది వారితో కూడిన ఒక స్థల మూల్యాంకన కమిటీని నియమించవచ్చును; వారెవరనగా:– స్థలమూల్యాంకన కమిటీల ఏర్పాటు.

(ఎ) రాజ్యము యొక్క ఛీఫ్–ఇన్‌స్పెక్టరు కమిటీకి ఛెయిర్మనుగా ఉండ వలెను;

(బి) జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974 లోని 3వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వము నియమించిన జల కాలుష్య నివారణ మరియు నియంత్రణ కొరకైన సెంట్రల్ బోర్డు ప్రతినిధి ఒకరు; 1974 లోని 6.

(సి) వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981 లోని 3వ పరిచ్ఛేదములో నిర్దేశించిన వాయు కాలుష్య నివారణ మరియు నియంత్రణ కొరకైన సెంట్రల్ బోర్డు ప్రతినిధి ఒకరు; 1981 లోని 14.

(డి) జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974 లోని 4వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన రాజ్యబోర్డు ప్రతినిధి ఒకరు; 1974 లోని 6.

1981 లోని 14. (ఈ) వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981 లోని 5వ పరిచ్ఛేదములో నిర్దేశించిన వాయు కాలుష్య నివారణ మరియు నియంత్రణ కొరకైన రాజ్యబోర్డు ప్రతినిధి ఒకరు;

(ఎఫ్) రాజ్యములోని పర్యావరణశాఖ ప్రతినిధి ఒకరు;

(జి) భారత ప్రభుత్వ వాతావరణ శాఖ ప్రతినిధి ఒకరు;

(హెచ్) వృత్తి సంబంధమైన ఆరోగ్యరంగములోని నిపుణుడు ఒకరు; మరియు

(ఐ) రాజ్యప్రభుత్వ పట్టణ ప్రణాళికా శాఖ ప్రతినిధి ఒకరు;

మరియు అయిదుగురికి మించకుండ రాజ్యప్రభుత్వము సహయోజనము చేసికొనదగు ఇతర సభ్యులు; వీరిలో

(i) సంకటకర ప్రక్రియతో కూడియుండు ఫ్యాక్టరీని గూర్చి ప్రత్యేక పరిజ్ఞానముగల శాస్త్రజ్ఞుడు ఒకరు;

(ii) ఏ స్థానిక ప్రాధికార సంస్థయొక్క స్థానిక హద్దులలోపల ఫ్యాక్టరీ స్థాపించబడనున్నదో ఆ స్థానిక ప్రాధికార సంస్థ ప్రతినిధి ఒకరు;

(iii) ముగ్గురికి మించకుండ రాజ్యప్రభుత్వము యోగ్యులని తలచు నట్టి ఇతర వ్యక్తులు;

ఉండవలెను.

(2) స్థలమూల్యాంకన కమిటీ, సంకటకర ప్రక్రియతో కూడిన ఫ్యాక్టరీ స్థాపనకొరకై దరఖాస్తును పరిశీలించి, అట్టి దరఖాస్తు అందిన తొంబది దినముల కాలావధిలోపల విహిత ప్రరూపములో రాజ్యప్రభుత్వమునకు తన సిఫారసు చేయవలెను.

(3) ఏదేని ప్రక్రియ, కేంద్ర ప్రభుత్వమునకు చెందిన లేక కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనున్న ఫ్యాక్టరీకిగాని కేంద్ర ప్రభుత్వమునకు చెందిన లేక కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనున్న కార్పొరేషను లేక కంపెనీకిగాని సంబంధించిన దైనయెడల, రాజ్యప్రభుత్వము, స్థలమూల్యాంకన కమిటీలో ఆ కమిటీ సభ్యుడుగా కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేసిన ప్రతినిధిని సహయోజనము చేసుకొనవలెను.

(4) సంకటకర ప్రక్రియతో కూడిన ఫ్యాక్టరీ స్థాపన లేక విస్తరణకొరకు దరఖాస్తు పెట్టుకొను వ్యక్తి నుండి ఏదైన సమాచారమును కోరుటకు స్థల మూల్యాంకన కమిటీకి అధికారము ఉండును.

(5) సంకటకర ప్రక్రియతోకూడిన ఫ్యాక్టరీ స్థాపన లేక విస్తరణకొరకైన దరఖాస్తుకు రాజ్యప్రభుత్వము ఆమోదమును తెలిపినయెడల, దరఖాస్తుదారు, జల
1974 లోని 6. (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974 మరియు వాయు
1981 లోని 14. (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981 క్రింద స్థాపించబడిన కేంద్రబోర్డు నుండి లేక రాజ్యబోర్డు నుండి అదనపు ఆమోదము పొందనవసరములేదు.

41–బి. (1) సంకటకర ప్రక్రియతోకూడిన ప్రతియొక ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారు, వినిర్మాణము, రవాణా, నిలువచేయు మరియు ఇతర ప్రక్రియలలో ఉపయోగించు సామగ్రి లేక పదార్థముల ప్రభావమునకు గురియైనందున లేక వాటిని సంభాళించినందున కలిగెడి ఆరోగ్య సంకటములతోసహా అపాయములను గూర్చిన సమస్త సమాచారమును అట్టి సంకటములను తట్టుకొను తరుణోపాయములను ఫ్యాక్టరీలో నియోగించబడిన కార్మికులకు, ఛీఫ్–ఇన్‌స్పెక్టరుకు, ఏ స్థానిక ప్రాధికార సంస్థయొక్క స్థానిక హద్దులలో ఫ్యాక్టరీ ఉన్నదో ఆ స్థానిక ప్రాధికార సంస్థకు, సమీపములోని జనసామాన్యమునకు విహితరీతిగా వెల్లడించవలెను. ఆక్రమణదారు సమాచారమును తప్పనిసరిగా వెల్లడించవలసి యుండుట.

(2) ఆక్రమణదారు, సంకటకర ప్రక్రియతోకూడిన ఫ్యాక్టరీని రిజిస్టరు చేయు సమయమున, అందు నియోగించబడిన కార్మికుల ఆరోగ్యము మరియు భద్రతలను గురించి సవివరమైన పాలసీని నిర్ధారించి, అట్టి పాలసీని ఛీఫ్–ఇన్‌స్పెక్టరుకు, స్థానిక ప్రాధికార సంస్థకు తెలియజేయువలెను; అటు తరువాత, సదరు పాలసీలోచేయు ఏదైన మార్పును, విహితపరచబడు అంతరావధులలో ఛీఫ్–ఇన్‌స్పెక్టరుకు, స్థానిక ప్రాధికార సంస్థకు తెలియజేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద అందజేసిన సమాచారములో వ్యర్థ పదార్థముల పరిమాణము, వినిర్దిష్టతలు మరియు ఇతర లక్షణములను గూర్చి మరియు ఆ వ్యర్థ పదార్థమును వ్యయనముచేయు రీతిని గూర్చి నిర్దిష్టమైన సమాచారము ఉండవలెను.

(4) ప్రతియొక ఆక్రమణదారు తన ఫ్యాక్టరీకొరకు స్థలసంబంధమైన అత్యవసర పరిస్థితికొరకైన ప్లాను మరియు విపత్తు నియంత్రణకై సవివరమైన తరుణోపాయములను ముఖ్య ఇన్‌స్పెక్టరు ఆమోదముతో రూపొందించవలెను మరియు ఏదైన దుర్ఘటన సంభవించునపుడు తీసికొనవలసిన భద్రతా చర్యలను ఫ్యాక్టరీలో నియోగించబడిన కార్మికులకు మరియు ఫ్యాక్టరీ సమీపమున నివసించు జనసామాన్యమునకు తెలియజేయవలెను.

(5) ఫ్యాక్టరీ యొక్క ప్రతియొక ఆక్రమణదారు–

(ఎ) అట్టి ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీల (సవరణ) చట్టము, 1987 ప్రారంభ మైనపుడు ఏదేని సంకటకర ప్రక్రియ జరుపుచున్నచో, అట్టి ప్రారంభము నుండి ముప్పది దినముల కాలావధిలోపల, మరియు 1987 లోని 20.

(బి) అట్టి ఫ్యాక్టరీ ఆ చట్ట ప్రారంభము తరువాత ఎప్పుడైనను సంకటకర ప్రక్రియను జరుపుటకు ప్రతిపాదించుచో, అట్టి ప్రక్రియను ప్రారంభించుటకు పూర్వము ముప్పది దినముల కాలావధి లోపల,

ఆ ప్రక్రియ స్వభావమును, వివరములను విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిగా ఛీఫ్–ఇన్‌స్పెక్టరుకు తెలియజేయవలెను.

(6) ఫ్యాక్టరీ ఆక్రమణదారెవరైనను ఉపపరిచ్ఛేదము (5) యొక్క నిబంధనలను ఉల్లంఘించునెడల, ఆ ఆక్రమణదారు లేక ఫ్యాక్టరీ, ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని శాస్తికి లోబరచబడునప్పటికిని, అట్టి ఫ్యాక్టరీకి 6వ పరిచ్ఛేదము క్రింద జారీఅయిన లైసెన్సు రద్దుకు పాత్రమగును.

(7) సంకటకర ప్రక్రియతోకూడిన ఫ్యాక్టరీ ఆక్రమణదారు, ఫ్యాక్టరీ ఆవరణలోపల సంకటకర పదార్థములను సంభాళించుటకు, ఉపయోగించుటకు, రవాణా మరియు నిల్వచేయుటకు, మరియు ఫ్యాక్టరీ ఆవరణ వెలుపల అట్టి పదార్థ మును వ్యయనము చేయుటకు తరుణోపాయములను ఛీఫ్-ఇన్‌స్పెక్టరు యొక్క పూర్వామోదముతో నిర్ధారించవలెను, మరియు వాటిని కార్మికులకును, సమీపమున నివసించెడి జనసామాన్యమునకును విహితరీతిగా ప్రచారము చేయవలెను.

సంకటకర ప్రక్రియకు సంబంధించి ఆక్రమణదారుకు గల నిర్దిష్ట ఉత్తర దాయిత్వము.

41-సి. ఏదేని సంకటకర ప్రక్రియతోకూడిన ఫ్యాక్టరీ యొక్క ప్రతి ఆక్రమణ దారు-

(ఎ) ఫ్యాక్టరీలో వినిర్మాణము చేయబడు, నిల్వచేయబడు, సంభాళించబడు లేక రవాణాచేయబడు ఏదేని రసాయనిక, విషయుక్త లేక ఏదేని ఇతర హానికర పదార్థముల ప్రభావమునకు గురికాగల కార్మికుల యొక్క ఆరోగ్య సంబంధమైన రికార్డులను లేక సంధర్భానుసారముగ వైద్య సంబంధమైన రికార్డులను నిర్దిష్టముగాను ఎప్పటికప్పుడు సరిగా ఉండునట్లును నిర్వహించవలెను; అట్టి రికార్డులు, విహితపరచబడు షరతులకులోబడి కార్మికులకు అందుబాటులో ఉండ వలెను;

(బి) సంకటకర పదార్థములను సంభాళించుటలో అర్హతలు మరియు అనుభవము కలిగియుండి ఫ్యాక్టరీలోపల సంభాళించుటకును, పర్యవేక్షించుటకును, పని స్థలములో విహితరీతిగా కార్మికుల రక్షణకొరకు అవసరమైన అన్ని సౌకర్యము లను సమకూర్చుటకును సమర్థులైనట్టి వ్యక్తులను నియమించవలెను:

అయితే, అట్లు నియమింపబడిన వ్యక్తియొక్క అర్హతలు మరియు అనుభవమును గూర్చి ఏదైన ప్రశ్న ఉత్పన్నమైనయెడల, ఛీఫ్-ఇన్‌స్పెక్టరు యొక్క నిర్ణయము అంతిమమైయుండును;

(సి) (ఎ) ఏదేని సంకటకర పదార్థమును సంభాళించవలసియుండు లేక అట్టి పదార్థముతో పనిచేయవలసియుండు పనిని కార్మికునికి అప్ప గించుటకు పూర్వము; మరియు

(బి) అట్టి పనిచేయుచుండగా మరియు అతడు అట్టి పనిని చేయుట మానిన పిమ్మట, పండ్రెండు మాసములకు మించని అంతరావధు లలో, విహితపరచబడునట్టి రీతిగా;

అట్టి ప్రతియొక కార్మికుని వైద్యపరీక్ష కొరకు ఏర్పాటు చేయవలెను.

పరిశీలన కమిటీని నియమించుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

41-డి. (1) సంకటకర ప్రక్రియతోకూడిన ఏదేని ఫ్యాక్టరీకి ప్రమేయము గల ఏదైన అసాధారణ పరిస్థితి ఏర్పడిన సంధర్భములో, ఆ ఫ్యాక్టరీలో నియోగించ బడిన కార్మికుల ఆరోగ్యము మరియు భద్రతకొరకు విహితపరచిన ఏదేని ఉపాయము లను లేక ప్రమాణములను పాటించకపోవుటకు లేక ఉపేక్షించుటకు గల కారణములను లేక అట్లు పాటించనందున లేక ఉపేక్షించనందున ప్రభావితులైన లేక బహుశః ప్రభావితులుకాగల జనసామాన్యమును కనుగొను దృష్టితోను అట్టి ఫ్యాక్టరీలోగాని వేరే చోటగాని మున్ముందు అట్టి అసాధారణ పరిస్థితులు తిరిగి ఏర్పడకుండ

నివారింపుట కొరకును ఫ్యాక్టరీలో పాటించబడుచున్న ఆరోగ్య మరియు భద్రతా ప్రమాణములను గూర్చి పరిశీలన జరుపుటకు కేంద్ర ప్రభుత్వము ఒక పరిశీలన కమిటీని నియమించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమింపబడిన కమిటీ, ఒక ఛైయిర్మన్ ఇద్దరు ఇతర సభ్యులతో కూడియుండవలెను. ఆ కమిటీకి నిర్దేశించు పరిశీలనాంశములు దాని సభ్యుల పదవీ కాలావధి, ఆ పరిస్థితి యొక్క అవసరములనుబట్టి కేంద్ర ప్రభుత్వం నిర్ధారణ చేయునట్టివై ఉండవలెను.

(3) కమిటీచేసిన సిఫారసులు సలహా రూపములో ఉండవలెను.

41-ఈ. (1) ఏదేని సంకటకర ప్రక్రియ విషయములో లేక ఏదేని సంకటకర ప్రక్రియల వర్గము విషయములో భద్రతా ప్రమాణములేవియు విహితపరచబడలేదని, లేక అట్టి విహితపరచిన ప్రమాణములు సరిపోవునవిగాలేవని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినయెడల, అది, అట్టి సంకటకర ప్రక్రియల విషయములో తగిన ప్రమాణములను అమలుపరచుటకొరకు అత్యయిక ప్రమాణములను నిర్ధారించవలసినదిగా, ఫ్యాక్టరీ సలహా సేవ మరియు శ్రామికసంస్థల డైరెక్టరు జనరలును, లేక సంకటకర ప్రక్రియలలో భద్రతా ప్రమాణములకు సంబంధించిన విషయములలో ప్రత్యేక పరిజ్ఞానముగల ఏదేని సంస్థను ఆదేశించవచ్చును. అత్యయిక ప్రమాణములు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నిర్ధారించిన అత్యయిక ప్రమాణములు, వాటిని ఈ చట్టము క్రింద చేసిన నియమములలో పొందుపరచువరకు, అవి ఈ చట్టము క్రింద చేసిన నియమములలో పొందుపరచబడియుండిన ఎట్లో అట్లే అమలుపరచదగియుండును మరియు అదే ప్రభావము కలిగియుండును.

41-ఎఫ్. (1) ఏదేని ఫ్యాక్టరీలో (సంకటకరమైనవైనను ఇతరమైనవైనను) వినిర్మాణ ప్రక్రియలలో రసాయనిక మరియు విషయుక్త పదార్థములను తెరచిపెట్టుటకు అనుమతించదగు అధికతమ పరిమితులు, రెండవ అనుసూచిలో తెలిపిన ప్రమాణములమేరకు ఉండవలెను. రసాయనిక మరియు విషయుక్త పదార్థములను తెరచిపెట్టుటకు అనుమతించదగు పరిమితులు.

(2) ప్రత్యేక పరిజ్ఞానముగల సంస్థల నుండి లేక ఆ విషయములో నిపుణుల నుండి పొందిన ఏదేని వైజ్ఞానిక రుజువును అమలుపరచు నిమిత్తము కేంద్ర ప్రభుత్వము ఎప్పుడైనను రాజపత్రములో అధిసూచన ద్వారా సదరు అనుసూచిలో తగు మార్పులు చేయవచ్చును.

41-జి. (1) సంకటకర ప్రక్రియ జరిపెడి, లేక సంకటకర పదార్థములను ఉపయోగించెడి, లేక సంభాళించెడి ప్రతియొక ఫ్యాక్టరీలో ఆక్రమణదారు, పనిలో సరియైన భద్రతను మరియు ఆరోగ్యమును కాపాడుటలో కార్మికులకు మరియు యాజమాన్యమునకు మధ్య సహకారమును పెంపొందించుటకును ఆ విషయమున తీసికొనిన చర్యలను నియతకాలికముగా సమీక్షించుటకును కార్మికుల యొక్కయు యాజమాన్యము యొక్కయు ప్రతినిధులు సమాన సంఖ్యలో ఉండునట్లు ఒక భద్రతా కమిటీని ఏర్పాటు చేయవలెను: భద్రతా నిర్వహణలో కార్మికులు పాల్గొనుట.

అయితే, రాజ్యప్రభుత్వము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారాను వ్రాసి యుంచవలసిన కారణములనుబట్టియు ఏదేని ఫ్యాక్టరీయొక్క లేక ఏదేని వర్గపు ఫ్యాక్టరీల యొక్క ఆక్రమణదారును అట్టి కమిటీని ఏర్పాటు చేయుట నుండి, మినహాయించవచ్చును.

(2) భద్రతా కమిటీయొక్క ఏర్పాటు, దాని సభ్యుల పదవీ కాలావధి, వారి హక్కులు, కర్తవ్యములు విహితపరచబడునట్టివై యుండును.

ఆసన్న అపాయ మును గూర్చి హెచ్చరించుటకు కార్మికులకు హక్కు.

41-హెచ్. (1) ఏదేని ఫ్యాక్టరీలో సంకటకర ప్రక్రియలో పనిచేయుచున్న కార్మికులు, ఏదేని దుర్ఘటన వలన తమ ప్రాణములకు లేక ఆరోగ్యమునకు అపాయము ఆసన్నముకాగలదని సహేతుకముగా భీతిచెందినయెడల, వారు ఆ విషయమును నేరుగాగాని, భద్రతాకమిటీలో తమ ప్రతినిధుల ద్వారా గాని ఆక్రమణదారు, ఏజెంటు, మేనేజరు లేక ఆ ఫ్యాక్టరీయొక్క లేక సంబంధించిన ప్రక్రియయొక్క బాధ్యతవహించిన ఇతర వ్యక్తి దృష్టికి తేవచ్చును మరియు అదే సమయమున ఇన్‌స్పెక్టరు దృష్టికి తేవచ్చును.

(2) అట్టి ఆసన్న అపాయము ఉన్నదని అట్టి ఆక్రమణదారు, ఏజెంటు, మేనేజరు, లేక ఫ్యాక్టరీయొక్క లేక ప్రక్రియయొక్క బాధ్యతవహించిన వ్యక్తి అభిప్రాయపడినచో వెంటనే నివారక చర్యతీసికొనుటయు, తీసికొనిన చర్యను గూర్చి వెంటనే సమీపతమ ఇన్‌స్పెక్టరుకు రిపోర్టు పంపుటయు అతని కర్తవ్యమై యుండును.

(3) కార్మికులు భీతిచెందినట్లు ఏదైన ఆసన్న అపాయము ఉన్నదని ఉప పరిచ్ఛేదము (2)లో నిర్దేశించిన ఆక్రమణదారు, ఏజెంటు, మేనేజరు లేక బాధ్యత వహించిన వ్యక్తి, అభిప్రాయపడనిచో, అట్లు అయినప్పటికిని అతడు ఆ విషయమును వెంటనే సమీపతమ ఇన్‌స్పెక్టరుకు నిర్దేశించవలెను, అట్టి ఆసన్న అపాయము ఉన్నదా అను ప్రశ్నపై ఇన్‌స్పెక్టరు యొక్క నిర్ణయము అంతిమమైయుండును.

## అధ్యాయము - 5

## సంక్షేమము

కడుగుకొనుటకు సౌకర్యములు.

42. (1) ప్రతి ఫ్యాక్టరీలో--

(ఎ) అందలి కార్మికుల ఉపయోగార్థము కడుగుకొనుటకు చాలినన్ని తగిన సౌకర్యములను సమకూర్చి, నిర్వహించవలెను;

(బి) స్త్రీ మరియు పురుష కార్మికుల ఉపయోగార్థము వేరువేరుగా, చాలినన్ని మరుగు సౌకర్యములను కల్పించవలెను;

(సి) అట్టి సౌకర్యములు సులభముగా అందుబాటులో ఉండవలెను మరియు వాటిని పరిశుభ్రముగా ఉంచవలెను.

(2) రాజ్యప్రభుత్వము, ఏదైన ఫ్యాక్టరీ లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలు లేక ఏదైన వినిర్మాణ ప్రక్రియ విషయములో, కడుగుకొనుటకు ఉండవలసినన్ని తగిన సౌకర్యముల ప్రమాణములను విహితపరచవచ్చును.

దుస్తులను ఉంచుటకు, ఆరవేయుటకు సౌకర్యములు.

43. రాజ్యప్రభుత్వము, ఏదైన ఫ్యాక్టరీ లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల విషయములో, పనివేళలలో ధరించని దుస్తులను ఉంచుటకు మరియు తడిబట్టలు ఆరవేయుటకు అందు తగిన వసతిని ఏర్పాటు చేయవలెనని కోరుచు నియమములను చేయవచ్చును.

కూర్చొనుటకు సౌకర్యము.

44. (1) ప్రతి ఫ్యాక్టరీలో, నిలబడి పనిచేయవలసియున్న కార్మికులందరకు వారు పనిచేయు సమయములో విశ్రాంతి లభించెడు ఏవైన అవకాశములను వినియోగించుకొని కూర్చొనుటకుగాను ఏర్పాట్లుచేసి నిర్వహించుచుండవలెను.

(2) ఏదైన ఫ్యాక్టరీలో ఒక ప్రత్యేక వినిర్మాణ ప్రక్రియలో నియోగింపబడియున్న లేక ఒక ప్రత్యేకమైన గదిలో పనిచేయుచున్న కార్మికులు తమ పనిని కూర్చొని సమర్థవంతముగా చేయగలుగుదురని ఛీఫ్-ఇన్‌స్పెక్టరు అభిప్రాయపడినచో, అతడు అట్లు నియోగింపబడియున్న లేక పనిచేయుచున్న కార్మికులందరకు కూర్చొనుటకై ఆచరణ సాధ్యమైనట్టి ఏర్పాట్లను నిర్దిష్ట తేదీకి పూర్వము చేయవలెనని వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ఆ ఫ్యాక్టరీ ఆక్రమణదారును కోరవచ్చును.

(3) రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు ఏదైన నిర్దిష్ట ఫ్యాక్టరీకి లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలకు లేక ఏదైన నిర్దిష్ట వినిర్మాణ ప్రక్రియకు వర్తించవని, రాజపత్రములో అధిసూచన ద్వారా ప్రఖ్యానించవచ్చును.

ప్రథమ చికిత్స ఉపకరణములు.

45. (1) ప్రతి ఫ్యాక్టరీలో పనివేళలన్నింటిలో సిద్ధముగా అందుబాటులో ఉండునట్లు విహితపరచబడిన వస్తువులు ఉన్న ప్రథమ చికిత్స పెట్టెలను లేక కప్‌బోర్డులను ఏర్పాటుచేసి, నిర్వహించుచుండవలెను; అట్లు ఏర్పాటుచేసి, నిర్వహించుచుండవలసిన పెట్టెల లేక కప్‌బోర్డుల సంఖ్య, ఫ్యాక్టరీలో ఎప్పుడైనను మామూలుగా నియోగింపబడెడి ప్రతి వంద యేబది మంది కార్మికులకు ఒకటికంటె తక్కువకాకుండ ఉండవలెను.

(2) ప్రథమ చికిత్స పెట్టె లేక కప్‌బోర్డులో విహితపరచిన వస్తువులు తప్ప మరేవియు ఉంచరాదు.

(3) ప్రతియొక ప్రథమ చికిత్స పెట్టెను లేక కప్‌బోర్డును, ప్రత్యేకముగా ఒక బాధ్యతగల వ్యక్తి అధీనములో ఉండునట్లు పెట్టవలెను, అతడు ప్రథమ చికిత్స వైద్యములో రాజ్యప్రభుత్వ గుర్తింపుపొందిన ధ్రువపత్రము కలిగియున్న వ్యక్తి అయియుండవలెను; అతడు ఫ్యాక్టరీ పనివేళలలో ఎల్లప్పుడు సిద్ధముగా అందుబాటులో ఉండవలెను.

(4) మామూలుగా అయిదువందల కంటె ఎక్కువ మంది కార్మికులు నియోగింపబడిన ప్రతి ఫ్యాక్టరీలోను సరంజామా కలిగియున్న విహిత సైజు అంబులెన్సు

గదిని, విహితపరచబడు వైద్య మరియు నర్సింగు సిబ్బంది అధీనములో ఉండునట్లు ఏర్పాటుచేసి నిర్వహించుచుండవలెను; ఆ సౌకర్యములు ఫ్యాక్టరీ పనిచేయు వేళలలో ఎల్లప్పుడు సిద్ధముగా అందుబాటులో ఉండునట్లు చేయవలెను.

క్యాంటీనులు. 46. (1) మామూలుగా రెండువందల యేబదికంటె ఎక్కువ మంది కార్మికులు నియోగించబడు ఏదైన నిర్దిష్ట ఫ్యాక్టరీలో ఆక్రమణదారు ఒక క్యాంటీనును లేక కొన్ని క్యాంటీనులను ఏర్పాటుచేసి కార్మికుల ఉపయోగార్థము నిర్వహించుచుండవలెనని కోరుచు రాజ్యప్రభుత్వము నియమములను చేయవచ్చును.

(2) పై అధికారము యొక్క వ్యాపకతకు భంగములేకుండ, అట్టి నియమములలో ఈ క్రింది వాటిని గూర్చి నిబంధన చేయవచ్చును:-

(ఎ) అట్టి క్యాంటీను ఏ తేదీనాటికి ఏర్పాటు చేయవలెను;

(బి) క్యాంటీను నిర్మాణము, వసతి, ఫర్నిచరు మరియు ఇతర సరంజామాను గురించిన ప్రమాణములు;

(సి) అందు సరఫరా చేయవలసిన ఆహార పదార్థములు మరియు వాటికి వసూలు చేయవలసిన ఛార్జీలు;

(డి) క్యాంటీన్ కొరకు ఒక మేనేజింగు కమిటీ ఏర్పాటు, క్యాంటీన్ యాజమాన్యములో కార్మికుల ప్రాతినిధ్యము;

(డిడి) క్యాంటీను నడుపుటకు అగు వ్యయములో ఏ పద్దులను ఆహార పదార్థాల ఖరీదు నియతము చేయుటలో లెక్కలలోనికి తీసుకొనకూడదు మరియు వాటిని నియామకుడు భరించవలెను;

(ఈ) ఖండము (సి) క్రింద నియమములుచేయు అధికారమును విహితపరచిన షరతులకులోబడి, చీఫ్-ఇన్‌స్పెక్టరుకు ప్రత్యాయోజనము చేయుట.

షెల్టరులు, విశ్రాంతి గదులు మరియు భోజనశాలలు. 47. (1) మామూలుగా వందయేబది కంటె ఎక్కువ మంది కార్మికులను నియోగించు ప్రతి ఫ్యాక్టరీలో, చాలినన్ని తగిన షెల్టరులు లేక విశ్రాంతి గదులు మరియు తాము తెచ్చుకొనిన భోజనమును కార్మికులు తినుటకు వీలుగా మంచినీటి సదుపాయముతో తగిన భోజనశాలలను, కార్మికుల ఉపయోగార్థము ఏర్పాటుచేసి, నిర్వహించుచుండవలెను;

అయితే, 46వ పరిచ్ఛేదపు నిబంధనల ప్రకారము నిర్వహించబడుచుండెడి ఏదైన క్యాంటీను ఈ ఉపపరిచ్ఛేదపు అపేక్షితములలో భాగమైనదిగా భావించవలెను:

అంతేకాక, భోజనశాల ఉన్నయెడల ఏ కార్మికుడును పని గదిలో ఎట్టి ఆహారమునుగాని భుజించరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడవలసిన షెల్టర్లు లేక విశ్రాంతి గదులు లేక భోజనశాలలు సరిపోవునంత వెలుతురు మరియు గాలి వచ్చునట్లు ఉండవలెను; వాటిని చల్లగా, పరిశుభ్రమైన స్థితిలో ఉండునట్లు నిర్వహించుచుండవలెను.

(3) రాజ్య ప్రభుత్వము—

(ఎ) ఈ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయవలసిన షెల్టరులు, విశ్రాంతి గదులు మరియు భోజనశాలల నిర్మాణము, వసతి, ఫర్నిచరు మరియు ఇతర సరంజామాను గురించి ప్రమాణములను విహితపరచవచ్చును;

(బి) రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ పరిచ్ఛేదపు అపేక్షితముల నుండి ఏదైన ఫ్యాక్టరీ లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలను మినహాయించవచ్చును.

48. (1) మామూలుగా ముప్పది కంటె ఎక్కువ మంది స్త్రీ కార్మికులు నియోగించబడు ప్రతి ఫ్యాక్టరీలో, అట్టి స్త్రీల యొక్క ఆరు సంవత్సరముల లోపు వయసుగల బాలల ఉపయోగార్థము తగు గది లేక గదులను ఏర్పాటు చేసి, నిర్వహించుచుండవలెను. శిశువుల గదులు.

(2) అట్టి గదులలో చాలినంత వసతి ఉండవలెను; చాలినంత వెలుతురు, గాలి వచ్చు ఏర్పాటు ఉండవలెను. పరిశుభ్రమైన, పరిశుద్ధమైన స్థితిలో ఉండునట్లు నిర్వహించబడుచుండవలెను; అవి పిల్లల మరియు పసిపాపల సంరక్షణలో శిక్షణ పొందిన స్త్రీల ఆధ్వర్యము క్రింద ఉండవలెను.

(3) రాజ్య ప్రభుత్వము—

(ఎ) ఈ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడవలసిన గదుల స్థానమును, వాటి నిర్మాణము, వసతి, ఫర్నిచరు మరియు ఇతర సరంజామా విషయములో ప్రమాణములను విహితపరచుచు;

(బి) ఈ పరిచ్ఛేదము వర్తించు ఫ్యాక్టరీలలో స్త్రీ కార్మికులకు చెందిన పిల్లల బట్టలు ఉతుకుటకు, మార్చుటకు తగు సౌకర్యములతో సహా, ఆ పిల్లల సంరక్షణ కొరకు అదనపు సౌకర్యములు ఏర్పాటు చేయవలెనని కోరుచు;

(సి) ఏ ఫ్యాక్టరీలోనైనను అట్టి పిల్లల కొరకు ఉచితముగా పాలు, లేక ఉపాహారము లేక రెంటిని ఏర్పాటు చేయవలెనని కోరుచు;

(డి) ఏ ఫ్యాక్టరీలోనైనను అట్టి పిల్లల తల్లులు అవసరమైన అంతరావధులలో, వారికి పాలిచ్చుటకు సౌకర్యము కల్పించవలెనని కోరుచు;

నియమములు చేయవచ్చును.

49. (1) మామూలుగా అయిదు వందలు లేక అంతకంటె ఎక్కువ మంది కార్మికులను నియోగించు ప్రతి ఫ్యాక్టరీలోను, ఆక్రమణదారు, విహితపరచబడునంత మంది సంక్షేమ అధికారులను నియోగించవలెను. సంక్షేమ అధికారులు.

(2) రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియోగించబడిన అధికారుల కర్తవ్యములను, అర్హతలను మరియు సేవా షరతులను విహితపరచవచ్చును.

50. రాజ్యప్రభుత్వము— ఈ అధ్యాయమును అనుపూరించుటకు నియమములు చేయు అధికారము.

(ఎ) కార్మికుల సంక్షేమమునకై విహితపరచబడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పాటించుటకులోబడి, ఏదైన ఫ్యాక్టరీని లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలను ఈ అధ్యాయపు నిబంధనలలో దేనినైనను పాటించుట నుండి మినహాయించుచు;

(బి) ఏదైన ఫ్యాక్టరీలో లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలో నియోగించబడిన కార్మికుల ప్రతినిధులు ఆ ఫ్యాక్టరీలో కార్మికుల సంక్షేమము కొరకైన ఏర్పాట్లను నిర్వహించుటలో సంబంధము కలిగియుండవలెనని కోరుచు;

నియమములు చేయవచ్చును.

## అధ్యాయము - 6

## వయోజనుల పనివేళలు

51. ఒక ఫ్యాక్టరీలో ఏ వయోజన కార్మికునిగాని ఏ వారములోనైనను నలుబది ఎనిమిది గంటలకంటె ఎక్కువ కాలము పనిచేయుమని కోరరాదు లేక పని చేయుటకు అనుమతించరాదు. వారములో పని గంటలు.

వారములో, సెలవు దినములు.

52. (1) ఏ వయోజన కార్మికునిగాని (ఇందు ఇటుపిమ్మట సదరు దినముగా నిర్దేశించబడిన) వారములో మొదటి దినమున,

(ఎ) సదరు దినమునకు అవ్యవహితపూర్వము లేక అనంతరముగల మూడు దినములలో ఒక పూర్తి దినము అతనికి సెలవు దినము అయియుండిననే లేక అయియుండగలదైననే తప్ప, మరియు

(బి) సదరు దినము లేక ఖండము (ఎ) క్రింద ప్రత్యామ్నాయ దినము, వాటిలో ఏది ముందటిదైన దానికి పూర్వము ఫ్యాక్టరీ మేనేజరు---

(i) ఆ కార్మికుని సదరు దినమున పనిచేయుమని అపేక్షించు తన ఉద్దేశమును మరియు దానికి ప్రత్యామ్నాయముగా ఈయబడు దినమును తెలుపుచు ఒక నోటీసును ఇన్స్పెక్టరు కార్యాలయ ములో అందజేసియుండి, మరియు

(ii) ఆ మేరకు ఒక నోటీసును ఫ్యాక్టరీలో ప్రదర్శించియుండిననే తప్ప,--

ఫ్యాక్టరీలో పనిచేయుటకు కోరరాదు లేక అనుమతించరాదు:

అయితే, ఏ కార్మికుడైనను ఒక పూర్తి దినము సెలవు లేకుండా వరుసగా పది దినములకంటె ఎక్కువ కాలము పనిచేయవలసివచ్చునట్లు ప్రత్యామ్నాయ దినమును ఏర్పాటు చేయరాదు.

(2) సదరు దినము లేక రద్దుకానున్న సెలవు దినము,-- వీటిలో ఏది ముందటిదో ఆ దినము దాటకుండ ఒక నోటీసును ఇన్స్పెక్టరు కార్యాలయములో అందజేసి మరియు ఫ్యాక్టరీలో ఒక నోటీసును ప్రదర్శించి ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఇచ్చిన నోటీసులను రద్దుచేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) నిబంధనల ప్రకారము, ఎవరైన కార్మికుడు సదరు దినమున పనిచేసియుండి, దానికి అవ్యవహితపూర్వపు మూడు దినములలో ఒక దినము అతనికి సెలవు దినము అయియుండినయెడల, ఆ సదరు దినమును అతని వారపు పనిగంటలను లెక్కకట్టు ప్రయోజనమునకు, క్రిందటి వారములో చేర్చవలెను.

పరిహార సెలవు దినములు.

53. (1) ఏదేని ఫ్యాక్టరీ లేక అందలి కార్మికులను 52వ పరిచ్ఛేదపు నిబంధనల నుండి మినహాయించుచు ఈ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద ఉత్తరువును జారీచేసిన ఫలితముగా లేక నియమమును చేసిన ఫలితముగా, ఒక కార్మికుడు ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిబంధన చేయబడిన ఏదైన వారపు సెలవు దినమును కోల్పోయినయెడల, అతనికి సెలవు దినములు ఉండియుండవలసియున్న మాసము లోపల, లేక ఆ మాసమునకు అవ్యవహితానంతరము వచ్చు రెండు మాసములలోపల, అట్లు కోల్పోయిన సెలవులకు సమాన సంఖ్యలో పరిహార సెలవు దినములను అతనికి అనుమతించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో వేటికొరకు నిబంధన చేయబడినదో ఆ సెలవు దినములను అనుమతించవలసిన రీతిని రాజ్యప్రభుత్వము విహితపరచవచ్చును.

54. 51వ పరిచ్ఛేదపు నిబంధనలకులోబడి ఫ్యాక్టరీలో ఏ దినముననైనను ఎవరేని వయోజన కార్మికుని తొమ్మిది గంటలకు మించి పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు: దినసరి పని గంటలు.

అయితే, ఛీఫ్-ఇన్‌స్పెక్టరు యొక్క పూర్వామోదమునకు లోబడి షిఫ్టుల మార్పిడిని సుకరమొనర్చుటకుగాను ఈ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన దినసరి గరిష్ఠ గంటలను ఎక్కువ చేయవచ్చును.

55. (1) ఫ్యాక్టరీలో ప్రతిదినము వయోజన కార్మికుల పని కాలావధులను, ఏ కాలావధి అయినను అయిదుగంటలకు మించకుండునట్లు నియతము చేయవలెను మరియు ఏ కార్మికుడును కనీసము అరగంట విశ్రాంతికై విరామము తీసికొని యుండుటకు పూర్వము, అయిదు గంటలకు మించి పనిచేయరాదు. విశ్రాంతి కొరకు విరామ సమయములు.

(2) రాజ్యప్రభుత్వము, లేక రాజ్యప్రభుత్వపు నియంత్రణకులోబడి ఛీఫ్-ఇన్‌స్పెక్టరు, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా మరియు అందు నిర్దిష్టపరచ బడిన కారణములనుబట్టి, ఏ ఫ్యాక్టరీనైనను ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనల నుండి మినహాయించవచ్చును; అయినప్పటికిని ఒక కార్మికుడు విరామము లేకుండా పనిచేసిన మొత్తము గంటల సంఖ్య ఆరుకు మించరాదు.

56. ఒక ఫ్యాక్టరీలో వయోజన కార్మికుని పని కాలావధులను, 55వ పరిచ్ఛేదము క్రింద అతని విశ్రాంతి కొరకైన విరామ సమయములతోసహా అవి, ఏ దినముననైనను పదిన్నర గంటలకు మించి విస్తరించకుండునట్లు ఏర్పాటు చేయవలెను: విస్తృతి.

అయితే, ఛీఫ్-ఇన్‌స్పెక్టరు, వ్రాతమూలకముగా నిర్దిష్టపరచు కారణమును బట్టి, ఆ విస్తృతిని పన్నెండు గంటలవరకు పెంచవచ్చును.

57. ఫ్యాక్టరీలో కార్మికుడు అర్ధరాత్రిదాటి ఉండునట్టి షిఫ్టులో పనిచేయు నెడల,— రాత్రి షిఫ్టులు.

(ఎ) 52వ మరియు 53వ పరిచ్ఛేదముల నిమిత్తము అతని విషయములో ఒక పూర్తి దినమునకు సెలవు దినము అనగా అతని షిఫ్టు పూర్తిఅయినప్పటి నుండి మొదలైన ఇరువది నాలుగు వరుస గంటల కాలావధి అని అర్థము;

(బి) అట్టి షిఫ్టు అంతమైనపుడు మొదలైన ఇరువది నాలుగు గంటల కాలావధిని అతని కొరకు మరుసటి దినముగా భావించవలెను, మరియు అర్ధరాత్రి తరువాత అతడు పనిచేసిన గంటలను క్రిందటి దినములో లెక్కకట్టవలెను.

58. (1) ఏ ఫ్యాక్టరీలోనైనను ఏకకాలములో ఒకేరకపు పనిలో ఒకటికంటె ఎక్కువ కార్మికుల జట్లు పాల్గొనునట్లు ఏర్పాటు చేయబడిన షిఫ్టుల పద్ధతి ద్వారా పని సాగించబడరాదు. అతి వ్యాప్తపు షిఫ్టుల నిషేధము.

(2) రాజ్యప్రభుత్వము లేక రాజ్యప్రభుత్వ నియంత్రణకులోబడి ఛీఫ్-ఇన్‌స్పెక్టరు, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా మరియు అందు నిర్దిష్టపరచ బడిన కారణములనుబట్టి, ఉపపరిచ్ఛేదము (1) నిబంధనల నుండి ఏదైన ఫ్యాక్టరీని

లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలను లేక ఒక ఫ్యాక్టరీలోని ఏదైన శాఖను లేక విభాగమును లేక అందలి ఏదైన వర్గపు లేక రకపు కార్మికులను, ఉపయుక్తమని భావించబడునట్టి షరతులపై మినహాయించవచ్చును.

ఓవరు టైముకు అదనపు వేతనములు.

59. (1) ఫ్యాక్టరీలో ఎవరేని కార్మికుడు ఏ దినమునన్నైనను తొమ్మిది గంటలకు మించి, లేక ఏ వారములోనైనను నలుబది ఎనిమిది గంటలకు మించి పనిచేసినయెడల, అదనముగా పనిచేసిన కాలమునకు అతనికి మామూలు వేతనపు రేటునకు రెట్టింపు రేటు చొప్పున వేతనము పొందుటకు అతనికి హక్కు ఉండును.

(2) ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము "మామూలు వేతనపు రేటు" అనగా కార్మికునికి ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కముతోసహా తత్సమయమున కార్మికుడు పొందుటకు హక్కుకలిగియున్న బత్తెములను కలుపుకొని మూలవేతనము అని అర్థము, ఈ పదపరిధియందు బోనసు మరియు అదనపు కాలపు (ఓవరుటైం) పనికి వేతనములు చేరియుండవు.

(3) ఏదేని ఫ్యాక్టరీలో ఎవరేని కార్మికులకు పీస్‌రేటు ప్రాతిపదికపై చెల్లింపబడుచున్నయెడల టైంరేటును, అదనపు కాలము పనిచేసిన క్యాలెండరు మాసమునకు అవ్యవహితపూర్వపు మాసములో అదే లేక అటువంటి పనిని వారు వాస్తవముగా చేసిన దినములలో వారి పూర్తికాలపు సంపాదనల దినసరి సగటుకు సమానమైనదిగా భావించవలెను; అట్టి టైంరేట్లను, అ కార్మికుల మామూలు వేతనపు రేట్లుగా భావించవలెను:

అయితే, అవ్యవహితపూర్వపు క్యాలెండరు మాసములో అదే లేక అటువంటి పనిచేయని కార్మికుని విషయములో, టైంరేటును, అదనపు కాలపు పనిచేసిన వారములో ఆ కార్మికుడు వాస్తవముగా పనిచేసిన దినములలో అతని సంపాదన యొక్క దినసరి సగటుకు సమానమైనదిగా భావించవలెను.

విశదీకరణ:- ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము కార్మికుడు వాస్తవముగా పనిచేసిన దినములలోని సంపాదనలను లెక్కకట్టుటలో, కార్మికునికి ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కముతోసహా తత్సమయమున కార్మికుడు పొందుటకు హక్కు కలిగియున్న బత్తెములను అందు చేర్చవలెను; కాని ఏ కాలావధి కొరకు సంపాదనలు లెక్కకట్టబడుచున్నవో ఆ కాలావధికి సంబంధించి చెల్లింపదగు ఏదేని బోనసుగాని, అదనపుకాలపు పనికైన వేతనములుగాని అందు చేర్చరాదు.

(4) కార్మికునికి ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కమును, ఒక ప్రామాణిక కుటుంబమునకు అనుమతించదగు ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల గరిష్ఠ పరిమాణము ప్రాతిపదికపై విహితపరచబడునట్టి మార్గ్గ తరచుగా లెక్కకట్టవలెను.

విశదీకరణ 1:- "ప్రామాణిక కుటుంబము" అనగా కార్మికుడు, అతని భార్య లేక కార్మికురాలు, ఆమె భర్త మరియు పదునాలుగు సంవత్సరములకన్న తక్కువ వయసుగల ఇద్దరు పిల్లలతో కూడియుండి మొత్తము మీద మూడు వయోజన వినియోగ యూనిట్లు కావలసిన కుటుంబము అని అర్థము;

విశదీకరణ 2:- "వయోజన వినియోగ యూనిటు" అనగా పదునాలుగు సంవత్సరములకుపైబడిన వయసుగల పురుషుని వినియోగ యూనిటు అని అర్థము; పదునాలుగు సంవత్సరములకు పైబడిన వయసుగల స్త్రీ మరియు పదునాలుగు సంవత్సరములలోపు వయసుగల బిడ్డ వినియోగ యూనిటును వరుసగా ఒక వయోజన యూనిటులో ·8 మరియు ·6 రేట్ల చొప్పున లెక్కకట్టవలెను·

(5) రాజ్యప్రభుత్వము-

(ఎ) కార్మికునికి ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కమును లెక్కగట్టు రీతిని;

(బి) ఈ పరిచ్ఛేదపు నిబంధనలు పాటించబడునట్లు చేయుటకై ఫ్యాక్టరీలో వ్రాసి ఉంచవలసిన రిజిస్టర్లను;

విహితపరచు నియమములను చేయవచ్చును·

60· విహితపరచబడునట్టి పరిస్థితులలో తప్ప, ఏ వయోజన కార్మికునిగాని ఏ ఫ్యాక్టరీలోను ఏ దినముననైనను - ఆ దినమున అతడు అదివరకే ఏదైనా ఇతర ఫ్యాక్టరీలో పనిచేయుచున్నయెడల పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు· రెండు ఉద్యోగములు చేయుటపై నిర్బంధన·

61· (1) ప్రతి ఫ్యాక్టరీలోను, ప్రతి దినమునకు వయోజన కార్మికులు పని చేయవలసియుండు కాలావధులను స్పష్టముగా తెలుపుచు వయోజనుల పని కాలావధుల నోటీసును, 108వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) నిబంధనల ననుసరించి ప్రదర్శించవలెను మరియు సరిగా కొనసాగించుచుండవలెను· వయోజనుల పని కాలావధుల నోటీసు·

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా కోరిన నోటీసులో చూపిన కాలావధులను, ఈ పరిచ్ఛేదములోని ఈ క్రింది నిబంధనల ననుసరించి ముందుగా నియతము చేయ వలెను; అవి ఆ కాలావధులలో పనిచేయుచున్న కార్మికులు 51, 52, 54, 55, 56 మరియు 58వ పరిచ్ఛేదముల నిబంధనలలో వేటినైనను ఉల్లంఘించి పనిచేయకుండు నట్లు ఉండవలెను·

(3) ఫ్యాక్టరీలో వయోజన కార్మికులందరు ఒకే కాలావధులలో పనిచేయ వలసియున్నయెడల, ఫ్యాక్టరీ మేనేజరు అట్టి కార్మికులకు ఆ కాలావధులను సాధారణముగా నియతము చేయవలెను·

(4) ఫ్యాక్టరీలో వయోజన కార్మికులందరు ఒకే కాలావధులలో పనిచేయ వలసిన అక్కరలేనపుడు, ఫ్యాక్టరీ మేనేజరు, ప్రతి బృందములోను కార్మికుల సంఖ్యను సూచించుచు వారి పని స్వభావమునుబట్టి వారిని బృందములుగా వర్గీకరించ వలెను·

(5) షిఫ్టుల పద్ధతిపై పనిచేయనక్కరలేని ప్రతి ఒక బృందమునకు, ఫ్యాక్టరీ మేనేజరు ఆ బృందము పనిచేయవలసియుండు కాలావధులను నియతము చేయవలెను·

(6) ఏదైన బృందము షిఫ్టుల పద్ధతిపై పనిచేయవలసియుండి ఆ జట్లు పూర్వనిర్ధారిత నియతకాలిక షిఫ్టుల మార్పిడికి లోబడియుండినవైనయెడల, ఫ్యాక్టరీ మేనేజరు, ఆ బృందములోని ప్రతియొక జట్టు పనిచేయవలసియుండు కాలావధులను నియతము చేయవలెను.

(7) ఏదైన బృందము షిఫ్టుల పద్ధతిపై పనిచేయవలసియుండి, ఆ జట్లు పూర్వనిర్ధారిత నియతకాలిక షిఫ్టుల మార్పిడికిలోబడి యుండెడివైనయెడల, ఫ్యాక్టరీ మేనేజరు షిఫ్టుల పథకము నొకదానిని తయారుచేయవలెను; ఆ పథకము క్రింద ఏ దినమునకైనను బృందములోని ఏదేని జట్టు ఏ కాలావధులలో పనిచేయ వలసియుండునో, దినములో ఏ సమయములోనైనను ఏ జట్టు పనిచేయుచుండునో తెలియునట్లు ఆ పథకము ఉండవలెను.

(8) రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1) ద్వారా కోరబడిన నోటీసు ప్రరూపములను దానిని కొనసాగించవలసిన రీతిని విహితపరచవచ్చును.

(9) ఈ చట్ట ప్రారంభము తరువాత పనిని ప్రారంభించు ఫ్యాక్టరీ విషయములో, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన నోటీసుయొక్క రెండు ప్రతులను ఫ్యాక్టరీ పని ప్రారంభమగు దినమునకు పూర్వమే ఇన్‌స్పెక్టరుకు పంపవలెను.

(10) ఏ ఫ్యాక్టరీలోనైనను పని పద్ధతిలో ప్రతిపాదించబడిన ఏదైన మార్పు వలన, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన నోటీసులో మార్పుచేయుట అవసరమగు నెడల, ఆ మార్పుచేయుటకు పూర్వమే ఇన్‌స్పెక్టరుకు రెండు ప్రతులలో అధిసూచించ వలెను, మరియు ఇన్‌స్పెక్టరు యొక్క పూర్వ మంజూరీతో తప్ప, క్రిందటి మార్పు నుండి ఒక వారము దినములు గడచునంతవరకు అట్టి మార్పు ఏదియు చేయరాదు.

వయోజన కార్మికుల రిజిస్టరు.

62. (1) ప్రతి ఫ్యాక్టరీ యొక్క మేనేజరు వయోజన కార్మికుల రిజిస్టరు నొకదానిని నిర్వహించవలెను; అన్ని పనివేళలలోను అన్ని సమయములందు, లేక ఫ్యాక్టరీలో ఏదేని పనిచేయబడుచున్నపుడు ఇన్‌స్పెక్టరుకు అది అందుబాటులో ఉండ వలెను; అందు ఈ క్రిందివి తెలియజేయవలెను:-

(ఎ) ఫ్యాక్టరీలో ఉన్న ప్రతి ఒక వయోజన కార్మికుని పేరు;

(బి) అతని పని స్వభావము;

(సి) అతడు చేర్చబడిన బృందము – ఏదేని ఉన్నచో;

(డి) అతని బృందము షిఫ్టులలో పనిచేయునదైనయెడల, అతడు కేటాయించ బడిన జట్టు;

(ఈ) విహితపరచబడునట్టి ఇతర వివరములు:

అయితే, ఫ్యాక్టరీలో పరిపాటి చర్యలో భాగముగా నిర్వహించబడెడి ఏదైన మస్టరుపట్టికలో లేక రిజిస్టరులో, ఫ్యాక్టరీలోని ఎవరైన లేక అందరి కార్మికుల విషయములో ఈ పరిచ్ఛేదము క్రింద కావలసిన వివరములు ఉన్నవని ఇన్‌స్పెక్టరు అభిప్రాయపడినచో, అతడు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, అట్టి మస్టరు

పట్టికను లేక రిజిస్టరును, తత్సమానమైనదిగా ఉన్నంతమేరకు, ఆ ఫ్యాక్టరీలోని వయోజన కార్మికుల రిజిస్టరు స్థానే నిర్వహించవలెనని మరియు అట్టి రిజిస్టరుగా భావించవలెనని ఆదేశించవచ్చును.

(1-ఎ) ఏ వయోజన కార్మికునిగాని, అతని పేరు మరియు ఇతర వివరములు వయోజన కార్మికుల రిజిస్టరులో నమోదు చేయబడి ఉన్ననేతప్ప, ఏ ఫ్యాక్టరీలోను పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు.

(2) రాజ్యప్రభుత్వము, వయోజన కార్మికుల రిజిస్టరు ప్రరూపమును, దానిని నిర్వహించవలసిన రీతిని, మరియు దానిని ఎంత కాలావధివరకు భద్రపరచవలసినదో విహితపరచవచ్చును.

63. ఏ వయోజన కార్మికునిగాని, ఫ్యాక్టరీలో ప్రదర్శించబడిన వయోజన కార్మికుల పని కాలావధుల నోటీసు మరియు ఫ్యాక్టరీ యొక్క వయోజన కార్మికుల రిజిస్టరులో అతని పేరుకెదురుగా ముందుగా చేయబడిన నమోదుల ప్రకారము కాకుండ ఇతర విధముగా, ఏ ఫ్యాక్టరీలోనైనను పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు. పనివేళలు, 61వ పరిచ్ఛేదము క్రింది నోటీసుకు 62వ పరిచ్ఛేదము క్రింది రిజిస్టరుకు అనుగుణముగా ఉండవలసియుండుట.

64. (1) రాజ్యప్రభుత్వము, ఏదేని ఫ్యాక్టరీలో పర్యవేక్షక, లేక నిర్వాహక పదవులందు ఉన్న లేక గోపనీయ పదవిలో నియోగించబడిన వ్యక్తులను నిర్దిష్టపరచు నియమములు చేయవచ్చును, లేక అట్టి నియమముల ద్వారా నిర్దిష్టపరచబడిన వ్యక్తికానట్టి ఏ వ్యక్తియైనను, అట్టి పదవిలో ఉన్నాడని లేక అట్లు నియోగింపబడియున్నాడని ఛీఫ్-ఇన్‌స్పెక్టరు అభిప్రాయపడినచో, అట్టి వ్యక్తిని, పర్యవేక్షక లేక నిర్వాహక పదవియందున్న లేక గోపనీయ పదవిలో నియోగింపబడిన వ్యక్తిగా ప్రఖ్యానించుటకు ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు అధికారమొసగుచు నియమములు చేయవచ్చును. 66వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (బి) యొక్క మరియు ఆ ఉపపరిచ్ఛేదమునకు గల వినాయింపు యొక్క నిబంధనలుకానట్టి ఈ అధ్యాయపు నిబంధనలు అట్లు నిర్వచించబడిన లేక ప్రఖ్యానించబడిన ఏ వ్యక్తికిని, వర్తించవు: మినహాయింపు నియమము చేయుటకు అధికారము.

అయితే, అట్లు నిర్వచింపబడిన, లేక ప్రఖ్యానించబడిన ఎవరేని వ్యక్తి యొక్క మామూలు వేతనపు రేటు ఆయా సమయములందు సవరించినట్లు, వేతనముల చెల్లింపు చట్టము, 1936 లోని 1వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6)లో నిర్దిష్టపరచిన వేతన పరిమితికి మించనియెడల, 59వ పరిచ్ఛేదము క్రింద అదనపు పని విషయములో అదనపు వేతనము పొందుటకు అతనికి హక్కు ఉండును. 1936 లోని 4.

(2) రాజ్యప్రభుత్వము ఫ్యాక్టరీలలోని వయోజన కార్మికుల విషయములో, విహితపరచబడునట్టి మేరకు మరియు అట్టి షరతులకులోబడి—

(ఎ) పరిచ్ఛేదములు 51, 52, 54, 55 మరియు 56ల నిబంధనల నుండి అత్యవసర మరమ్మత్తులు చేయుచున్న కార్మికులను;

(బి) పరిచ్ఛేదములు 51, 54, 55 మరియు 56ల నిబంధనల నుండి ఫ్యాక్టరీ సాధారణముగా పనిచేయుటకు నిబంధించబడిన పరిమితులను మించి ఆవశ్యకముగా జరుపవలసియున్న సన్నాహక లేక పూరక స్వభావపు పనిచేయుచున్న కార్మికులను;

(సి) పరిచ్ఛేదములు 51, 54, 55 మరియు 56ల నిబంధనల నుండి డ్యూటీపై ఉండి పనిచేయని విరామ సమయములు మామూలుగా 55వ పరిచ్ఛేదము ద్వారా లేక దాని క్రింద కోరిన విశ్రాంతి విరామములు కంటె హెచ్చుగా ఉండునంతగా అనివార్యమైన విడుపులు ఉండెడి పనిచేయుచున్న కార్మికులను;

(డి) పరిచ్ఛేదములు 51, 52, 54, 55 మరియు 56ల నిబంధనల నుండి, సాంకేతిక కారణములనుబట్టి, నిరంతరాయముగా సాగించవలసిన ఏదైన పనిచేయుచున్న కార్మికులను;

(ఈ) పరిచ్ఛేదములు 51వ మరియు 52ల నిబంధనల నుండి, ప్రతి దినము తయారుచేయవలసియుండు లేక సరఫరా చేయవలసియుండు అత్యంతావశ్యకమైన వస్తువులను తయారుచేయుచున్న లేక సరఫరా చేయుచున్న కార్మికులను;

(ఎఫ్) పరిచ్ఛేదములు 51, 52 మరియు 54ల నిబంధనల నుండి, నియతమైన ఋతువులలో తప్ప సాగించబడజాలని వినిర్మాణ ప్రక్రియలో పనిచేయుచున్న కార్మికులను;

(జి) పరిచ్ఛేదములు 52 మరియు 55ల నిబంధనల నుండి ప్రాకృతిక శక్తుల అనియమిత చర్యపై ఆధారపడిన సమయములలో తప్ప సాగించబడజాలని వినిర్మాణ ప్రక్రియలో పనిచేయుచున్న కార్మికులను;

(హెచ్) పరిచ్ఛేదములు 51 మరియు 52ల నిబంధనల నుండి, ఇంజను గదులు లేక బాయిలరు గృహాలలో పనిచేయుచున్న లేక పవరు-ప్లాంటు లేక ప్రసారణ మెషినరీవద్ద పనిచేయుటలో నియుక్తులై యున్న కార్మికులను;

(ఐ) పరిచ్ఛేదములు 51, 54 మరియు 56ల నిబంధనల నుండి, వార్తాపత్రికల ముద్రణ పనిచేయుచున్న వారైయుండి మెషినరీపాడైపోయి నందువలన పని నిలిచిపోయిన కార్మికులను;

<u>విశదీకరణ</u>:- ఈ ఖండములో "వార్తాపత్రికలు" అను పదబంధమునకు, ప్రెస్సు
1867 లోని 25వది. మరియు పుస్తకముల రిజిస్ట్రీకరణ చట్టము, 1867 లోని అర్థమే ఉండును.

(జె) పరిచ్ఛేదములు 51, 52, 54, 55 మరియు 56ల నిబంధనల నుండి, రైలు వాగన్లలో లేక లారీ లేక ట్రక్కులలో నింపు లేక వాటి నుండి ఖాళీచేయు పనిచేయుచున్న కార్మికులను;

(కె) పరిచ్ఛేదములు 51, 52, 54, 55 మరియు 56ల నిబంధనల నుండి, జాతీయ ప్రాముఖ్యముగల పనిగా రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచించిన ఏదేని పనిచేయుచున్న కార్మికులను;

మినహాయించుటకు నిబంధించుచూ నియమములను చేయవచ్చును.

(3) మినహాయింపు కొరకు నిబంధించుచు ఉపపరిచ్ఛేదము (2) క్రింద చేయబడిన నియమములలో, రాజ్యప్రభుత్వము విహితపరచునట్టి షరతులకులోబడి, 61వ పరిచ్ఛేదపు నిబంధనల నుండి రాజ్యప్రభుత్వము ఉపయుక్తమని భావించు పారిణామిక మినహాయింపు కొరకు కూడ నిబంధన చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద నియమములను చేయుటలో, రాజ్య ప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (ఎ) క్రింది మినహాయింపు విషయములో తప్ప, (అదనపు కాలము) ఓవరుటైంతో సహా ఈ క్రింది పని పరిమితులను మించరాదు:-

(i) ఏ దినమునన్నైనను మొత్తము పని గంటల సంఖ్య పదికి మించ రాదు;

(ii) విశ్రాంతి విరామములతోసహా, విస్తృతి, ఏ దినమునన్నైనను పన్నెండు గంటలకు మించరాదు;

అయితే, రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (డి)లో నిర్దేశించిన కార్మికుల యొక్క ఏదేని లేక అన్ని వర్గముల విషయములో, ఒక షిఫ్టు కార్మికుడు ఆ తరువాత షిఫ్టులో డ్యూటీకిరాని ఎవరేని కార్మికుని గైరు హాజరీలో ఆ షిఫ్టులో పూర్తిగాగాని, భాగత: గాని పనిచేయుటకు వీలుండునట్లు చేయుటకుగాను ఏ పరిస్థితులలో మరియు ఏ షరతులకులోబడి, ఖండము (i) మరియు ఖండము (ii) ద్వారా విధించిన నిర్బంధనలు వర్తింపవో విహితపరచుచు నియమములను చేయవచ్చును;

(iii) ఒక వారములో (అదనపు కాలము) ఓవరుటైంతో సహా, మొత్తము పనిగంటలు అరవైకి మించరాదు;

(iv) ఏ ఒక త్రైమాసిక కాలములోనైనను మొత్తము (అదనపు కాలపు) ఓవరుటైం పనిగంటలు యాభైకి మించరాదు.

<u>విశదీకరణ</u>:- "త్రైమాసిక కాలము" అనగా జనవరి 1న, ఏప్రిలు 1న, జూలై 1న, లేక అక్టోబరు 1న ప్రారంభమగు వరుసగా మూడు మాసముల కాలావధి అని అర్థము;

(5) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన నియమములు అయిదు సంవత్సరముల కన్న ఎక్కువ కాలముపాటు అమలులో ఉండవు.

65. (1) చేయుచున్న పని స్వభావము లేక ఇతర పరిస్థితుల కారణమున, ఏదైన ఫ్యాక్టరీలో లేక ఏదైన వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలో ఎవరైన వయోజన కార్మికుల పని కాలావధులను ముందుగా నియతము చేయవలెనని కోరుట యుక్తము కాదని రాజ్యప్రభుత్వము అభిప్రాయపడినయెడల, రాజ్యప్రభుత్వము, తాను సబబని భావించునట్టి అందలి కార్మికుల విషయములో, అట్టి మేరకు మరియు అట్టి రీతిలో మరియు పని కాలావధులపై నియంత్రణ ఉండునట్లు చేయుటకు ఉపయుక్తమని తాను భావించునట్టి షరతులకులోబడి, 61వ పరిచ్ఛేదపు నిబంధనలను వ్రాతమూలక మైన ఉత్తరువు ద్వారా సడలించవచ్చును లేక మార్చవచ్చును. మినహాయింపు ఉత్తరువులు చేయుటకు అధికారము.

(2) రాజ్యప్రభుత్వము, లేక రాజ్యప్రభుత్వపు నియంత్రణకులోబడి ఛీఫ్-ఇన్‌స్పెక్టరు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, తాను ఉపయుక్తమని భావించు నట్టి షరతులకులోబడి, ఏదైన ఫ్యాక్టరీలోని లేక ఏదేని సముదాయపు లేక వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలలోని ఎవరేని లేక అందలి వయోజన కార్మికులందరిని, ఆ ఫ్యాక్టరీ లేక ఫ్యాక్టరీలు అసాధారణ పని ఒత్తిడిని తట్టుకొనుటకు వీలుకలిగించుటకై మినహాయింపు అవసరమను ఆధారముపై, వాటిని 51, 52, 54 మరియు 56వ పరిచ్ఛేదముల నిబంధనలలో ఏవేని లేక అన్ని నిబంధనల నుండి మినహాయించ వచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఇచ్చిన ఏ మినహాయింపు అయినను, ఈ క్రింది షరతులకులోబడి ఉండును, అవేవనగా:-

(i) ఏ దినముననైనను మొత్తము పనిగంటలు పన్నెండుకు మించ రాదు;

(ii) విశ్రాంతి విరామములతోసహా విస్తృతి, ఏ ఒక దినముననైనను పదమూడు గంటలకు మించరాదు;

(iii) ఏ వారములోనైనను (అదనపు కాలము) ఓవరుటైంతో సహా, మొత్తము పనిగంటలు అరవైకి మించరాదు.

(iv) ఏ కార్మికునిగాని, ఎడతెగకుండ ఏడు దినములకు మించి (అదనపు కాలము) ఓవరుటైం పనిచేయనీయరాదు; ఏ త్రైమాసిక కాలములోనైనను మొత్తము (అదనపు కాలపు) ఓవరుటైం పని గంటలు డెబ్బది అయిదుకు మించరాదు.

<u>విశదీకరణ</u>:- ఈ ఉపపరిచ్ఛేదములో "త్రైమాసిక కాలము"నకు 64వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4)లో ఉన్న అర్థమే ఉండును.

స్త్రీలను నియోగించుటపై అదనపు నిర్బంధనలు.

66. (1) ఈ అధ్యాయపు నిబంధనలలో ఫ్యాక్టరీలలోని స్త్రీలకు వర్తింప చేయుటలో, ఈ క్రింది అదనపు నిర్బంధనలు కూడ ఉండును, అవేవనగా:-

(ఎ) ఏ స్త్రీ విషయములోను 54వ పరిచ్ఛేదపు నిబంధనల నుండి ఎట్టి మినహాయింపు ఈయరాదు;

(బి) ఏ ఫ్యాక్టరీలోనైనను ఉదయము 6 గంటలు మరియు సాయంత్రము 7 గంటల మధ్యన తప్ప ఏ స్త్రీని పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు:

అయితే రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఏదైన ఫ్యాక్టరీ లేక ఏదైన సముదాయపు లేక రకపు లేక వర్గపు ఫ్యాక్టరీల విషయములో, ఖండము (బి)లో పేర్కొనిన పరిమితులను మార్చవచ్చును. కాని, అట్టి ఏ మార్పు వలనగాని ఎవరేని స్త్రీని రాత్రి 10 గంటలు మరియు ఉదయము 5 గంటల మధ్యన నియోగించుటకు ప్రాధికారమొసగరాదు.

(సి) వారపు సెలవు దినము లేక ఏదైన ఇతర సెలవు దినము తరువాత తప్ప షిఫ్టుల మార్పిడి జరగరాదు.

(2) రాజ్యప్రభుత్వము, తాను విహితపరచునట్టి మేరకు మరియు అట్టి షరతులకులోబడి చేపల క్యూరింగు లేక చేపల క్యానింగు ఫ్యాక్టరీలలో పనిచేయుచున్న స్త్రీలను ఏదైన ముడి సరుకుకు చెరుపు కలుగుటను, లేక అది పాడగుటను నివారించుటకు ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన నిర్బంధనలలో నిర్దిష్టపరచిన వేళలుదాటి స్త్రీలను నియోగించుట ఆవశ్యకమైనయెడల సదరు నిర్బంధనల నుండి మినహాయించుటకు నిబంధన చేయుచు నియమములను చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద చేసిన నియమములు ఒక తడవకు మూడు సంవత్సరములకు మించి అమలులో ఉండరాదు.

## అధ్యాయము — 7

## చిన్నవారి నియోగము

67. ఏ ఫ్యాక్టరీలోనైనను పదునాల్గవ సంవత్సరము నిండని ఏ బాలునిగాని పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు. చిన్నవారి నియోగముపై నిషేధము.

68. పదునాలుగు సంవత్సరములు నిండిన బాలుడు లేక ఒక యువకుడు— పెద్దవారు కాని కార్మికులు టోకెను (టిక్కెను) ఉంచుకొనవలసి యుండుట.

(ఎ) 69వ పరిచ్ఛేదము క్రింద అతనికి సంబంధించి ఇచ్చిన యోగ్యతా ధ్రువపత్రము ఫ్యాక్టరీ మేనేజరు వద్ద ఉన్ననే తప్ప; మరియు

(బి) అట్టి బాలుడు లేక యువకుడు పనిచేయుచున్నపుడు అతని వద్ద అట్టి ధ్రువపత్రమును నిర్దేశించుచు ఒక టోకెను (టిక్కె) ఉన్ననే తప్ప;

అతనిని ఏ ఫ్యాక్టరీలోనైనను పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు.

69. (1) ఎవరేని చిన్నవాడు ఫ్యాక్టరీలో పనిచేయుటకు యోగ్యుడని ధ్రువీకరించబడినచో, అట్టి చిన్నవాడు ఫ్యాక్టరీలో నియోగించబడునని ఫ్యాక్టరీ మేనేజరు సంతకముచేసిన దస్తావేజును జతపరచి, అట్టి చిన్నవాడుగాని, అతని తల్లిదండ్రులుగాని, సంరక్షకుడుగాని దరఖాస్తుచేసిన మీదట, లేక ఎవరైన చిన్నవాడు పనిచేయగోరుచున్న ఫ్యాక్టరీ మేనేజరు దరఖాస్తుచేసిన మీదట, ధ్రువీకరించు సర్జను, అట్టి చిన్నవాడిని పరీక్షించి, ఫ్యాక్టరీలో పనిచేయుటకు అతని యోగ్యతను నిశ్చయించవలెను. యోగ్యతా ధ్రువపత్రములు.

(2) ధ్రువీకరించు సర్జను, పరీక్షించిన తరువాత, అట్టి చిన్నవానికి, విహిత ప్రరూపములో—

(ఎ) ఆ చిన్నవానికి పదునాల్గు సంవత్సరముల వయసు పూర్తి అయినదని, అతనికి విహితపరచబడిన శారీరక దారుఢ్యము సమకూరినదని అతడు అట్టి పనిచేయుటకు యోగ్యుడని తాను అభిప్రాయపడినచో ఫ్యాక్టరీలో అతడు బాలుడుగా పనిచేయుటకు యోగ్యతా ధ్రువపత్రమును;

(బి) ఆ చిన్నవానికి పదిహేను సంవత్సరముల వయసు పూర్తిఅయినదనియు ఫ్యాక్టరీలో పూర్తి దినము పనిచేయుటకు యోగ్యుడనియు తాను అభిప్రాయపడినచో, ఫ్యాక్టరీలో అతడు వయోజనుడుగా పనిచేయుటకు యోగ్యతా ధ్రువపత్రమును--

ఈయవచ్చును లేక నవీకరించవచ్చును:

అయితే ధ్రువీకరించు సర్జను, ఆ చిన్నవాడు ఎచ్చట పనిచేయదలచుచున్నాడో ఆ స్థలమును గూర్చియు అతడు నియోగించబడు వినిర్మాణ ప్రక్రియను గూర్చియు తనకు వ్యక్తిగతముగా తెలిసియున్ననే తప్ప, అట్టి స్థలమును అతడు పరీక్షించిననే గాని ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రము నొసగరాదు లేక నవీకరించరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఇచ్చిన లేక నవీకరించబడిన ధ్రువ పత్రము--

(ఎ) దాని తేదీ నుండి పన్నెండు మాసముల కాలావధికి మాత్రమే శాసన మాన్యత కలిగియుండును.

(బి) చిన్నవాడు ఏ పనిలో నియోగించబడునో ఆ పని స్వభావమును గూర్చిన షరతులకు లోబడియుండునదిగా లేక పన్నెండు మాసముల కాలావధి ముగియుటకుపూర్వమే ఆ చిన్నవాడిని తిరిగి పరీక్షించవలెనని కోరునదిగా ఉండవచ్చును.

(4) ధ్రువీకరించు సర్జను, ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఇచ్చిన లేక నవీకరించిన ఏదైన ధ్రువపత్రమును కలిగియున్న వ్యక్తి దానిలో పేర్కొనిన ఉద్యోగమును ఫ్యాక్టరీలో పనిచేయుటకు ఇక తగడని ధ్రువీకరించు సర్జను అభిప్రాయ పడినచో ఆ సర్జను ఆ ధ్రువపత్రమును ప్రతిసంహరించవచ్చును.

(5) ధ్రువీకరించు సర్జను, ధ్రువపత్రమును లేక కోరిన రకపు ధ్రువ పత్రమును ఇచ్చుటకు లేక నవీకరించుటకు నిరాకరించునెడల లేక ధ్రువపత్రమును ప్రతిసంహరించునెడల, అతడు, అట్లు చేయుటకుగల కారణములను తెలుపవలెనని ఆ ధ్రువపత్రము కొరకు లేక దాని నవీకరణకొరకు దరఖాస్తు చేయగలిగియుండెడి ఎవరైన వ్యక్తి కోరినచో అట్లు నిరాకరించుటకు గల కారణములను వ్రాతమూల కముగా తెలుపవలెను.

(6) ఎవరైన చిన్నవానికి సంబంధించి ఈ పరిచ్ఛేదము క్రింద ధ్రువ పత్రమును ఉపపరిచ్ఛేదము (3) లోని ఖండము (బి)లో నిర్దేశించిన షరతులకు లోబడి ఇచ్చినయెడల లేక నవీకరించినయెడల, ఆ చిన్నవానిని ఆ షరతుల ప్రకారము తప్ప పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు.

(7) ఈ పరిచ్ఛేదము క్రింద చెల్లింపవలసిన ఏదైన ఫీజును ఆక్రమణదారు చెల్లించవలెను; దానిని చిన్నవాని నుండి గాని, అతని తల్లిదండ్రుల నుండి గాని, సంరక్షకుని నుండి గాని వసూలు చేయరాదు.

70. (1) 69వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (బి) క్రింద వయోజనుడుగా ఫ్యాక్టరీలో పనిచేయుటకు యోగ్యతా ధ్రువపత్రము ఈయబడి యుండి, ఫ్యాక్టరీలో పని చేయుచున్నపుడు ఆ ధ్రువపత్రమును గూర్చి తెలుపు టోకనును తనవద్ద ఉంచుకొనియున్నట్టి యువకుడిని, 6వ మరియు 8వ అధ్యాయముల ప్రయోజనములన్నింటి కొరకు వయోజనుడుగా భావించవలెను: యువకునకు ఇవ్విన యోగ్యతా ధ్రువపత్రము యొక్క ప్రభావము.

(1-ఎ) పదునేడు సంవత్సరముల వయసు రాకున్నను, వయోజనుడుగా ఫ్యాక్టరీలో పనిచేయుటకు యోగ్యతా ధ్రువపత్రము ఈయబడిన ఏ యువతినిగాని, ఏ యువకుడినిగాని ఉదయము 6 గంటలు మరియు సాయంత్రము 7 గంటల మధ్య కాలంలో తప్ప, ఏ ఫ్యాక్టరీలోను పనిచేయుమని కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు:

అయితే రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఏదేని ఫ్యాక్టరీ, లేక ఏదేని సముదాయపు లేక వర్గపు లేక రకపు ఫ్యాక్టరీల విషయములో—

(i) ఈ ఉపపరిచ్ఛేదములో నిర్ధారించిన పరిమితులను మార్చవచ్చును, అయినప్పటికిని అట్టి పరిచ్ఛేదమేదియు ఏ యువతిన్నైనను రాత్రి 10 గంటలు మరియు ఉదయం 5 గంటల మధ్యకాలములో నియోగించుటకు ప్రాధికారమొసగరాదు.

(ii) జాతీయ హితము ఇమిడియున్న మిక్కిలి అత్యవసర పరిస్థితిలో ఈ ఉపపరిచ్ఛేదపు నిబంధనల నుండి మినహాయించవచ్చును.

(2) పైన చెప్పిన ఖండము (బి) క్రింద వయోజనుడుగా ఒక ఫ్యాక్టరీలో పనిచేయుటకు యోగ్యతాపత్రము ఈయబడని యువకుడిని, అతని వయస్సు ఏదైనప్పటికి, ఈ పరిచ్ఛేదపు ప్రయోజనములన్నింటి కొరకు బాలుడుగా భావించవలెను.

71. (1) ఏ ఫ్యాక్టరీలోనైనను ఏ బాలునిగాని— బాలల పని గంటలు.

(ఎ) ఏ దినమునన్నైనను నాలుగున్నర గంటలకు మించి;

(బి) రాత్రి సమయమున;

పనిచేయుటకు నియోగించరాదు లేక అనుమతించరాదు.

విశదీకరణ:— ఈ పరిచ్ఛేదము నిమిత్తము "రాత్రి" అనగా రాత్రి 10 గంటలు మరియు ఉదయము 6 గంటల మధ్యన ఉండు అంతరావధి చేరియుండు కనీసము పన్నెండు వరుస గంటల కాలావధి అని అర్థము.

(2) ఒక ఫ్యాక్టరీలో నియోగించబడిన బాలురందరు పనిచేయు కాలావధులు రెండు షిఫ్టులకు పరిమితమైయుండవలెను; అవి అతివ్యాప్తమైయుండరాదు, లేక ఒక్కొక్కటి అయిదు గంటలకు మించి విస్తృతముకారాదు; ప్రతి బాలుడిని ఒక జట్టులో మాత్రమే నియోగించవలెను; అట్టి జట్టును ఛీఫ్-ఇన్‌స్పెక్టరు యొక్క వ్రాతమూలకమైన పూర్వానుమతితో తప్ప, ముప్పది దినముల కాలావధిలో ఒకసారి కంటె ఎక్కువ తరచుగా మార్చరాదు.

(3) 52వ పరిచ్ఛేదపు నిబంధనలు బాల కార్మికులకు కూడా వర్తించును; ఏ బాలుని విషయములోను ఆ పరిచ్ఛేదపు నిబంధనల నుండి మినహాయింపు నొసగరాదు.

(4) ఏ బాలుణ్ణిగాని, ఏ ఫ్యాక్టరీలోను అతడు అదివరకే ఏదైన ఇతర ఫ్యాక్టరీలో పనిచేయుచున్న ఏ దినముననైనను పనిచేయుమని కోరరాదు లేక పని చేయుటకు అనుమతించరాదు.

(5) ఏ బాలికనుగాని, ఏ ఫ్యాక్టరీలోను, ఉదయము 8 గంటలు సాయంత్రము 7 గంటల మధ్యకాలములో తప్ప పనిచేయుమని కోరరాదు లేక పని చేయుటకు అనుమతించరాదు.

బాలుర పని కాలావధులను గూర్చి నోటీసు.

72. (1) బాలురను నియోగించిన ప్రతి ఫ్యాక్టరీలోను, ప్రతి దినమునకు బాలురను, ఏ కాలావధులలో పనిచేయవలెనని కోరవచ్చునో లేక పనిచేయుటకు అనుమతించవచ్చునో స్పష్టముగా తెలుపుచు బాలుర పని కాలవధుల నోటీసును 108వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనల ననుసరించి ప్రదర్శించవలెను మరియు సరిగా కొనసాగించుచుండవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా కోరిన నోటీసులో చూపిన కాలావధులను, వయోజన కార్మికులకొరకు 61వ పరిచ్ఛేదములో పొందుపరచిన పద్ధతి ననుసరించి ముందుగా నియతము చేయవలెను; అవి ఆ కాలావధులలో పనిచేయుచున్న బాలురు 71వ పరిచ్ఛేదపు నిబంధనలలో దేనినైనను ఉల్లంఘించి పనిచేయకుండునట్లు ఉండ వలెను.

(3) 61వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదములు (8), (9) మరియు (10)ల యొక్క నిబంధనలు ఈ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) ద్వారా కోరిన నోటీసుకు కూడ వర్తించును.

బాల కార్మికుల రిజిస్టరు.

73. (1) బాలురు నియోగించబడిన ప్రతి ఫ్యాక్టరీ యొక్క మేనేజరు, బాల కార్మికుల రిజిస్టరునొకదానిని నిర్వహించవలెను; అది, పనివేళలలో అన్ని సమయము లందు లేక ఫ్యాక్టరీలో ఏదేని పని జరుగుచున్నపుడు ఇన్‌స్పెక్టరుకు అందుబాటులో ఉండవలెను; అందు ఈ క్రిందివి తెలియజేయవలెను:-

(ఎ) ఫ్యాక్టరీలోని ప్రతి ఒక బాల కార్మికుని పేరు;

(బి) అతని పని స్వభావము;

(సి) అతడు చేర్చబడిన బృందము (గ్రూపు), ఏదేని ఉన్నచో;

(డి) అతని బృందము షిఫ్టులలో పనిచేయునదైనయెడల; అతనిని కేటాయించిన జట్టు; మరియు

(ఈ) 69వ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన అతని యోగ్యతా ధ్రువ పత్రము సంఖ్య.

(1ఎ) ఏ ఫ్యాక్టరీలోను ఏ బాల కార్మికునిగాని, బాల కార్మికుల రిజిస్టరులో అతని పేరు మరియు ఇతర వివరములు నమోదు చేయబడియున్ననే తప్ప, పనిచేయుమని కోరరాదు, లేక పనిచేయుటకు అనుమతించరాదు.

(2) రాజ్యప్రభుత్వము బాల కార్మికుల రిజిస్టరు ప్రరూపమును, దానిని నిర్వహించవలసిన రీతిని, మరియు దానిని భద్రపరచవలసిన కాలావధిని విహితపరచవచ్చును.

74. ఏ బాలునిగాని, ఫ్యాక్టరీలో ప్రదర్శింపబడిన బాల కార్మికుల పని కాలావధుల నోటీసు మరియు ఫ్యాక్టరీ యొక్క బాల కార్మికుల రిజిస్టరులో అతని పేరున కెదురుగా ముందుగా చేయబడిన నమోదు ప్రకారము కాకుండ ఇతర విధముగా ఏ ఫ్యాక్టరీలోనైనను నియోగించరాదు.

పనివేళలు, 72వ పరిచ్ఛేదము క్రింది నోటీసుకు, 73వ పరిచ్ఛేదము క్రింది రిజిస్టరుకు అనుగుణముగా ఉండవలసియుండుట.

75. ఇన్‌స్పెక్టరు–

వైద్య పరీక్ష చేయించుమని కోరుటకు అధికారము.

(ఎ) యోగ్యతా ధ్రువపత్రము లేకుండా ఫ్యాక్టరీలో పనిచేయుచున్న ఎవరైన వ్యక్తి చిన్నవాడని, లేక

(బి) యోగ్యతా ధ్రువపత్రము కలిగియుండి ఫ్యాక్టరీలో పనిచేయుచున్న చిన్నవాడు, దానిలో పేర్కొనిన ఉద్యోగము చేయుటకు ఇక తగడని–

అభిప్రాయపడినయెడల, అతడు సందర్భానుసారముగా, అట్టి వ్యక్తి లేక చిన్నవాడు ధ్రువీకరించు సర్జనుచే పరీక్షించబడవలెనని కోరుచు ఒక నోటీసును ఫ్యాక్టరీ మేనేజరుకు తామీలు చేయవచ్చును. అట్టి వ్యక్తి లేక చిన్నవాడిని, అట్లు పరీక్షచేసి, 69వ పరిచ్ఛేదము క్రింద యోగ్యతా ధ్రువపత్రము, లేక సందర్భానుసారముగా క్రొత్త యోగ్యతా ధ్రువపత్రము, ఈయబడునంతవరకు లేక ధ్రువీకరించు సర్జను అతనిని పరీక్షచేసి అతడు చిన్నవాడుకాడని ధ్రువీకరించునంతవరకు, ఏ ఫ్యాక్టరీలోను పనిచేయుటకు నియోగించరాదని లేక అనుమతించరాదని ఇన్‌స్పెక్టరు ఆదేశించుచో, అతనిని అట్లు నియోగించరాదు లేక అనుమతించరాదు.

76. రాజ్యప్రభుత్వము–

నియమములు చేయుటకు అధికారము.

(ఎ) 69వ పరిచ్ఛేదము క్రింద ఈయవలసిన యోగ్యతా ధ్రువపత్రముల ప్రరూపములను విహితపరచుచు, మూల ధ్రువపత్రములు పోయినయెడల, ద్వితీయక ప్రతులను (డూప్లికేట్లు) ఇచ్చుటకు నిబంధించుచు అట్టి ధ్రువపత్రములు, వాటి నవీకరణలు మరియు అట్టి డూప్లికేట్ల కొరకు వసూలు చేయవలసిన ఫీజులను నియతము చేయుచు,

(బి) ఫ్యాక్టరీలో పనిచేయుచున్న బాలురు మరియు యువకులకు ఉండవలసిన శారీరక దారుఢ్యములను విహితపరచుచు;

(సి) ఈ అధ్యాయము క్రింద ధ్రువీకరించు సర్జను యొక్క ప్రక్రియను క్రమబద్ధము చేయుచు;

(డి) ఫ్యాక్టరీలలో చిన్నవారి నియోగమునకు సంబంధించి ధ్రువీకరించు సర్జనులు నిర్వర్తించదగియుండు ఇతర కర్తవ్యములను నిర్దిష్టపరచుచు, అట్టి కర్తవ్యముల కొరకై విధించదగు ఫీజును, వాటిని చెల్లించవలసిన వ్యక్తులను నియతము చేయుచు;

నియమములను చేయవచ్చును.

కొన్ని ఇతర శాసనముల నిబంధనలకు అడ్డంకి కాకుండుట. 1938లోని 26వది.

77. ఈ అధ్యాయపు నిబంధనలు, బాలల నియోజన చట్టము, 1938 యొక్క నిబంధనలకు అదనముగా ఉండునేగాని, వాటిని న్యూనపరచునవిగా ఉండవు.

## అధ్యాయము - 8

## వేతనముతో వార్షిక సెలవు

అధ్యాయము యొక్క వర్తింపు.

78. (1) ఈ అధ్యాయపు నిబంధనలు, ఏదైన ఇతర శాసనము క్రింద గాని, ఏదైన అధినిర్ణయము, (సెటిల్మెంటుతోసహా) కరారు, లేక సేవా కాంట్రాక్టు యొక్క నిబంధనల క్రింద గాని కార్మికునికి ఉన్న ఏదైన హక్కుకు భంగము కలిగించునవిగా అమలుకారాదు:

అయితే, ఈ అధ్యాయములో నిబంధించబడిన దానికంటె ఎక్కువ కాలమునకు వేతనముతో వార్షిక సెలవుకై అట్టి అధినిర్ణయములో, (సెటిల్మెంటుతోసహా) కరారులో లేక సేవా కాంట్రాక్టులో నిబంధన చేయబడియున్నయెడల, ఆ కార్మికుడు హక్కుకలిగి ఉండు సెలవు కాలము అట్టి అధినిర్ణయము, కరారు లేక సేవా కాంట్రాక్టు ననుసరించి ఉండును; అయితే అట్టి అధినిర్ణయము, కరారు లేక సేవా కాంట్రాక్టులో నిబంధన చేయబడని విషయములకు సంబంధించి, లేక అందు తక్కువ అనుకూలమైన నిబంధనలు చేయబడిన విషయములకు సంబంధించి, 79 నుండి 82 వరకు గల నిబంధనలు వీలైనంతమేరకు వర్తించును.

(2) ప్రభుత్వ పాలన క్రిందగల ఏదేని రైల్వేయొక్క ఏదేని ఫ్యాక్టరీలోని కార్మికులైయుండి కేంద్ర ప్రభుత్వముచే ఆమోదించబడిన సెలవు నియమములు వర్తించువారికి ఈ అధ్యాయపు నిబంధనలు వర్తించవు.

వేతనముతో వార్షిక సెలవు.

79. (1) ఒక క్యాలెండరు సంవత్సరములో ఒక ఫ్యాక్టరీలో 240 దినములు లేక అంతకెక్కువ కాలావధిపాటు పనిచేసిన ప్రతి ఒక కార్మికునికి, ఆ తరువాత క్యాలెండరు సంవత్సరములో—

(i) వయోజనుడైనచో, గత క్యాలెండరు సంవత్సరములో అతడు పని చేసిన ప్రతి ఇరువది దినములకు ఒక దినము;

(ii) బాలుడు అయినచో, గత క్యాలెండరు సంవత్సరములో అతడు పనిచేసిన ప్రతి పదిహేను దినములకు ఒక దినము;

చొప్పున లెక్కకట్టబడినన్ని దినములకు వేతనముతోకూడిన సెలవు అనుమతించవలెను.

విశదీకరణ 1:- ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము-

(ఎ) కరారు లేక కాంట్రాక్టు ద్వారా గాని, స్థాయీ ఉత్తరువుల క్రింద అనుమతించదగినట్టుగాని ఏవైన పనిబందు (లేఆఫ్) దినములను;

(బి) స్త్రీ కార్మికురాలి విషయములో, పన్నెండు వారములకు మించకుండా ఎన్ని దినములకైనను ప్రసూతి సెలవును; మరియు

(సి) సెలవు తీసికొనిన సంవత్సరమునకు ముందు సంవత్సరములో ఆర్జించిన సెలవును;

240 దినములు లేక అంతకెక్కువ కాలావధిని లెక్కకట్టు నిమిత్తము, ఫ్యాక్టరీలో కార్మికుడు పనిచేసిన దినములుగా భావించవలెను, కాని ఈ దినములకు అతడు సెలవు ఆర్జించడు.

విశదీకరణ 2:- ఈ ఉపపరిచ్ఛేదము క్రింద అనుమతించదగిన సెలవు కాలావధి మధ్యనగాని, ప్రారంభమున లేక చివరగాని వచ్చు అన్ని సెలవు దినములను తీసివేసి అట్టి సెలవు అనుమతించవలెను.

(2) జనవరి ఒకటవ తేదీన కాకుండా అన్యథా సర్వీసు ప్రారంభమైన కార్మికుడు మిగిలిన క్యాలెండరు సంవత్సరములో మొత్తము దినములలో మూడింట రెండువంతుల వరకు పనిచేసినచో ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (i) లో లేక సందర్భానుసారముగ ఖండము (ii) లో పొందుపరచబడిన రేటుచొప్పున వేతనముతో సెలవు పొందుటకు అతనికి హక్కు ఉండును.

(3) ఎవరేని కార్మికుడు క్యాలెండరు సంవత్సరకాలములో సేవోన్ముక్తుడు గావింపబడినచో లేక బర్తరఫు చేయబడినచో తన ఉద్యోగమును వదలిపెట్టినచో లేక వయసుచెల్లి పదవీ విరమణ చేసినచో లేక సర్వీసులో ఉండగా మరణించినచో ఉప పరిచ్ఛేదము (1)లో లేక ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచిన మొత్తము కాలావధి పాటు అతడు పనిచేయకపోయినప్పటికిని అతని సేవోన్మోచన, బర్తరఫు, ఉద్యోగము వదలివేత, పదవీ విరమణ లేక మరణమునకు అవ్యవహితపూర్వము అతడు హక్కు కలిగియుండి ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన రేట్లచొప్పున లెక్కకట్టినన్ని సెలవులకు బదులుగా, వేతనము పొందుటకు అతనికి లేక సందర్భానుసారముగా అతని వారసునికి లేదా నామనిర్దేశితునికి హక్కు ఉండును. అట్టి చెల్లింపు—

(i) కార్మికుడు సేవోన్ముక్తుడు గావింపబడినయెడల, లేక బర్తరఫు చేయబడినయెడల, లేక ఉద్యోగము వదలిపెట్టినయెడల, అట్లు సేవోన్ముక్తుడు గావింపబడిన, బర్తరఫు చేయబడిన, లేక ఉద్యోగము వదలిపెట్టిన తేదీనుండి రెండవ పని దినము ముగియుటకు పూర్వము, మరియు

(ii) కార్మికుడు వయసుచెల్లి పదవీ విరమణ చేసినయెడల, లేక సర్వీసులో ఉండగా మరణించినయెడల అట్టి పదవీ విరమణ చేసిన లేక మరణించిన తేదీ నుండి రెండు మాసములు ముగియుటకు పూర్వము;

చేయబడవలెను.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద సెలవును లెక్కకట్టుటలో, అర్ధదినము లేక అంతకెక్కువ భిన్నాంకమును ఒక పూర్తి దినము సెలవుగా పరిగణించవలెను, మరియు అర్ధదినము కంటె తక్కువ భిన్నాంకమును వదలివేయవలెను.

(5) ఎవరేని కార్మికుడు, ఏదేని ఒక క్యాలెండరు సంవత్సరములో ఉప పరిచ్ఛేదము (1) లేక సందర్భానుసారముగా ఉపపరిచ్ఛేదము (2) క్రింద అతనికి అనుమతించిన సెలవును మొత్తము వాడుకొననిచో, అతడు వాడుకొనని ఏదైన సెలవును, ఆ తరువాతి క్యాలెండరు సంవత్సరములో అతనికి అనుమతించబడు సెలవుకు చేర్చవలెను:

అయితే ఆ తరువాత సంవత్సరమునకు ఉతారెక్కించదగు మొత్తము సెలవు దినములు వయోజనుని విషయములో ముప్పది దినములకు లేక బాలుని విషయములో నలుబది దినములకు మించరాదు:

అంతేకాక, వేతనముతో సెలవుకొరకు దరఖాస్తు చేసినను ఉపపరిచ్ఛేదములు (8) మరియు (9)లలో పొందుపరచబడిన ఏదైన పథకము ప్రకారము, లేక ఉపపరిచ్ఛేదము (10)ని ఉల్లంఘించుచు అట్టి సెలవు ఈయబడని కార్మికుడు, నిరాకరించబడిన సెలవు ఎట్టి పరిమితి లేకుండ ఉతారెక్కించబడుటకు హక్కు కలిగి యుండును.

(6) కార్మికుడు క్యాలెండరు సంవత్సరములో తనకు అనుమతించదగు సెలవు మొత్తమునుగాని, అందలి ఏదైన భాగమునుగాని వాడుకొనుటకు తనకు సెలవు ఎప్పటి నుండి అరంభము కావలెనని కోరుచున్నాడో ఆ తేదీకి పూర్వము పదిహేను దినములకు తక్కువ కాకుండ ఎప్పుడైనను ఫ్యాక్టరీ మేనేజరుకు వ్రాతపూర్వకముగా దరఖాస్తు చేయవచ్చును:

1947 లోని 14. అయితే కార్మికుడు పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 2వ పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎన్)లో నిర్వచించబడినట్లు ప్రజోపయోగ సర్వీసులో నియోగించబడియున్నచో, అతడు తనకు సెలవు ఎప్పటి నుండి కావలెనని కోరు చున్నాడో ఆ తేదీకి పూర్వము ముప్పది దినములకు తక్కువ కాకుండ దరఖాస్తు చేయవలెను:

అంతేకాక ఏ సంవత్సరములోనైనను మూడుసార్లకు మించి సెలవు వాడుకొనరాదు.

(7) ఒక కార్మికుడు అతనికి రావలసియున్న వేతనముతోకూడిన సెలవును జబ్బుపడిన కాలావధివరకు వాడుకొనగోరినచో, ఉపపరిచ్ఛేదము (6)లో నిర్దిష్టపరచ బడిన సమయములోపల సెలవుకొరకు దరఖాస్తు చేయనప్పటికిని అతనికి అట్టి సెలవు మంజూరు చేయవలెను; మరియు అట్టి సందర్భములో, 81వ పరిచ్ఛేదము క్రింద అనుమతించదగిన వేతనమును సెలవుకొరకు దరఖాస్తుచేసిన తేదీ నుండి పదిహేను దినములు దాటకుండ, లేక ప్రజోపయోగ సర్వీసు విషయములో ముప్పది దినములు దాటకుండ చెల్లించవలెను.

(8) నిరంతరాయముగా పనిసాగునట్లు చూచుటకు, ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక మేనేజరు, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన వర్క్సు కమిటీయొక్క, లేక ఏదైన ఇతర చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన అటువంటి కమిటీయొక్క సమ్మతితో, లేక ఫ్యాక్టరీలో అట్టి వర్క్సు కమిటీగాని అటువంటి కమిటీగాని లేనియెడల, విహితరీతిలో ఎంపిక చేసుకొనబడిన అందలి కార్మిక ప్రతినిధుల సమ్మతితో, ఈ పరిచ్ఛేదము క్రింద అనుమతించదగిన సెలవు మంజూరీని క్రమబద్ధము చేయుటకై వ్రాతమూలకమైన పథకము నొకదానిని ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు సమర్పించవచ్చును. 1947 లోని 14.

(9) ఉపపరిచ్ఛేదము (8) క్రింద సమర్పించిన పథకమును ఫ్యాక్టరీలో స్పష్టముగా కనుపించు అనువైన స్థానములలో ప్రదర్శించవలెను మరియు అది అమలులోనికి వచ్చిన తేదీ నుండి పన్నెండు మాసముల కాలావధిపాటు అమలులో ఉండును, మరియు అటుతరువాత వర్క్సు కమిటీయొక్క లేక అటువంటి కమిటీ యొక్క సమ్మతితో, లేక సందర్భానుసారముగా, ఉపపరిచ్ఛేదము (8)లో నిర్దిష్టపరచబడినట్లు కార్మిక ప్రతినిధుల సమ్మతితో మేనేజరు దానిని మార్పుతోగాని, మార్పులేకుండగాని ఒక తడవకు పన్నెండు మాసముల అదనపు కాలావధిపాటు నవీకరించవచ్చును, దానిని నవీకరించుటకు పూర్వము ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు దాని నవీకరణను గూర్చి తెలియజేయవలెను.

(10) ఉపపరిచ్ఛేదము (6) యొక్క నిబంధనలను ఉల్లంఘించని సెలవు దరఖాస్తును ఉపపరిచ్ఛేదము (8) మరియు (9) క్రింద తత్సమయమున అమలులో నున్న పథకము ప్రకారము తిరస్కరించిననే తప్ప – తిరస్కరించరాదు.

(11) ఉపపరిచ్ఛేదము (1) లేక సందర్భానుసారముగా ఉపపరిచ్ఛేదము (2) క్రింద సెలవు పొందుటకు హక్కుకలిగియున్న కార్మికుని నియోగమును, అతడు హక్కు కలిగియున్న మొత్తము సెలవును అతడు వాడుకొనుటకు పూర్వమే, ఆక్రమణదారు సమాప్తము చేసినచో లేక అట్టి సెలవుకొరకు దరఖాస్తు చేసియుండి మంజూరు చేయబడకయే, ఆ సెలవు వాడుకొనుటకు పూర్వమే కార్మికుడు తన ఉద్యోగమును వదలివేసినచో, వాడుకొనని సెలవుకు సంబంధించి 80వ పరిచ్ఛేదము క్రింద చెల్లించవలసిన మొత్తమును ఫ్యాక్టరీ ఆక్రమణదారు అతనికి చెల్లించవలెను; కార్మికుని నియోగము ఆక్రమణదారుచే సమాప్తము చేయబడినపుడు, అట్టి సమాప్తము తరువాత రెండవ పనిదినము ముగియుటకు పూర్వము, మరియు కార్మికుడు తన ఉద్యోగమును వదలివేసినపుడు మరుసటి చెల్లింపు దినమున లేక అంతకుపూర్వము అట్టి చెల్లింపు చేయవలెను.

(12) సేవోన్మోచనకు లేక బర్తరఫుకు పూర్వము ఈయవలసిన ఏదైన నోటీసు కాలావధిని లెక్కకట్టుటలో కార్మికుని యొక్క వాడుకొనని సెలవును పరిగణన లోనికి తీసికొనరాదు.

80. (1) కార్మికునికి 78వ లేక సందర్భానుసారముగ 79వ పరిచ్ఛేదము క్రింద అనుమతించిన సెలవు విషయములో, ఏదైన (అదనపు కాల) ఓవరుటైం వేతనము మరియు బోనసును మినహాయించి, అయితే కరువు బత్యమును మరియు కార్మికునకు ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కమును కలుపుకొని, అతని

సెలవు కాలావధిలో, వేతనము.

సెలవుకు అవ్యవహితపూర్వపు మాసములో అతడు వాస్తవముగా పనిచేసిన దినములకు అతని మొత్తము పూర్తి-కాలిక సంపాదనల దినసరి సగటుకు సమానమైన రేటు చొప్పున వేతనము పొందుటకు అతనికి హక్కు ఉండును:

అయితే, ఎవరేని కార్మికుడు అతని సెలవుకు అవ్యవహితపూర్వపు క్యాలెండరు మాసములో ఏ దినముననైనను పనిచేయనియెడల, ఏదేని (అదనపు కాల) ఓవరుటైం వేతనము మరియు బోనసు మినహాయించి, అయితే కరువు బత్తెమును మరియు కార్మికులకు ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కమును కలుపుకొని, అతడు వాస్తవముగా పనిచేసిన, అతని సెలవుకు అవ్యవహితపూర్వపు కడపటి క్యాలెండరు మాసములో అతడు వాస్తవముగా పనిచేసిన దినములకు అతని మొత్తము పూర్తికాలిక సంపాదనల దినసరి సగటుకు సమానమైన రేటు చొప్పున అతనికి చెల్లించవలెను.

(2) కార్మికునికి ఆహారధాన్యముల మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కమును, ఒక ప్రామాణిక కుటుంబమునకు అనుమతించదగు ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల గరిష్ఠ పరిమాణము ప్రాతిపదికపై విహితపరచబడునన్నిమార్లు తరచుగా లెక్కకట్టవలెను.

విశదీకరణ 1:- "ప్రామాణిక కుటుంబము" అనగా కార్మికుడు, అతని భార్య లేక కార్మికురాలు, ఆమె భర్త మరియు పదునాలుగు సంవత్సరములకన్న తక్కువ వయసుగల ఇద్దరు పిల్లలతో కూడియుండి మొత్తము మీద మూడు వయోజన వినియోగ యూనిట్లు కావలసిన కుటుంబము అని అర్థము.

విశదీకరణ 2:- "వయోజన వినియోగ యూనిటు" అనగా పదునాలుగు సంవత్సరములకన్న ఎక్కువ వయసుగల పురుషుని వినియోగ యూనిటు అని అర్థము; పదునాలుగు సంవత్సరములకన్న ఎక్కువ వయసుగల స్త్రీ మరియు పదునాలుగు సంవత్సరములలోపు వయసుగల బిడ్డ వినియోగ యూనిటును వరుసగా ఒక వయోజన యూనిటులో ·8 మరియు ·6 రేట్ల చొప్పున లెక్కకట్టవలెను.

(3) రాజ్యప్రభుత్వము-

(ఎ) కార్మికునికి ఆహారధాన్యములు మరియు ఇతర వస్తువుల రాయితీ విక్రయము ద్వారా ప్రాప్తించు అనుకూల్యమునకు సమానమైన రొక్కమును లెక్కగట్టు రీతిని;

(బి) ఈ పరిచ్ఛేదపు నిబంధనలు పాటించబడునట్లు చేయుట కొరకు ఫ్యాక్టరీలో ఉంచవలసిన రిజిష్టర్లను;

విహితపరచుచు నియమములను చేయవచ్చును.

కొన్ని సందర్భములలో ముందుగా చెల్లింపు.

81. వయోజనుడి విషయములో నాలుగు దినములకు తక్కువకాకుండ, బాలుని విషయములో అయిదు దినములకు తక్కువ కాకుండ సెలవు అనుమతించబడిన కార్మికునకు, అనుమతించబడిన సెలవు కాలావధికి రావలసిన వేతనమును అతని సెలవు ప్రారంభమగుటకు పూర్వము చెల్లించవలెను.

82. ఈ అధ్యాయము క్రింద ఒక నియామకుడు చెల్లించవలసియుండి అతడు చెల్లించని ఏదేని పైకము, వేతనముల చెల్లింపు చట్టము, 1936 లోని నిబంధనల క్రింద ఆలస్యము చేసిన వేతనమువలె వసూలు చేయదగియుండును. చెల్లించబడని వేతనమును వసూలుచేయు పద్ధతి. 1936 లోని 4.

83. విహితపరచబడునట్టి వివరములను కలిగియున్న రిజిస్టరులను ఉంచవలెనని ఫ్యాక్టరీల మేనేజరులను ఆదేశించుమ మరియు ఆ రిజిస్టర్లను ఇన్‌స్పెక్టర్ల పరీక్షకు అందుబాటులో నుంచవలెనని కోరుచు రాజ్యప్రభుత్వము నియమము చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

84. ఏదేని ఫ్యాక్టరీలోని కార్మికులకు వర్తించు సెలవు నియమములలో నిబంధించబడిన లాభములు, తన అభిప్రాయములో ఈ అధ్యాయములో నిబంధించబడిన వాటి కంటె తక్కువ అనుకూలముగాలేవని రాజ్యప్రభుత్వమునకు రూఢియైన యెడల, ఆ ప్రభుత్వము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, అందు నిర్దిష్టపరచబడునట్టి షరతులకులోబడి ఈ అధ్యాయపు నిబంధనలన్నింటి నుండియైనను, వాటిలో దేనినుండియైనను ఆ ఫ్యాక్టరీని మినహాయించవచ్చును. ఫ్యాక్టరీలను మినహాయించుటకు అధికారము.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఏవేని సెలవు నియమములలో నిబంధించబడిన లాభములు, ఈ అధ్యాయములో నిబంధన చేయబడిన వాటికంటె తక్కువ అనుకూలముగా ఉన్నవా లేవా అనునది నిశ్చయించుటలో, మొత్తము లాభములను పరిగణనలోనికి తీసికొనవలెను.

## <u>అధ్యాయము - 9</u>

## <u>ప్రత్యేక నిబంధనలు</u>

85. (1) రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, శక్తి సహాయముతో గాని, ఆ శక్తి సహాయము లేకుండగాని వినిర్మాణ ప్రక్రియ సాగించబడుచున్న, లేక మామూలుగా అట్లు సాగించబడుచుండు ఏదేని స్థలమునకు ఈ చట్టపు నిబంధనలన్నింటిని గాని వాటిలో వేటినైనను గాని— కొన్ని ఆవరణలకు ఈ చట్టమును వర్తింపచేయుటకు అధికారము.

(i) అందు నియోగించబడిన వ్యక్తుల సంఖ్య, శక్తి సహాయముతో పనిచేయుచున్నచో పదికి తక్కువగాను, మరియు ఆ శక్తి సహాయము లేకుండా పనిచేయుచున్నచో ఇరువదికి తక్కువగాను ఉన్నప్పటికిని; లేక

(ii) దానిలో పనిచేయుచున్న వ్యక్తులు దాని సొంతదారుచే నియోగించబడక, అట్టి సొంతదారు యొక్క అనుమతితో లేక అతనితో చేసికొనిన కరారు క్రింద పనిచేయుచున్నప్పటికిని వర్తించునని ప్రఖ్యానించవచ్చును:

అయితే ఆ వినిర్మాణ ప్రక్రియ సొంతదారు తన కుటుంబము యొక్క సహాయముతో మాత్రమే సాగించబడుచున్నదైయుండరాదు.

(2) ఏదేని స్థలము అట్లు ప్రఖ్యానించబడిన తరువాత, దానిని ఈ చట్టము నిమిత్తము ఫ్యాక్టరీగా భావించవలెను; సొంతదారును ఆక్రమణదారుగాను, అందు పనిచేయుచున్న ఏ వ్యక్తినైనను కార్మికునిగాను భావించవలెను.

విశదీకరణ:– ఈ పరిచ్ఛేదము నిమిత్తము "సొంతదారు" అను పదపరిధిలో ఆవరణల యొక్క లీజుదారు లేక స్వాధీనము కలిగియున్న తాకట్టుదారు చేరి యుండును.

పబ్లికు సంస్థలను మినహాయించుటకు అధికారము.

86. రాజ్య ప్రభుత్వము, తాను ఆవశ్యకమని భావించు షరతులకు లోబడి, విద్య, శిక్షణా పరిశోధన లేక సంస్కరణ ప్రయోజనములకై నిర్వహించబడుచున్న పబ్లికు సంస్థకు అనుబద్ధమైయుండి, వినిర్మాణ ప్రక్రియ సాగించబడుచున్న ఏదైన కర్మాగారమును లేక పని స్థలమును, ఈ చట్టపు నిబంధనలన్నింటి నుండి గాని, వాటిలో దేని నుండియైనను మినహాయించవచ్చును:

అయితే సంస్థలో నియోజితులైయున్న, లేక హాజరగుచున్న లేక సంస్థలో ఉంటున్న వ్యక్తుల ఉద్యోగపు వేళలు, భోజన విరామములు మరియు సెలవు దినములను క్రమబద్ధము చేయుటకై ఒక పథకమును సంస్థ యొక్క నియంత్రణను కలిగి యున్న వ్యక్తులు రాజ్య ప్రభుత్వ ఆమోదమునకై సమర్పించియుండి, రాజ్య ప్రభుత్వము ఆ పథకపు నిబంధనలు ఈ చట్టములోని తత్సమానమైన నిబంధనల కంటె తక్కువ అనుకూలముగా లేవని అభిప్రాయపడిననే తప్ప, పనివేళలు; సెలవు దినములకు సంబంధించిన నిబంధనల నుండి ఎట్టి మినహాయింపును ఒసగరాదు.

అపాయకరమైన కార్యవర్తనలు.

87. ఏదేని ఫ్యాక్టరీలో సాగింపబడుచున్న ఏదైన వినిర్మాణ ప్రక్రియ లేక కార్యవర్తన మూలముగా, అందు నియోగించబడిన వ్యక్తులకెవరికైనను శారీరకమైన క్షతికి, విషప్రయోగమునకు లేక రుగ్మతకు గురిచేయగల తీవ్రమైన ముప్పుకలదని రాజ్య ప్రభుత్వము అభిప్రాయపడినయెడల,–

(ఎ) ఆ వినిర్మాణ ప్రక్రియను లేక కార్యవర్తనను నిర్దిష్టపరచుచు మరియు దానిని అపాయకరమైనదిగా ప్రఖ్యానించుచు;

(బి) ఆ కార్యవర్తనలో స్త్రీలను, యువకులను లేక బాలురను నియోగించుటను నిషేధించుచూ, లేక పరిమితపరచుచూ;

(సి) ఆ కార్యవర్తనలో నియోగించబడిన, లేక నియోగించబడకోరుచున్న వ్యక్తుల నియతకాలిక వైద్య పరీక్షకై నిబంధించుచు, మరియు అట్టి నియోగము నకు యోగ్యులని ధ్రువీకరించబడని వ్యక్తుల నియోగమును నిషేధించుచు, అట్టి వైద్య పరీక్షకగు ఫీజు ఫ్యాక్టరీ ఆక్రమణదారు చెల్లించవలెనని కోరుచు;

(డి) ఆ కార్యవర్తనలో లేక అది సాగించబడుచున్న స్థలములకు సమీప ములో నియోగించబడిన వ్యక్తులందరి రక్షణకై నిబంధించుచు;

(ఈ) ఆ కార్యవర్తనకు సంబంధించి ఏదైన నిర్దిష్ట సామగ్రిని లేక ప్రక్రి యలను ప్రయోగించుటకు నిషేధించుచు, పరిమితము చేయుచు లేక నియంత్రించుచు;

(ఎఫ్) ఆ వినిర్మాణ ప్రక్రియ లేక కార్యవర్తన అపాయకరమైన స్వభా వము కలదను విషయము దృష్టియందుంచుకొని అదనపు సంక్షేమ సదుపాయము లను, పారిశుధ్య సౌకర్యములను సమకూర్చవలెనని రక్షక సరంజామా, దుస్తులు సరఫరా చేయవలెనని కోరుచు వాటి ప్రమాణములను విహితపరచుచు;

రాజ్య ప్రభుత్వము, ఆ వినిర్మాణ ప్రక్రియ లేక కార్యవర్తన సాగించ బడుచున్న ఏదేని ఫ్యాక్టరీకి లేక ఏదేని వర్గపు లేక రకపు ఫ్యాక్టరీలకు వర్తించదగు నియమములను చేయవచ్చును.

87-ఎ. (1) ఏదేని ఫ్యాక్టరీలో లేక అందలి భాగములో పరిస్థితులు, అందు నియోగించబడిన వ్యక్తులకు లేక దాని సమీపములో జనసామాన్యమునకు క్షతి రూపమున గాని, మృత్యురూపమున గాని తీవ్ర సంకటము కలిగించగలవిగా అందలి పరిస్థితులు ఉన్నవని ఇన్‌స్పెక్టరుకు తోచినయెడల, అతడు, ఆ ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారుకు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఏ విషయములలో ఆ ఫ్యాక్టరీని లేక అందలి భాగమును అట్టి తీవ్ర సంకటము కలిగించునదిగా భావించు చున్నాడో ఆ విషయములను తెలియజేసి, ఆ సంకటమును తొలగించు వరకు కనీస పనులను నిర్వహించుటకు అవసరమైన కనీస సంఖ్యలో వ్యక్తులకు మినహా, ఆ ఫ్యాక్టరీలో లేక అందలి భాగములో ఏ వ్యక్తిని గాని నియోగించకూడదని అట్టి ఆక్రమణదారును నిషేధించవచ్చును.

నియోగించుటను, తీవ్ర సంకటకర మైనదను కారణమునుబట్టి నిషేధించుటకు అధికారము.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఇన్‌స్పెక్టరు జారీచేసిన ఏదైన ఉత్తరువు, తరువాతి ఉత్తరువు ద్వారా ఛీఫ్-ఇన్‌స్పెక్టరు పోదించేసంతవరకు, మూడు దినముల పాటు అమలు కలిగియుండును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఇన్‌స్పెక్టరు లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఛీఫ్-ఇన్‌స్పెక్టరు ఇచ్చిన ఉత్తరువు వలన వ్యధితుడైన ఏ వ్యక్తిమైనను, ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేసుకొను హక్కు ఉండును.

(4) ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీ అయిన ఉత్తరువు వలన తన ఉద్యోగమునకు భంగము కలిగిన ఏ వ్యక్తియైనను వేతనములను మరియు ఇతర ఫాయిదాలను పొందుటకు హక్కు కలిగియుండును; సాధ్యమైనపుడెల్లను విహిత రీతిగాను అతనికి ప్రత్యామ్నాయ ఉద్యోగము ఇచ్చుట ఆక్రమణదారు యొక్క కర్తవ్యమైయుండును.

(5) ఉపపరిచ్ఛేదము (4) లోని నిబంధనలు, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద పక్షకారులకు గల హక్కులకు భంగము కలిగించవు.

1947 లోని 14.

88. (1) ఏదైన ఫ్యాక్టరీలో దుర్ఘటన సంభవించి మరణము కలిగినయెడల, లేక ఎవరేని వ్యక్తికి తద్వారా శారీరక క్షతికలిగి అతడు ఆ దుర్ఘటనకు అవ్యవహితా నంతరము నలుబది ఎనిమిది గంటలు లేక అంతకుమించిన కాలావధిపాటు పనిచేయ లేకుండినయెడల, లేక అట్టి క్షతి ఈ విషయమున విహితపరచబడునట్టి స్వభావము గల దైనయెడల, ఆ ఫ్యాక్టరీ మేనేజరు, దాని నోటీసును, విహితపరచబడునట్టి ప్రాధికారులకు, అట్టి ప్రరూపములోను అట్టి గడువులోపల పంపవలెను.

కొన్ని దుర్ఘటన లను గూర్చిన నోటీసు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఈయబడిన నోటీసు, మరణము కలి గించిన దుర్ఘటనకు సంబంధించినదైనయెడల, ఆ నోటీసు ఎవరికి పంపబడినదో ఆ ప్రాధికారి, ఆ నోటీసు అందిన తేదీ నుండి ఒక మాసములోపల ఆ దుర్ఘటనను గూర్చి పరిశీలన జరుపవలెను, లేదా ఆ ప్రాధికారి ఇన్‌స్పెక్టరు కానిచో సదరు గడువు లోపల ఇన్‌స్పెక్టరుచే పరిశీలన జరిపించవలెను.

88-ఎ. ఏదేని ఫ్యాక్టరీలో ఏదైన శారీరక క్షతి లేక అశక్తతను కలిగించున దైనను, కాకున్నను విహితపరచబడునట్టి స్వభావముగల అపాయకరమైన సంఘటన ఏదైనను సంభవించినయెడల, ఆ ఫ్యాక్టరీ మేనేజరు దాని నోటీసును విహితపరచ బడునట్టి ప్రాధికారులకు, అట్టి ప్రరూపములోను అట్టి గడువులోపలను పంపవలెను.

కొన్ని అపాయకర సంఘటనలను గూర్చి నోటీసు.

కొన్ని వ్యాధులను గూర్చి నోటీసు.

89. (1) ఒక ఫ్యాక్టరీలోని ఎవరైన కార్మికునికి మూడవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఏదైన వ్యాధిసోకినయెడల, ఫ్యాక్టరీ మేనేజరు దాని నోటీసును, విహితపరచబడునట్టి ప్రాధికారులకు, అట్టి ప్రరూపములోను అట్టి గడువులోపలను పంపవలెను.

(2) ఎవరైన వైద్యవృత్తిదారు, ఏదేని ఫ్యాక్టరీలో నియోగించబడియున్న లేక యుండిన వ్యక్తికి చికిత్స చేసినచో మరియు ఆ వ్యక్తి మూడవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఏదైన వ్యాధితో బాధపడుచున్నచో, లేక బాధపడుచున్నాడని విశ్వసించినచో, ఆ వైద్య వృత్తిదారు--

(ఎ) రోగియొక్క పేరును మరియు పూర్తి తపాల చిరునామాను,

(బి) రోగి బాధపడుచున్నట్లు తాను విశ్వసించిన వ్యాధిని; మరియు

(సి) రోగి నియోగించబడియున్న లేక కడపట నియోగించబడియుండిన ఫ్యాక్టరీ పేరు, చిరునామాను--

తెలుపుచు, ఆలస్యము చేయకుండా ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు వ్రాతమూలకమైన రిపోర్టును పంపవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింది రిపోర్టు ఆ వ్యక్తి మూడవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన వ్యాధితో బాధపడుచున్నాడని, ధ్రువీకరించు సర్జను సర్టిఫికెటుచే గాని అన్యథా గాని ఛీఫ్-ఇన్‌స్పెక్టరుకు రూఢియగునట్లు దృఢపరచబడినయెడల, అతడు ఆ వైద్య వృత్తిదారుకు విహితపరచబడునట్టి ఫీజును చెల్లించవలెను; అట్లు చెల్లించబడిన ఫీజు, ఆ వ్యక్తికి ఏ ఫ్యాక్టరీలో ఆ వ్యాధిసోకినదో ఆ ఫ్యాక్టరీ ఆక్రమణదారు నుండి భూమిశిస్తు బకాయివలె వసూలు చేయదగినదైయుండును.

(4) ఎవరైన వైద్య వృత్తిదారు ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలను పాటించకుండినచో, అతడు ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగియుండును.

(5) కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, మూడవ అనుసూచిలో చేర్పులు లేక మార్పులు చేయవచ్చును; అట్టి ఏదేని చేర్పుగాని, మార్పుగాని ఈ చట్టము ద్వారా చేయబడియుండిన ఎట్లో అట్లే అమలుకలిగి యుండును.

దుర్ఘటన సంభవించిన లేక వ్యాధి సోకిన సందర్భములలో, పరిశీలనకై ఆదేశించుటకు అధికారము.

90. (1) రాజ్య ప్రభుత్వము, ఏదేని ఫ్యాక్టరీలో సంభవించిన ఏదైన దుర్ఘటనకుగల కారణములను గురించి, లేక ఏదేని ఫ్యాక్టరీలో మూడవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఏదైన వ్యాధిసోకినయెడల లేక సోకినట్లు అనుమానించినయెడల, దానిని గురించి పరిశీలన జరుపుటకై ఒక సమర్థుడైన వ్యక్తిని నియమించుట ఉపయుక్తమని భావించినచో అట్లు అట్టి వ్యక్తిని నియమించవచ్చును; అట్టి పరిశీలనలో అసెసర్లుగా వ్యవహరించుటకు శాసన లేక ప్రత్యేక పరిజ్ఞానము గల వ్యక్తులను కూడ ఒకరిని గాని, ఒకరి కంటె ఎక్కువ మందిని గాని నియమించవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద పరిశీలన జరుపుటకై నియమించబడిన వ్యక్తికి, సాక్షులు హాజరగునట్లు చేయుటకు దస్తావేజులు మరియు భౌతిక వస్తువులు

దాఖలు చేయబడునట్లు చేయుటకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ఒక సివిలు న్యాయస్థానమునకు గల అధికారములన్నియు ఉండును; అతడు ఆ పరిశీలన జరుపు నిమిత్తము అవసరమైనంతమేరకు ఈ చట్టము క్రింద ఇన్‌స్పెక్టరుకు గల అధికారములలో దేనినైనను కూడ వినియోగించవచ్చును; పరిశీలన జరుపుచున్న వ్యక్తి ఏదైన సమాచారమును అందజేయవలెనని కోరబడిన ప్రతి వ్యక్తి భారత శిక్షా స్మృతి యొక్క 176వ పరిచ్ఛేదపు అర్థములో ఆ సమాచారమును అందజేయుటకు శాసనరీత్యా బద్ధుడై ఉన్నట్లు భావించవలెను. 1908 లోని 5. 1860 లోని 45.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద పరిశీలన జరుపుచున్న వ్యక్తి, ఆ దుర్ఘటన కారణములను లేక సందర్భానుసారముగా ఆ వ్యాధి కారణములను, మరియు తత్సంబంధమైన ఏవైన పరిస్థితులను తెలుపుచు తాను గాని, అసెసర్లలో ఎవరైన గాని వెలిబుచ్చుట సబబని భావించిన ఏవైన అభిప్రాయములను కూడ చేర్చి ఒక రిపోర్టును రాజ్య ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(4) రాజ్య ప్రభుత్వము, తాము సబబని భావించినచో, ఈ పరిచ్ఛేదము క్రింద సమర్పింపబడిన ఏదైన రిపోర్టును లేక దాని నుండి తీసికొనబడిన ఏవైన ఉద్ధరణలను ప్రచురింపజేయవచ్చును.

(5) రాజ్య ప్రభుత్వము, ఈ పరిచ్ఛేదము క్రింది పరిశీలనా ప్రక్రియను క్రమబద్ధపరచుటకు నియమములను చేయవచ్చును.

91. (1) ఫ్యాక్టరీ యొక్క సాధారణ పనివేళలలో ఎప్పుడైనను ఫ్యాక్టరీ ఆక్రమణదారుకు లేక మేనేజరుకు లేక తత్సమయమున ఫ్యాక్టరీ బాధ్యతవహించి యున్నాడని తాత్పర్యమగు ఇతర వ్యక్తికి తెలియపరచి, ఇన్‌స్పెక్టరు, ఆ ఫ్యాక్టరీలో ఏదేని పదార్థమును ఉపయోగించుటవలన– మచ్చులను తీసుకొనుటకు అధికారము.

(ఎ) ఈ చట్టములోని లేక ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల లోని ఏవేని నిబంధనలను ఉల్లంఘించుట జరుగుచున్నదని ఇన్‌స్పెక్టరు విశ్వసించినచో, లేక

(బి) ఇన్‌స్పెక్టరు అభిప్రాయములో, ఫ్యాక్టరీలోని కార్మికులకు శారీరక హాని, లేక ఆరోగ్యమునకు క్షతి కలుగవచ్చునని ఇన్‌స్పెక్టరు అభిప్రాయపడుచో;–

అట్లు ఉపయోగించబడెడి లేక ఉపయోగించుటకు ఉద్దేశింపబడిన ఆ పదార్థపు మచ్చును చాలినంతగా ఇందు ఇటు తరువాత నిబంధించబడిన రీతిలో తీసికొనవచ్చును.

(2) ఇన్‌స్పెక్టరు, ఉపపరిచ్ఛేదము (1) క్రింద మచ్చును తీసికొనిన యెడల, అతడు, ఆ ఉపపరిచ్ఛేదము క్రింద తెలియపరచబడిన వ్యక్తి ఉద్దేశ్య పూర్వకముగా గైరు హాజరైననే తప్ప, అట్టి వ్యక్తి సమక్షములో ఆ మచ్చును మూడు భాగములుగా విభజించి, గట్టిగా సీలువేసి, తగురీతిగా గుర్తు వేయవలెను; తన స్వంత సీలును, గుర్తును దానిపై వేయుటకు అట్టి వ్యక్తిని అనుమతించవలెను.

(3) పైన చెప్పినట్లు తెలియపరచబడిన వ్యక్తి ఈ పరిచ్ఛేదము క్రింద తీసి కొనిన మచ్చును విభజించుటకు, సీలువేయుటకు మరియు గుర్తువేయుటకు ఉపకరణములను సమకూర్చవలెనని ఇన్‌స్పెక్టరు కోరినచో అట్లు సమకూర్చవలెను.

(4) ఇన్‌స్పెక్టరు—

(ఎ) వెంటనే మచ్చులోని ఒక భాగమును ఉపపరిచ్ఛేదము (1) క్రింద తెలియచేయబడిన వ్యక్తికి ఈయవలెను;

(బి) రెండవ భాగమును వెంటనే విశ్లేషణచేసి, రిపోర్టునిచ్చుటకు ప్రభుత్వ విశ్లేషకునికి పంపవలెను;

(సి) మూడవ భాగమును, ఆ పదార్థము విషయములో న్యాయస్థానము సమక్షములో ఏవైన చర్యలు ప్రారంభించబడినచో ఆ న్యాయ స్థానములో దాఖలుచేయుటకు ఉంచుకొనవలెను.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద విశ్లేషణచేసి, రిపోర్టు ఇచ్చుటకు పంపబడిన ఏదైన పదార్థముపై ఎవరైన ప్రభుత్వ విశ్లేషకుని చేవ్రాలుతో ఉన్న రిపోర్టుగా తాత్పర్యమగు ఏదేని దస్తావేజును, ఆ పదార్థము విషయములో ప్రారంభించబడిన ఏవైన చర్యలలో సాక్ష్యముగా ఉపయోగించవచ్చును.

భద్రత మరియు వృత్తి సంబంధ మైన ఆరోగ్య సర్వేలు.

91-ఎ. (1) ఛీఫ్-ఇన్‌స్పెక్టరు లేక ఫ్యాక్టరీ సలహా సేవ మరియు శ్రమ సంస్థల డైరెక్టరు జనరలు, లేక భారత ప్రభుత్వ ఆరోగ్య సేవల డైరెక్టరు జనరలు, లేదా రాజ్య ప్రభుత్వముచేగాని, ఛీఫ్-ఇన్‌స్పెక్టరుచేగాని ఫ్యాక్టరీ సలహా సేవ మరియు శ్రమ సంస్థల డైరెక్టరు జనరలుచేగాని, ఆరోగ్య సేవల డైరెక్టరు జనరలుచేగాని ఈ విషయమున ప్రాధికారమొసగబడు ఇతర అధికారి, ఫ్యాక్టరీ యొక్క మామూలు పనివేళలలో ఎప్పుడైనను లేక తాను అవసరమనుకొనునట్టి ఇతర సమయమున ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారుకు లేక మేనేజరుకు లేక తత్సమ యమున ఫ్యాక్టరీ యొక్క బాధ్యతవహించిన వ్యక్తిగా తాత్పర్యమగు ఎవరేని ఇతర వ్యక్తికి వ్రాతమూలకముగా నోటీసు ఇచ్చి, భద్రత మరియు వృత్తి సంబంధమైన ఆరోగ్య సర్వేలు చేపట్టవచ్చును; అట్టి ఆక్రమణదారు లేక మేనేజరు లేక ఇతర వ్యక్తి, ప్లాంటు మరియు మెషినరీ యొక్క పరీక్ష మరియు పరీక్షణ మరియు సర్వేకు సంబంధించిన మచ్చులు, ఇతర భోగట్టా సేకరణ సౌకర్యములతోసహా అట్టి సర్వే కొరకైన అన్ని సౌకర్యములను సమకూర్చవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద సర్వేలను సుకరము చేయుటకొరకు, ఆ సర్వే జరుపు వ్యక్తి కోరినచో ప్రతి కార్మికుడు, అట్టి వ్యక్తిచే అవసరమని భావించ బడునట్టి వైద్య పరీక్ష చేయించుకొనుటకు హాజరుకావలెను; తన వద్ద ఉన్నట్టి మరియు సర్వేకు సంబంధించినట్టి సకల సమాచారమును అందజేయవలెను.

(3) వేతనములను అదనపు కాలపు (ఓవరుటైం) అదనపు వేతనమును లెక్కకట్టు నిమిత్తము ఉపపరిచ్ఛేదము (2) క్రింద వైద్య పరీక్ష చేయించుకొనుటకు లేక సమాచారము అందజేయుటకు కార్మికుడు గడిపిన ఏదైన కాలమును అట్టి కార్మికుడు ఫ్యాక్టరీలో పనిచేసిన కాలముగనే భావించవలెను.

<u>విశదీకరణ</u>:- ఉపపరిచ్ఛేదము (1) క్రింద సర్వే జరుపు వ్యక్తి రాజ్య ప్రభుత్వమునకు ఏదైన రిపోర్టును సమర్పించినచో, ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఆ రిపోర్టును, ఈ చట్టము క్రింద ఇన్‌స్పెక్టరు సమర్పించిన రిపోర్టుగా భావించ వలెను.

## అధ్యాయము - 10

## శాస్తులు మరియు ప్రక్రియ

92. ఈ చట్టములో వేరు విధముగా నిబంధించబడిననే తప్ప, మరియు 93వ పరిచ్ఛేదపు నిబంధనలకులోబడి, ఏదైన ఫ్యాక్టరీలో లేక దానికి సంబంధించి ఈ చట్టము యొక్క లేక ఈ చట్టము క్రింద చేయబడిన ఏదైన నియమము యొక్క లేక ఈ చట్టము క్రింద వ్రాతమూలకముగా ఈయబడిన ఏదైన ఉత్తరువు యొక్క ఏదైన నిబంధన ఉల్లంఘించబడినచో, ఫ్యాక్టరీ ఆక్రమణదారు మరియు మేనేజరు ఒక్కొక్కరు ఆ అపరాధముచేసిన వారగుదురు మరియు వారు దానికై రెండు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక ఒక లక్ష రూపాయల దాక ఉండగల జుర్మానాను లేక రెండింటితోను మరియు దోషస్థాపన జరిగిన పిమ్మట ఆ ఉల్లంఘన కొనసాగుచుండినచో, అట్లు ఆ ఉల్లంఘన కొనసాగుచుండిన ప్రతి ఒక దినమునకు ఒక వేయి రూపాయల దాక ఉండగల అదనపు జుర్మానాతోను శిక్షించదగియుందురు: అపరాధములకు సాధారణ శాస్తి.

అయితే అధ్యాయము 4 యొక్క లేక దాని క్రింద గాని 87వ పరిచ్ఛేదము క్రింద గాని చేయబడిన ఏదేని నియమము యొక్క ఏదేని నిబంధన ఉల్లంఘించబడిన ఫలితముగా దుర్ఘటన సంభవించి మరణము లేదా తీవ్రమైన శారీరక క్షతికలిగిన యెడల, ఆ జుర్మానా, మరణము కలిగించిన దుర్ఘటన విషయములో ఇరవై అయిదు వేల రూపాయలకు తక్కువ ఉండరాదు, తీవ్రమైన శారీరక క్షతి కలిగించిన దుర్ఘటన విషయములో అయిదు వేల రూపాయలకు తక్కువ ఉండరాదు.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదములోను, 94వ పరిచ్ఛేదములోను "తీవ్రమైన శారీరక క్షతి" అనగా ఏదేని అవయవము శాశ్వతముగా నిరుపయోగమైనదైపోవుట లేక దానికి శాశ్వతముగా క్షతి కలుగుట లేక శాశ్వతముగా దృష్టి లేక వినికిడి శక్తిపోవుట లేక దానికి క్షతికలుగుట లేక ఏదేని ఎముక విరుగుట జరిగినట్టి లేక జరుగు అవకాశము పూర్తిగా ఉన్నట్టి క్షతి అని అర్థము; కాని ఈ పదపరిధి యందు, (ఒకటి కంటె ఎక్కువ ఎముకలు లేక కీళ్లు విరుగుటకానట్టి) ఏదేని చేతివ్రేలు యొక్క లేక కాలివ్రేలి యొక్క ఎముకగాని, కీలుగాని విరుగుట చేరి యుండదు.

93. (1) ఏదేని ఆవరణలో వేరువేరు భవనములను వేరువేరు ఫ్యాక్టరీలుగా ఉపయోగించుటకు విభిన్న ఆక్రమణదారులకు లీజుకియ్యబడినయెడల, చేరికబాటల, మురుగునీటిపారుదల, నీటి సరఫరా, లైటు ఏర్పాటు మరియు పారిశుధ్యంవంటి ఉమ్మడి సౌకర్యములను మరియు సేవలను సమకూర్చి నిర్వహించుట ఆవరణ సొంతదారు బాధ్యత అయియుండును. కొన్ని పరిస్థితులలో ఆవరణ సొంతదారు యొక్క బాధ్యత.

(2) రాజ్య ప్రభుత్వ నియంత్రణకులోబడి చీఫ్-ఇన్‌స్పెక్టరు, ఉప పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను అమలుపరచు విషయములో ఆవరణ సొంతదారుకు ఉత్తరువులు జారీచేయు అధికారము కలిగియుండును.

(3) ఏదేని ఆవరణలో స్వతంత్రమైన లేక స్వయం సమృద్ధమైన మేడ అంతస్తులు లేక అంతస్తు భాగములు (ఫ్లాట్లు) వేరువేరు ఫ్యాక్టరీలుగా ఉపయోగించుటకు విభిన్న ఆక్రమణదారులకు లీజుకియ్యబడినయెడల, ఆ ఆవరణ సొంతదారు,

తాను ఆ ఫ్యాక్టరీ సొంతదారు అయిన ఎట్లో అట్లే ఈ క్రింది వాటి విషయములో ఈ చట్టపు నిబంధనల యొక్క ఏదేని ఉల్లంఘనకు బాధ్యుడైయుండును, అవేవనగా:-

(i) పాకీదొడ్లు, మూత్రశాలలు, కడుగుకొను సౌకర్యములు - ఈ ప్రయోజనముల కొరకై ఉమ్మడిగా నీటి సరఫరా నిర్వహణకు సంబంధించినంతమేరకు;

(ii) సొంతదారుకు చెందినవై అభిరక్షయందుంచుకొనుటకు లేక ఉపయోగించుకొనుటకు ఆక్రమణదారుకు నిర్దిష్టముగా అప్ప గించబడని మెషినరీకి, ప్లాంటుకు చుట్టు కంచెవేయుట;

(iii) మేడ అంతస్థులకు, అంతస్తు భాగములకు నిరపాయముగా వేరు సౌకర్యములు, మరియు మెట్లు, ఉమ్మడి వసారాల నిర్వహణ మరియు వాటి పరిశుభ్రత;

(iv) అగ్ని ప్రమాదమును గూర్చి ముందు జాగ్రత్తలు;

(v) హోయిస్టులు మరియు లిఫ్టుల నిర్వహణ; మరియు

(vi) ఆవరణలో సమకూర్చబడిన ఏదైన ఇతర ఉమ్మడి సౌకర్యముల నిర్వహణ;

(4) రాజ్య ప్రభుత్వపు నియంత్రణకులోబడి, ఛీఫ్-ఇన్స్పెక్టరు, ఉప పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలను అమలుపరచు విషయములో ఆవరణ సొంతదారుకు ఉత్తరువులు జారీచేయు అధికారము కలిగియుండును.

(5) ఏదైన ఆవరణలో ఉమ్మడి పాకీదొడ్లు, మూత్రశాలలు మరియు కడుగుకొను సౌకర్యములతో స్వతంత్రమైన గదులు వేరువేరు ఫ్యాక్టరీలుగా ఉపయో గించుటకు విభిన్న ఆక్రమణదారులకు లీజుకీయబడినయెడల, సొంతదారు బాధ్యతకు సంబంధించి ఉపపరిచ్ఛేదము (3)లో గల నిబంధనలు వర్తించును:

అయితే పాకీదొడ్లు, మూత్రశాలలు మరియు కడుగుకొను సౌకర్యములు సమకూర్చి నిర్వహించవలసిన వాటిని పాటించుటకు సొంతదారు బాధ్యుడైయుండును.

(6) రాజ్యప్రభుత్వ నియంత్రణకులోబడి ఛీఫ్-ఇన్స్పెక్టరు, 46వ పరిచ్ఛే దము లేక 48వ పరిచ్ఛేదపు నిబంధనలను అమలుపరచు విషయములో ఉపపరిచ్ఛేదము (5)లో నిర్దేశించబడిన ఆవరణ సొంతదారుకు ఉత్తరువులను జారీచేయు అధికారము కలిగియుండును.

(7) ఏదైన ఆవరణలో ఒక గది లేక షెడ్డు యొక్క వాటాలు వేరువేరు ఫ్యాక్టరీలుగా ఉపయోగించుటకు వేరువేరు ఆక్రమణదారులకు లీజుకీయబడిన యెడల, ఆవరణ సొంతదారు, ఈ క్రింద తెలిపిన వాటి నిబంధనల యొక్క ఏదైన ఉల్లంఘనకు బాధ్యుడైయుండును:-

(i) పరిచ్ఛేదములు 14 మరియు 15లు మినహా అధ్యాయము 3;

(ii) పరిచ్ఛేదములు 22, 23, 27, 34, 35 మరియు 36లు మినహా, అధ్యాయము 4;

అయితే, పరిచ్ఛేదములు 21, 24 మరియు 32ల నిబంధనల విషయములో అట్టి నిబంధనలు సొంతదారు నియంత్రణలో ఉన్న విషయములకు సంబంధించి యున్నంతమేరకు మాత్రమే అతనికి బాధ్యత, ఉండును:

అంతేకాక, ఆక్రమణదారు తనకు చెందియున్న లేక తాను సరఫరా చేసిన ప్లాంటు మరియు మెషినరీ విషయములో అధ్యాయము 4 యొక్క నిబంధనలను పాటించుటకు బాధ్యుడైయుండును;

(iii) 42వ పరిచ్ఛేదము.

(8) రాజ్యప్రభుత్వపు నియంత్రణకులోబడి ఛీఫ్-ఇన్‌స్పెక్టరు, ఉప పరిచ్ఛేదము (7) యొక్క నిబంధనలను అమలుపరచు విషయములో ఆవరణ సొంతదారుకు ఉత్తరువులు జారీచేయు అధికారము కలిగియుండును.

(9) ఉపపరిచ్ఛేదములు (5) మరియు (7) విషయములో, ఈ చట్టపు నిబంధనలలో దేని ప్రయోజనముల కొరకైనను, నియోగించబడిన మొత్తము కార్మికుల సంఖ్యను లెక్కగట్టుటలో, మొత్తము ఆవరణను ఒకే ఫ్యాక్టరీగా భావించ వలెను.

94. (1) 92వ పరిచ్ఛేదము క్రింద ఏదైన అపరాధమునకు దోషస్థాపితుడై యుండిన ఎవరైన వ్యక్తి అదే నిబంధన యొక్క ఉల్లంఘన ఇమిడియున్న అపరాధమును మరల చేసినచో, అతడు తరువాతి దోషస్థాపన జరిగిన మీదట, మూడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని, లేక పదివేల రూపాయలకు తక్కువకాకుండ, రెండు లక్షల రూపాయల దాక ఉండగల జుర్మానాతో గాని శిక్షింపదగియుండును: పూర్వపు దోషస్థాపన పిమ్మట పెచ్చు శాస్తి.

అయితే, న్యాయస్థానము, తీర్పులో పేర్కొను ఏవేని చాలినన్ని మరియు ప్రత్యేక కారణములనుబట్టి పదివేల రూపాయలకంటె తక్కువ జుర్మానా విధించ వచ్చును:

అంతేకాక, అధ్యాయము 4 యొక్క, లేక దాని క్రింద లేక 87వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏదేని నియమము యొక్క ఏదేని నిబంధన ఉల్లంఘించబడిన ఫలితముగా దుర్ఘటన సంభవించి మరణము లేదా తీవ్రమైన శారీరక క్షతికలిగినయెడల, జుర్మానా, మరణము కలిగించిన దుర్ఘటన విషయములో ముప్పది అయిదువేల రూపాయలకు తక్కువ ఉండరాదు, తీవ్రమైన శారీరక క్షతి కలిగించిన దుర్ఘటన విషయములో పదివేల రూపాయలకు తక్కువ ఉండరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ప్రయోజనముల కొరకు, వ్యక్తి ఏ అపరాధమునకై తరువాత దోషస్థాపన చేయబడుచున్నాడో ఆ అపరాధము చేయుటకు పూర్వపు రెండు సంవత్సరములకు ముందు జరిగిన ఏదేని దోషస్థాపనను సంజ్ఞానము చేయరాదు.

95. ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద ఇన్‌స్పెక్టరుకు ఒసగబడిన ఏదైన అధికారమును వినియోగించుటలో ఇన్‌స్పెక్టరును బుద్ధిపూర్వకముగ ఆటంకపరచు, లేక ఈ చట్టము ననుసరించి గాని ఈ చట్టము క్రింద చేయబడిన ఏవైన నియమముల ననుసరించి గాని తన అభిరక్షయందు ఉంచబడిన ఏవైన రిజిస్టర్లను లేక ఇతర దస్తావేజులను ఇన్‌స్పెక్టరు అడిగినపుడు దాఖలుచేయని లేక ఇన్‌స్పెక్టరు ఇన్‌స్పెక్టరును ఆటంకపరచి నందుకు శాస్తి.

సమక్షములో హాజరుకాకుండ లేక పరీక్షింపబడకుండ ఎవర్నైన కార్మికుని దాచిపెట్టు లేక నివారించు వారెవర్నైనను, ఆరు మాసములదాక ఉండగల కాలావధికి కారావాసముతో, లేక పదివేల రూపాయల దాక ఉండగల జుర్మానాతో, లేక రెండింటితో శిక్షింపబడదగియుందురు.

91వ పరిచ్ఛేదము క్రింద విశ్లేషణ ఫలితములను అక్రమముగా వెల్లడించినందుకు శాస్తి.

96. ఈ చట్టము క్రింద శిక్షించదగిన ఏద్నైన అపరాధమునక్నై అభియోగము నిమిత్తము ఆవశ్యకమ్నైనంతమేరకు తప్ప, 91వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన విశ్లేషణ ఫలితములను ప్రచురించు లేక ఎవర్నైన వ్యక్తికి వెల్లడిచేయు వారెవర్నైనను, ఆరు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని, పదివేల రూపాయల దాక ఉండగల జుర్మానాతోగాని, రెండింటితోగాని శిక్షింపబడదగియుందురు.

పరిచ్ఛేదములు 41బి, 41సి, మరియు 41హెచ్ యొక్క నిబంధనలను ఉల్లంఘించినందుకు శాస్తి.

96-ఎ. (1) పరిచ్ఛేదములు 41-బి, 41-సి, లేక 41-హెచ్ యొక్క, లేక వాటి క్రింద చేయబడిన నియమముల యొక్క నిబంధనలలో దేనిన్నైనను పాటించకుండు, లేక ఉల్లంఘించు వారెవర్నైనను అట్లు పాటించనందున లేక ఉల్లంఘించినందున ఏడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో మరియు రెండు లక్షల రూపాయల దాక ఉండగల జుర్మానాతో, మరియు అట్టి పాటింపమి లేక ఉల్లంఘన కొనసాగుచుండు సందర్భములో, అట్టి మొట్టమొదటి పాటింపమి లేక ఉల్లంఘనకు గాను దోషస్థాపన జరిగిన పిమ్మట అట్టి పాటింపమి లేక ఉల్లంఘన కొనసాగుచుండు కాలావధిలో ప్రతి దినమునకు అయిదువేల రూపాయల దాక ఉండగల అదనపు జుర్మానాతో శిక్షింపబడదగియుందురు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన పాటింపమి లేక ఉల్లంఘన దోషస్థాపన జరిగిన తేదీ పిమ్మట ఒక సంవత్సర కాలావధిదాటి కొనసాగుచుండుచో, అపరాధి, పది సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడ దగియుండును.

కార్మికులచే అపరాధములు.

97. (1) 111వ పరిచ్ఛేదపు నిబంధనలకులోబడి, ఈ చట్టములో గాని, ఈ చట్టము క్రింద చేయబడిన ఏద్నైన నియమములలో లేక ఉత్తరువులలో గాని, కార్మికులప్నై ఏద్నైన కర్తవ్యమును లేక బాధ్యతను మోపుచు చేయబడిన ఏద్నైన నిబంధనను ఫ్యాక్టరీలో నియోగించబడిన ఎవర్నైన కార్మికుడు ఉల్లంఘించినచో, అతడు అయిదువందల రూపాయలదాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగియుండును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద శిక్షింపదగిన అపరాధమునకు ఎవరేని కార్మికుడు దోషస్థాపితుడ్నైనయెడల, ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక మేనేజరు ఆ అపరాధ నివారణకు యుక్తమ్నైన చర్యలన్నింటిని అతడు తీసికొనలేదని రుజువుపరచ బడిననే తప్ప - ఆ ఉల్లంఘన విషయములో అపరాధము చేసినట్లు భావించబడరాదు.

తప్పుడు యోగ్యతా ధ్రువపత్రమును ఉపయోగించి నందుకు శాస్తి.

98. 70వ పరిచ్ఛేదము క్రింద వేరొక వ్యక్తికి ఒసగబడిన యోగ్యతా ధ్రువ పత్రమును తెలిసియుండియు, అదే పరిచ్ఛేదము క్రింద తనకు ఒసగబడిన ధ్రువ పత్రముగా ఉపయోగించు లేక ఉపయోగించుటకు ప్రయత్నించు వారెవర్నైనను, లేక అట్టి యోగ్యతా పత్రమును సంపాదించి తెలిసియుండియు వేరొక వ్యక్తిని, దానిని ఉపయోగించుకొననిచ్చు లేక ఉపయోగించుకొనుటకు ప్రయత్నము చేయనిచ్చు వారెవర్నైనను, రెండు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక ఒక వేయి రూపాయలదాక ఉండగల జుర్మానాతో లేక రెండింటితో శిక్షింపబడదగియుందురు.

99. ఎవరేని బాలుడు ఏ దినమునన్నైనను అదివరకే వేరొక ఫ్యాక్టరీలో పని చేయుచుండి ఏదేని ఫ్యాక్టరీలో పనిచేయుచున్నచో, ఆ బాలుని తల్లిగాని, తండ్రిగాని లేక సంరక్షకుడుగాని అతనిని తన అభిరక్షయందు కలిగియున్న, లేక అతనిపై నియంత్రణ వహించియున్న లేక అతని వేతనము నుండి ప్రత్యక్షముగా మేలు పొందుచున్న వ్యక్తిగాని - అట్టి తల్లి లేక తండ్రి, సంరక్షకుని లేక వ్యక్తియొక్క సమ్మతి లేక మౌనానుకూలత లేకుండనే ఆ బాలుడు అట్లు పనిచేసెనని న్యాయ స్థానమునకు కాన్పించిననే తప్ప ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగియుండును. బాలుడిని రెండు ఉద్యోగములలో పనిచేయనిచ్చి నందుకు శాస్తి.

100. x x x x x x x x x

101. ఫ్యాక్టరీ యొక్క ఆక్రమణదారుపైగాని, మేనేజరుపైగాని ఈ చట్టము క్రింద శిక్షించబడదగిన అపరాధము ఆరోపించబడినయెడల, అతడు తగురీతిగా ఫిర్యాదు చేసిన మీదటను వాస్తవ అపరాధి అని తాను ఆరోపణ చేయుచున్న ఎవరేని ఇతర వ్యక్తిని ఆ ఆరోపణ ఆకర్ణనకు నియతమైన సమయమున న్యాయస్థానము సమక్షమునకు రప్పించుటకు తనకు గల ఉద్దేశమును తెలుపుచు మూడు పూర్తి దినములకు తక్కువ కాకుండ వ్రాతమూలకమైన నోటీసును ప్రాసిక్యూటరుకు ఇచ్చిన మీదట, అట్టి ఇతర వ్యక్తిని అట్లు న్యాయస్థాన సమక్షమునకు రప్పించుటకు అతనికి హక్కు ఉండును, ఆ అపరాధము చేయబడినట్లు రుజువైన పిమ్మట ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక సందర్భానుసారముగా మేనేజరు- కొన్ని సందర్భము లలో బాధ్యత నుండి ఆక్రమణ దారును లేక మేనేజరును మినహాయించుట.

(ఎ) ఈ చట్టము అమలు అగునట్లు చేయుటకు తగు తత్పరత వహించితినని, మరియు

(బి) తనకు తెలియకుండ, తన సమ్మతి లేక మౌనానుకూలత లేకుండా సదరు ఇతర వ్యక్తి ప్రసక్తిలోనున్న అపరాధమును చేసినాడని,-

న్యాయస్థానమునకు రూఢియగునట్లు రుజువుపరచినచో, ఆ ఇతర వ్యక్తిపై ఆ అపరాధమునకై దోషస్థాపన, చేయబడవలెను. అతడు తానే ఆ ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక మేనేజరు అయియుండిన ఎట్లో అట్లే అదే శిక్షకు పాత్రుడగును; ఆక్రమణదారును లేక సందర్భానుసారముగా, మేనేజరును అట్టి అపరాధము విష యములో ఈ చట్టము క్రింద గల ఏదైన బాధ్యత నుండి ఉన్మోచితుని చేయవలెను;

అయితే, పైన చెప్పినట్లు రుజువుపరచవలెనని కోరుచున్నపుడు, ఫ్యాక్టరీ ఆక్రమణదారును లేక సందర్భానుసారముగా మేనేజరును ప్రమాణము చేయించి పరీక్షించవచ్చును; అతని సాక్ష్యము మరియు అతనిని సమర్థించుటకు అతడు పిలిచిన ఎవరైన సాక్షియొక్క సాక్ష్యము వాస్తవ అపరాధి అని అతడు ఆరోపించిన వ్యక్తి తరఫునను ప్రాసిక్యూటరుచే తను అడ్డు పరీక్ష చేయబడుటకు లోబడి యుండును:

అంతేకాక, ఆరోపణను ఆకర్ణించుటకు నియతమైన సమయమున న్యాయస్థానము సమక్షమునకు, ఆక్రమణదారు లేక మేనేజరుచే వాస్తవ అపరాధి అని ఆరోపించబడిన వ్యక్తిని తీసుకొని రాలేకపోయినచో, న్యాయస్థానము మూడు మాసములకు మించని కాలావధిపాటు, ఆయా సమయములందు, ఆకర్ణను వాయిదా వేయవలెను; వాస్తవ అపరాధి అని ఆరోపించబడిన వ్యక్తి సదరు కాలావధి చివరన

ఇంకను న్యాయస్థానము సమక్షమునకు తీసికొనిరాలేకపోయినచో, న్యాయస్థానము ఆక్రమణదారు లేక మేనేజరుపైగల ఆరోపణను ఆకర్ణించుటకు ఉపక్రమించవలెను; అపరాధము రుజువైనచో ఆక్రమణదారుపై లేక మేనేజరుపై దోషస్థాపన చేయవలెను.

**ఉత్తరువులు చేయుటకు న్యాయస్థానమునకు అధికారము.**

102. (1) ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక మేనేజరు ఈ చట్టము క్రింద శిక్షించదగిన అపరాధమునకై దోషస్థాపితుడైనయెడల, న్యాయస్థానము, ఏదైన శిక్షను విధించుటతోపాటు, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచిన కాలావధి– (ఆ కాలావధిని న్యాయస్థానము, తాను సబబని భావించినచో మరియు అట్టి విషయములో దరఖాస్తుచేసిన మీదట, ఆయా సమయములందు పొడిగించవచ్చును) – లోపల, వేటికి సంబంధించి అపరాధము చేయబడినదో ఆ విషయమును చక్కబరచుటకు అట్లు నిర్దిష్టపరచిన చర్యలు తీసుకొనవలెనని అతనిని కోరవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేయబడినయెడల, ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక సందర్భానుసారముగా మేనేజరు, న్యాయస్థానముచే అనుమతించబడిన ఏదైన కాలావధి లేక పొడిగించబడిన కాలావధిలోపల అపరాధము కొనసాగింపు విషయములో, ఆ చట్టము క్రింద బాధ్యుడుకాడు; కాని, అట్టి కాలావధి లేక సందర్భానుసారముగా పొడిగించబడిన కాలావధి ముగిసిన మీదట, న్యాయస్థాన ఉత్తరువు పూర్తిగా పాటించబడనిచో, ఆక్రమణదారు లేక సందర్భానుసారముగా మేనేజరు, అదనపు అపరాధమును చేసినట్లు భావించవలెను; అందుకుగాను ఆరు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసము ననుభవించుటకు లేక అట్టి ముగింపు తరువాత ఆ ఉత్తరువు పాటించబడని ప్రతి దినమునకు నూరు రూపాయల దాక ఉండగల జుర్మానాను చెల్లించుటకు, లేక పైన చెప్పినట్టి రెండింటికిని – అట్టి కారావాసము ననుభవించుటకును, అట్టి జుర్మానా చెల్లించుటకును – న్యాయస్థానము శిక్ష విధించవచ్చును.

**ఉద్యోగమును గూర్చిన పురోభావన.**

103. ఎవరేని వ్యక్తి పని నడుచుచుండగా లేక మిషనరీ చలనములో నుండగా, భోజన విరామములో లేక విశ్రాంతి విరామములో తప్ప ఏ సమయములోనైనను ఫ్యాక్టరీలో ఉన్నచో తద్విరుద్ధముగా రుజువు చేయబడునంతవరకు, ఈ చట్టము మరియు ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల నిమిత్తము అతడు ఆ ఫ్యాక్టరీలో ఆ సమయములో నియోగించబడియున్నట్లు భావించవలెను.

**వయసును గూర్చి రుజువు చేయు భారము.**

104. (1) ఒకానొక వయసు లోపలివాడైన ఎవరేని వ్యక్తి ఏదైన కార్యము చేయుట లేక చేయకుండుట ఈ చట్టము క్రింద శిక్షించబడదగిన అపరాధమైయుండి అట్టి వ్యక్తి, న్యాయస్థానము యొక్క అభిప్రాయములో ప్రథమ దృష్ట్యా అట్టి వయసులోపల వాడైనపుడు, అట్టి వ్యక్తి అట్టి వయసు లోపలివాడు కాడని రుజువు పరచు భారము నిందితునిపై ఉండును.

(2) ఎవరేని కార్మికుణ్ని స్వయముగా పరీక్ష చేసినాననియు, అతడు ప్రఖ్యానములో పేర్కొనిన వయసులోపలివాడని విశ్వసించుచున్నాననియు ధ్రువీకరించు సర్జను అట్టి కార్మికునికి సంబంధించి చేసిన వ్రాతమూలకమైన అట్టి ప్రఖ్యానమును, ఈ చట్టము మరియు ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల నిమిత్తము ఆ కార్మికుని వయసును గూర్చిన సాక్ష్యముగా స్వీకరించవచ్చును.

104-ఎ. ఏదైన చేయవలసిన కర్తవ్యమును లేక అపేక్షను పాటించకుండుటతో కూడినట్టి, ఈ చట్టము యొక్క లేక ఈ చట్టము క్రింద చేసిన నియమముల యొక్క ఏదైన నిబంధనను ఉల్లంఘించిన అపరాధము కొరకైన ఏదేని చర్యలో, ఆ కర్తవ్యమును లేక అపేక్షను నిర్వర్తించుట యుక్తముగా ఆచరణ సాధ్యము కాకుండెనని లేక నిర్వర్తించుటకు ఆచరణ సాధ్యమైన అన్ని చర్యలు తీసుకొనుట జరిగినదని రుజువుపరచు భారము, అట్టి కర్తవ్యమును లేక అపేక్షను పాటించలేదని చెప్పబడిన వ్యక్తిపై ఉండును. ఏది ఆచరణ సాధ్యమైనదో, దాని పరిమితులు మొదలగు వాటిని రుజువుపరచు భారము.

105. (1) ఇన్‌స్పెక్టరు చేసిన ఫిర్యాదుపై, లేక అతడు ఇచ్చిన వ్రాత మూలకమైన పూర్వమంజూరీతో తప్ప, ఏ న్యాయస్థానము గాని ఈ చట్టము క్రింద ఏ అపరాధమును సంజ్ఞానము చేయరాదు. అపరాధముల సంజ్ఞానము.

(2) ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు లేక మొదటి తరగతి మేజిస్ట్రేటుకు తక్కువకాని ఏ న్యాయస్థానము గాని ఈ చట్టము క్రింద శిక్షించదగిన ఏ అపరాధమును గూర్చియు విచారణ జరుపరాదు.

106. ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధము,- చేయబడినదని ఇన్‌స్పెక్టరుకు తెలియవచ్చిన తేదీ నుండి మూడు మాసములలోపల దానిని గూర్చి ఫిర్యాదు చేయబడిననే తప్ప,- అట్టి అపరాధమును ఏ న్యాయస్థానము గాని సంజ్ఞానము చేయరాదు: అభియోగములకు కాలపరిమితి.

అయితే ఆ అపరాధము, ఇన్‌స్పెక్టరుచే చేయబడిన వ్రాతమూలకమైన ఉత్తరువును ధిక్కరించిన అపరాధమైనయెడల, ఆ అపరాధము జరిగినదని చెప్పబడిన తేదీ నుండి ఆరు మాసములలోపల దానిని గూర్చిన ఫిర్యాదు, చేయవచ్చును.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) కొనసాగుచుండు అపరాధము విషయములో, కాలపరిమితి అవధిని అపరాధము ఏ సమయము నుండి కొనసాగుచుండునో అప్పటి నుండి సంగణన చేయవలెను;

(బి) ఏదేని కార్యము చేయుటకు ఫ్యాక్టరీ ఆక్రమణదారు లేక మేనేజరు దరఖాస్తు పెట్టుకొనిన మీదట గడువు ఈయబడినయెడల లేక పొడిగించబడినయెడల, కాలపరిమితి అవధిని, అట్లు ఈయబడిన లేక పొడిగించబడిన గడువు ముగిసిన తేదీ నుండి సంగణన చేయవలెను.

106-ఎ. ఏదేని ప్లాంటును నడుపుటకు సంబంధించి ఈ చట్టము క్రింది లేక ఈ చట్టము క్రింద చేసిన నియమముల క్రింది అపరాధము విషయములో ఏదేని న్యాయస్థానమునకు అధికారిత ఒసగు నిమిత్తము, తత్సమయమున ఆ ప్లాంటు ఉన్నట్టి స్థలమును ఆ అపరాధము జరిగిన స్థలముగా భావించవలెను. అపరాధమునకై చర్యలు మొదలగునవి గ్రహించుటకు న్యాయస్థానము యొక్క అధికారిత.

## <u>అధ్యాయము - 11</u>

## <u>అనుపూరకము</u>

107. (1) ఈ చట్టపు నిబంధనల క్రింద ఇన్‌స్పెక్టరుచే వ్రాతమూలకమైన ఉత్తరువు తామీలు చేయబడిన ఫ్యాక్టరీ మేనేజరు, లేక ఫ్యాక్టరీ ఆక్రమణదారు, ఆ ఉత్తరువు తామీలు చేయబడిన ముప్పది దినముల లోపల దానిపై విహిత ప్రాధికారికి అపీళ్ళు.

అపీలు చేసుకొనవచ్చును; అట్టి ప్రాధికారి ఈ విషయములో రాజ్యప్రభుత్వము చేసిన నియమములకులోబడి, ఆ ఉత్తరువును ఖాయపరచవచ్చును, మార్పుచేయవచ్చును లేక విపర్యస్తముపరచవచ్చును.

(2) ఈ విషయమై రాజ్యప్రభుత్వము చేసిన నియమములకులోబడి (ఆ నియమములలో ఏ కోవలకు చెందిన అప్పీళ్లను అసెసర్ల సహాయముతో ఆకర్ణించ కూడదో విహితపరచవచ్చును) అపీలు ప్రాధికారి అపీలును అసెసర్ల సహాయముతో ఆకర్ణించవచ్చును లేక అట్లు ఆకర్ణించవలెనని అర్జీలో కోరినచో అట్లు ఆకర్ణించ వలెను, ఆ అసెసర్లలో ఒకరిని అపీలు ప్రాధికారి నియమించవలెను, వేరొకరిని విహిత పరచబడునట్టి సంబంధిత పరిశ్రమకు ప్రాతినిధ్యము వహించుచున్న నికాయము నియమించవలెను:

అయితే, అపీలును ఆకర్ణించుటకు నియతము చేయబడిన సమయము నకు పూర్వము అట్టి నికాయము అసెసరు నెవరినిగాని నియమించనిచో, లేక అట్లు నియమించబడిన అసెసరు అట్టి సమయమున ఆకర్ణనకు హాజరుకానిచో, అట్లు హాజరుకాకుండుట చాలినంత కారణమువలన జరిగినదని అభిప్రాయపడిననే తప్ప, అపీలు ప్రాధికారి, అట్టి అసెసరు సహాయము లేకుండ, లేక తాను సబబని భావించినచో, ఏ అసెసరు సహాయము లేకుండానే అపీలును ఆకర్ణించుటకు ఉపక్రమించవచ్చును.

(3) ఈ విషయములో రాజ్యప్రభుత్వము చేయు నియమములకు లోబడి మరియు భాగత: పాటించుటను గూర్చి లేక తాత్కాలిక చర్యలను అవలంభించుటను గూర్చి ఏదైన కేసులో విధించుట సబబని అపీలు ప్రాధికారి భావించు షరతులకు లోబడి, అపీలు ప్రాధికారి, తాను సబబని భావించినచో, అపీలుపై నిర్ణయము ఒసగబడులోగా, అపీలుకు గురియైన ఉత్తరువును నిలుపుదల చేయవచ్చును.

నోటీసుల ప్రదర్శన.

108. (1) ఏదైన ఫ్యాక్టరీలో ప్రదర్శించవలెనని ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద కోరబడిన నోటీసులకు అదనముగా, ఈ చట్టము యొక్కయు ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల యొక్కయు విహితపరచబడు సంక్షిప్తులు, మరియు ఇన్‌స్పెక్టరు పేరు, ధ్రువీకరించు సర్జను పేరు మరియు చిరునామా కూడా కలిగియున్న నోటీసును ప్రతియొక్క ఫ్యాక్టరీలో ప్రదర్శించవలెను.

(2) ఫ్యాక్టరీలో ప్రదర్శించవలెనని ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద కోరబడిన నోటీసులన్నియు ఆంగ్ల భాషలోను, ఫ్యాక్టరీలోని కార్మికులలో అధిక సంఖ్యాకులకు అర్థమగు భాషలోను ఉండవలెను; వాటిని ఫ్యాక్టరీ ప్రధాన ప్రవేశ ద్వారము వద్ద లేక సమీపములో స్పష్టముగ కనుపించు ఏదైన అనువైన స్థలములో ప్రదర్శించవలెను, మరియు శుభ్రముగాను, చదువుటకు వీలగు స్థితిలోను ఉంచవలెను.

(3) ఛీఫ్ ఇన్‌స్పెక్టరు, ఏ ఫ్యాక్టరీ మేనేజరుకైనను వ్రాతమూలకమైన ఉత్తరువును తామీలుచేసి, ఫ్యాక్టరీలోని కార్మికుల ఆరోగ్యము, భద్రత లేక సంక్షేమమునకు సంబంధించిన ఏదైన ఇతర నోటీసును లేక పోస్టరును ఫ్యాక్టరీలో ప్రదర్శించవలెనని కోరవచ్చును.

109. ఫ్యాక్టరీల సొంతదారులు, ఆక్రమణదారులు లేక మేనేజర్లకు ఈ చట్టము క్రింద ఉత్తరువులను తామీలుచేయు రీతిని విహితపరచుచు రాజ్య ప్రభుత్వము నియమములను చేయవచ్చును. నోటీసుల తామీలు.

110. రాజ్య ప్రభుత్వము, ఈ చట్టము నిమిత్తము తన అభిప్రాయములో అవసరమగునట్టి వివరణలను ఫ్యాక్టరీల సొంతదారులు, ఆక్రమణదారులు లేక మేనేజర్లు అడపదడప లేక నియతకాలికముగా సమర్పించవలెనని అపేక్షించుచు నియమములను చేయవచ్చును. వివరణలు.

111. (1) ఫ్యాక్టరీలో ఏ కార్మికుడును— కార్మికుల బాధ్యతలు.

(ఎ) ఫ్యాక్టరీలోని కార్మికులకు ఆరోగ్యము, భద్రత లేక సంక్షేమములు ఒనగూర్చు నిమిత్తము ఆ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన ఏదైన ఉపకరణము, సౌకర్యము లేక ఇతర వస్తువుపట్ల బుద్ధిపూర్వకముగా జోక్యము కలిగించుకొనరాదు లేక దానిని దురుపయోగము చేయరాదు;

(బి) తనకే గాని, ఇతరులకు గాని అపాయము కలుగచేయగలదేదియు బుద్ధిపూర్వకముగా గాని, యుక్తమైన కారణము లేకుండగాని చేయరాదు; మరియు

(సి) ఫ్యాక్టరీలోని కార్మికులకు ఆరోగ్యము లేక భద్రత ఒనగూర్చు నిమిత్తము ఆ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేయబడిన ఏదైన పరికరము లేక ఇతర వస్తువును ఉపయోగించుటను బుద్ధిపూర్వకముగా ఉపేక్షించరాదు.

(2) ఈ పరిచ్ఛేదము యొక్క లేక దాని క్రింద చేయబడిన ఏదైన నియమము లేక ఉత్తరువు యొక్క నిబంధనలలో దేనినైనను ఫ్యాక్టరీలో నియోగించ బడిన ఏ కార్మికుడైనను ఉల్లంఘించినచో, అతడు మూడు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో, లేక నూరు రూపాయల దాక ఉండగల జుర్మానాతో, లేక రెండింటితో శిక్షించబడును.

111-ఎ. ప్రతి కార్మికునకు ఈ క్రింద తెలిపిన హక్కు ఉండును:— కార్మికుల హక్కు మొదలైనవి.

(i) పనిచేయు కార్మికుల ఆరోగ్యము మరియు భద్రతకు సంబంధించిన సమాచారమును ఆక్రమణదారు నుండి పొందుటకు;

(ii) సాధ్యమైనచోట ఫ్యాక్టరీలోపల శిక్షణ పొందుటకు, లేక పనిచేయు కార్మికుల ఆరోగ్యము మరియు భద్రతకొరకు శిక్షణ గరుపునదియు ఛీఫ్ ఇన్‌స్పెక్టరు తగురీతిగా ఆమోదించినదియు అయినట్టి శిక్షణా కేంద్రము లేక సంస్థలో శిక్షణ పొందుటకై తన పేరు ఆక్రమణదారుచే పంపబడుటకు;

(iii) ఫ్యాక్టరీలో తన ఆరోగ్య రక్షణకు లేక భద్రతకు సరిపోవు ఏర్పాటు లేదను విషయములో ఇన్‌స్పెక్టరుకు నేరుగాగాని, తన ప్రతినిధి ద్వారా గాని విన్నవించుకొనుటకు.

112. రాజ్యప్రభుత్వము, ఈ చట్టమునందలి ఏ నిబంధన క్రిందనైనను, విహితపరచవలసిన లేక విహితపరచదగు లేక ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ఉపయుక్తమని భావించబడు ఏ విషయమును గూర్చి అయినను నిబంధించుచు నియమములను చేయవచ్చును. నియమములను చేయుటకు సాధారణ అధికారము.

ఆదేశములు ఇచ్చుటకు కేంద్రమునకు అధికారములు.

113. కేంద్ర ప్రభుత్వము ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటను గూర్చి రాజ్యప్రభుత్వమునకు ఆదేశములు ఈయవచ్చును.

సౌకర్యములు మరియు సౌలభ్యములకై ఎట్టి ఛార్జి చేయబడకుండుట.

114. 46వ పరిచ్ఛేదపు నిబంధనలకులోబడి, ఈ చట్టపు నిబంధనల క్రింద ఆక్రమణదారు సమకూర్చు ఏవైన ఏర్పాట్లు, లేక సౌకర్యములు, లేక సరఫరా చేయు ఏవైన సరంజామా లేక ఉపకరణముల విషయములో ఏ కార్మికుని నుండి గాని ఎట్టి ఫీజు లేక ఛార్జి వసూలు చేయరాదు.

నియమముల ప్రచురణ.

1897 లోని 10.

115. (1) ఈ చట్టము క్రింద చేయబడిన అన్ని నియమములను రాజపత్రములో ప్రచురించవలెను; అవి ముందుగా ప్రచురింపబడవలెనను షరతుకులోబడి యుండును. సాధారణ ఖండముల చట్టము, 1897 లోని 23వ పరిచ్ఛేదపు ఖండము (3) క్రింద నిర్దిష్టపరచవలసిన తేదీ, ప్రతిపాదిత నియమముల ముసాయిదా ప్రచురించబడిన తేదీ నుండి నలుబది అయిదు దినములకు తక్కువ కాకుండా ఉండవలెను.

(2) ఈ చట్టము క్రింద రాజ్యప్రభుత్వము చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలైనంత త్వరగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

ప్రభుత్వ ఫ్యాక్టరీలకు చట్టపు వర్తింపు.

116. వేరు విధముగా నిబంధనలు చేయబడిననే తప్ప, ఈ చట్టము కేంద్ర లేక ఏదేని రాజ్యప్రభుత్వమునకు చెందియున్న ఫ్యాక్టరీలకు వర్తించును.

ఈ చట్టము క్రింద వ్యవహరించుచున్న వ్యక్తులకు రక్షణ.

117. ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేక చేయనుద్దేశించిన దేనిని గూర్చి అయినను ఏ వ్యక్తిపైనను దావా, అభియోగము లేక ఇతర శాసనబద్ధ చర్య ఉండదు.

సమాచారమును వెల్లడిచేయుటకై నిర్బంధన.

118. (1) ఏ ఇన్‌స్పెక్టరుగాని, సేవలో నుండగా లేక సేవను వదలిన తరువాత, ఈ చట్టమును అమలుపరచుటకు సంబంధించి, లేక ఈ చట్టము యొక్క ప్రయోజనముల కొరకు తప్ప అన్యథా, తన పదవీ కర్తవ్యములను నిర్వర్తించుటలో తన ఎరుకలోనికి వచ్చిన ఏదైన వినిర్మాణ, లేక వాణిజ్య వర్తక, లేక ఏదైన కార్యాచరణ ప్రక్రియకు సంబంధించిన ఏదైన సమాచారమును వెల్లడిచేయరాదు.

(2) అట్టి వర్తకము లేక ప్రక్రియ సొంతదారు యొక్క వ్రాతమూలకమైన పూర్వ సమ్మతితో, లేక ఈ చట్టము ననుసరించి (మధ్యవర్తిత్వముతోసహా) ఏదైన శాసనికచర్య నిమిత్తము లేక ఈ చట్టము ననుసరించిగాని, అన్యథాగాని తీసుకొనబడు ఏదైన క్రిమినలు చర్య నిమిత్తము లేక పైన చెప్పబడినట్టి చర్యను గూర్చిన ఏదైన రికార్డు నిమిత్తము ఏదైన సమాచారమును వెల్లడిచేయుటకు ఉపపరిచ్ఛేదము (1)లో నున్నదేదియు వర్తించదు.

(3) ఎవరైన ఇన్‌స్పెక్టరు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించుచో, అతడు ఆరు మాసములదాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో, లేక రెండింటితో శిక్షింపదగి యుండును.

118-ఎ. (1) ప్రతియొక ఇన్‌స్పెక్టరు, ఈ చట్టములోని ఏదేని నిబంధన యొక్క ఉల్లంఘనను గూర్చి తన దృష్టికితేబడిన ఏదైన ఫిర్యాదు ఎచట నుండి వచ్చినదో గోప్యమైనదిగా ఎంచవలెను. సమాచారమును వెల్లడించుటపై నిర్బంధన.

(2) ఏ ఇన్‌స్పెక్టరుగాని ఈ చట్టము క్రింద తనిఖీచేయునపుడు, ఆ తనిఖీని ఫిర్యాదు అందిన మీదట చేయుచున్నట్లు ఆక్రమణదారుకు, మేనేజరుకు లేక అతని ప్రతినిధికి వెల్లడిచేయరాదు:

అయితే, ఫిర్యాదుచేసిన వ్యక్తి అతని పేరు వెల్లడించుటకు సమ్మతించిన సందర్భములో ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు వర్తించదు.

119. ఈ చట్టపు నిబంధనలు, వాటికి అనుగుణముగా కాంట్రాక్టు శ్రమ (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టము, 1970లో లేక తత్సమయమున అమలు నందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, అమలు కలిగియుండును. 1970 లోని 37వ చట్టములో ఏమి ఉన్నప్పటి కినీ, చట్టము అమలు కలిగి యుండును.

120. ఈ పరిచ్ఛేదమునకు అనుబంధితమైన పట్టికలో పొందుపరచబడిన అనుశాసనములు ఇందుమూలముగా రద్దుచేయబడినవి: రద్దు మరియు వ్యావృత్తి.

అయితే ఈ చట్టము అమలులో ఉండియున్నచో ఈ చట్టము క్రింద చేయబడగలినదేదైనను సదరు అనుశాసనముల క్రింద చేయబడినయెడల, అది ఈ చట్టము క్రిందనే చేయబడినట్లు భావించబడవలెను.

(పట్టిక) x x x x x x x x

# ఒకటవ అనుసూచి

(పరిచ్ఛేదము 2 (సిబి) చూడుము)

## సంకటకర ప్రక్రియలతోకూడిన పరిశ్రమల సూచి

1. ఫెర్రస్ మెటలర్జికల్ పరిశ్రమలు
   - సంఘటిత ఇనుము మరియు ఉక్కు
   - లోహ మిశ్రధాతు (ఫెరో-అలాయస్)
   - విశేష ఉక్కు

2. నాన్-ఫెర్రస్ మెటలర్జికల్ పరిశ్రమలు
   - ప్రయిమరీ మెటలర్జికల్ పరిశ్రమలు, అనగా, తుత్తునాగము, సీసము, తామ్రము, మాంగనీసు, మరియు అల్యూమినియం.

3. ఫౌండ్రీలు, (ఫెర్రస్ మరియు నాన్‌ఫెర్రస్)
   - ఇసుక మరియు షాట్ బ్లాస్టింగు ద్వారా శుభ్రముచేయుట లేక నునుపుచేయుట/గరుకుగా చేయుటతోసహా కాస్టింగులు మరియు ఫోర్జింగులు.

4. బొగ్గు (కోకుతోసహా) పరిశ్రమలు.
   - బొగ్గు, లిగ్నైట్, కోకు, మున్నగునవి.
   - ఇంధన గ్యాసులు (బొగ్గుగ్యాసు, ఉత్పాదక గ్యాసు, జలగ్యాసుతో సహా)

5. శక్తి జనన పరిశ్రమలు.

6. పల్పు(గుజ్జు) మరియు కాగితము (కాగితపు ఉత్పత్తులతోసహా) పరిశ్రమలు.

7. ఎరువుల పరిశ్రమలు.
   - నైట్రోజెనస్
   - ఫాస్ఫేటిక్
   - మిశ్రితము

8. సిమెంటు పరిశ్రమలు
   - పోర్టులాండు సిమెంటు (స్లాగ్ సిమెంటు, పుజోలోనా సిమెంటు మరియు వాటి ఉత్పత్తులతోసహా)

9. పెట్రోలియం పరిశ్రమలు
   - నూనెశుద్ధి
   - కందెన నూనెలు మరియు గ్రీజులు

10. పెట్రోకెమికల్ పరిశ్రమలు

11. ఔషధములు మరియు ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు
    - మత్తుమందులు, ఔషధములు మరియు ఫార్మాసూటికల్స్.

12. పులియబెట్టు పరిశ్రమలు (సారాబట్టీలు మరియు బ్రీవరీలు)

13. రబ్బరు (సింథటిక్) పరిశ్రమలు.

14. పెయింట్లు మరియు రంగుల పరిశ్రమలు

15. చర్మశోధన పరిశ్రమలు

16. ఎలెక్ట్రో-ప్లేటింగు పరిశ్రమలు

17. రసాయనిక పరిశ్రమలు
-కోకు ఓవెన్ ఉప ఉత్పత్తులు మరియు కోల్తారు డిస్టిలేషన్ ఉత్పత్తులు
-పారిశ్రామిక గ్యాసులు (నైట్రోజన్, ఆక్సిజన్, ఎసిటిలీన్, ఆర్గాన్, కార్బన్ డయాక్సైడ్, హైడ్రోజన్, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, హాలోజనేటెడ్ హైడ్రోకార్బన్, ఓజోన్ మున్నగునవి)
-పారిశ్రామిక కార్బన్
-క్షారములు మరియు ఆమ్లములు
-క్రోమేట్సు మరియు డైక్రోమేట్సు
-సీసములు మరియు దాని యౌగికములు
-ఎలెక్ట్రో కెమికల్స్ (మెటాలిక్ సోడియం, పొటాషియం మరియు మెగ్నిషియం, క్లోరేట్సు, పర్క్లోరేట్లు, పెరాక్సైడ్సు)
-ఎలెక్ట్రోథర్మల్ ఉత్పత్తులు (కృత్రిమ అపఘర్షకము, క్యాల్షియం కార్బైడ్)
-నైట్రోజనస్ యౌగికములు (సైనైడ్సు, సైనామైడ్సు, మరియు ఇతర నైట్రోజనస్ యౌగికములు)
- భాస్వరము (ఫాస్పరస్) మరియు దాని యౌగికములు
-హ్యాలోజెన్సు మరియు హ్యాలో జెనేటీకృత యౌగికములు (క్లోరైన్ ఫ్లూరైన్, బ్రోమైన్ మరియు అయోడైన్)
-పేలుడు పదార్థములు, (పారిశ్రామిక పేలుడు పదార్థములు, డిటోనేటర్లు మరియు ఫ్యూజులతోసహా)

18. క్రిమినాశకములు, శిలీంధ్రనాశకములు, ఓషధి నాశకములు మరియు ఇతర చీడమందుల పరిశ్రమలు.

19. సింథెటిక్ రెసిన్ మరియు ప్లాస్టిక్‌లు

20. మానవ నిర్మిత ఫైబరు (సెల్లులోసిక్ మరియు నాన్‌సెల్లులోసిక్) పరిశ్రమ.

21. విద్యుత్ అక్యుములేటర్ల తయారీ మరియు మరమ్మత్తు

22. గాజు మరియు పింగాణి

23. ధాతువులకు సానపెట్టుట మరియు మెరుగు పెట్టుట.

24. ఆస్బెస్టాస్ మరియు దాని ఉత్పత్తులను తయారుచేయుట, సంభాళించుట. (హ్యాడ్లింగు) మరియు ప్రాసెస్ చేయుట.

25. వనస్పతి నుండి మరియు జీవరాశి నుండి నూనె మరియు క్రొవ్వుతీయుట.

26. బెన్‌జైన్ మరియు బెన్‌జైన్‌గల పదార్థములను తయారుచేయుట, సంభాళించుట (హ్యాడ్లింగు) మరియు ఉపయోగించుట.

27. కార్బన్‌డైసల్ఫైడ్‌తో కూడిన వినిర్మాణ ప్రక్రియలు మరియు క్రియా కలాపములు.

28. అద్దకపు రంగులు మరియు అద్దకపు రంగు ద్రవ్యములు, వాటి మధ్యస్థములతో సహా.

29. అతి జ్వలనశీల ద్రవ పదార్థములు మరియు గ్యాసులు.

## రెండవ అనుసూచి

(41-ఎఫ్ పరిచ్ఛేదము చూడుము)

## పని పరిసరములలో అనుమతించదగు కొన్ని రసాయనిక పదార్థముల స్థాయి

| వరుస సంఖ్య | పదార్థము | తెరచిపెట్టుటకు అనుమతించదగు పరిమితులు సమయ భార సగటు సాంద్రత (8 గంటలు) పి.పి.ఎమ్. | మి.గ్రా/ఎమ్$^3$ ** | స్వల్ప కాలావధి తెరచిపెట్టు పరిమితి (15 నిముషములు)* పి.పి.ఎమ్.$^3$ | మి.గ్రా/ఎమ్$^3$ ** |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | ఎసెటాల్డిహైడ్ | 100 | 180 | 150 | 270 |
| 2. | ఎసెటిక్ ఆమ్లము | 10 | 25 | 15 | 37 |
| 3. | ఎసెటోన్ | 750 | 1780 | 1000 | 2375 |
| 4. | ఎక్రిలీన్ | 0·1 | 0·25 | 0·3 | 0·8 |
| 5. | ఎక్రిలోనైట్రిల్-స్కిన్ | 2 | 4·5 | .. | .. |
| 6. | ఎల్డ్రిన్-స్కిన్ | .. | 0·25 | .. | .. |
| 7. | ఎల్లిల్‌క్లోరైడ్ | 1 | 3 | 2 | 6 |
| 8. | అమ్మోనియా | 25 | 18 | 35 | 27 |
| 9. | ఎనిలైన్-స్కిన్ | 2 | 10 | .. | .. |
| 10. | ఎనిసిడైన్ (ఓ-పిఎనోమర్స్) స్కిన్ | 0·1 | 0·5 | .. | .. |
| 11. | ఆర్సెనిక్ అండ్ సాల్యుబుల్ యౌగికములు (ఎ.ఎస్. రూపములో) | .. | 0·2 | .. | .. |
| 12. | బెన్‌జీన్ (ఎస్.సి) | 10 | 30 | .. | .. |
| 13. | బెరిలియం అండ్ యౌగికములు (బి.ఇ. రూపములో) (ఎస్.సి.) | .. | 0·002 | .. | .. |
| 14. | బోరోన్ ట్రిఫ్లూరైడ్-సి | 1 | 3 | .. | .. |
| 15. | బ్రోమైన్ | 0·1 | 0·7 | 0·3 | 2 |
| 16. | బ్యూటేన్ | 800 | 1900 | .. | .. |
| 17. | 2 బ్యూటానాన్ (మిథిలిథెల్ కెటోన్-ఎమ్.ఇ.కె) | 200 | 590 | 300 | 835 |
| 18. | ఎన్-బ్యూటిల్ ఎసిటేట్ | 150 | 710 | 200 | 950 |
| 19. | ఎన్-బ్యూటిల్ ఆల్కహాల్-స్కిన్-సి | 50 | 150 | .. | .. |
| 20. | సెక్/టెర్టు బ్యూటిల్ ఎసిటేట్ | 200 | 950 | .. | .. |
| 21. | బ్యూటిల్ మర్కేప్టిన్ | 0·5 | 1·5 | .. | .. |
| 22. | క్యాడ్మియం ధూళి మరియు లవణములు (సి డి రూపములో) | .. | 0·05 | .. | .. |
| 23. | క్యాల్షియం ఆక్సైడ్ | ... | 2 | .. | .. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| --- | --- | --- | --- | --- | --- |
| 24. | కార్బెరిల్ (సెవిన్) | .. | 5 | .. | .. |
| 25. | కార్బోఫ్యూరాన్ (ఫురాడాన్) | .. | 0·1 | .. | .. |
| 26. | కార్బన్ డైసల్ఫైడ్–స్కిన్ | 10 | 30 | .. | .. |
| 27. | కార్బన్ మోనాక్సైడ్ | 50 | 55 | 400 | 440 |
| 28. | కార్బన్ టు ట్రైక్లోరైడ్–స్కిన్(ఎస్·సి) | 5 | 30 | .. | .. |
| 29. | క్లోరెడెన్–స్కిన్ | .. | 0·5 | .. | 2 |
| 30. | క్లోరైన్ | 1 | 3 | 3 | 9 |
| 31. | క్లోరోబెంజిన్ (మోనోక్లోరో బెంజిన్) | 75 | 350 | .. | .. |
| 32. | క్లోరోఫారుమ్(ఎస్·సి) | 10 | 50 | .. | .. |
| 33. | బిస్ (క్లోరోమెథిల్) ఈథర్ (హెచ్·సి) | 0·001 | 0·005 | .. | .. |
| 34. | క్రోమిక్ ఆమ్లము మరియు క్రోమెట్లు (సి·ఆర్· రూపములో) | .. | 0·05 | .. | .. |
| 35. | క్రోమస్ లవణములు (సి·ఆర్· రూపములో) | .. | 0·5 | .. | .. |
| 36. | తామ్ర ధూమము | .. | 0·2 | .. | .. |
| 37. | పత్తి ధూళిముడి | .. | 0·2 | .. | .. |
| 38. | క్రెసోల్, అన్ని ఐసోమర్లు–స్కిన్ | 5 | 22 | .. | .. |
| 39. | స్పైనైడ్స్(సి·ఎన్· రూపములో)–స్కిన్ | .. | 5 | .. | .. |
| 40. | స్పైనోజిన్ | .. | 10 | 20 | .. |
| 41. | డి·డి·టి· (డైక్లోరో డైఫినైల్ ట్రైక్లోరోఎథిన్) | .. | 1 | .. | .. |
| 42. | డెమెటోన్–స్కిన్ | 0·01 | 0·1 | .. | .. |
| 43. | డైజినాన్–స్కిన్ | .. | 0·1 | .. | .. |
| 44. | డైబ్యూటైల్ ప్థెలెట్ | .. | 5 | .. | .. |
| 45. | డైక్లోరోజ్ (డి·డి·వి·పి) స్కిన్ | 0·1 | 1 | .. | .. |
| 46. | డయల్డ్రిన్–స్కిన్ | .. | 0·25 | .. | .. |
| 47. | డైనోట్రోబెంజిన్ (అన్ని ఐసోమర్లు)–స్కిన్ | 0·15 | 1 | .. | .. |
| 48. | డైనైట్రోటోల్యున్–స్కిన్ | .. | 1·5 | .. | .. |
| 49. | డైఫినెల్–(బైఫినైల్) | 0·2 | 1·5 | .. | .. |
| 50. | ఎండోసల్ఫాన్ (థియోడాన్)–స్కిన్ | .. | 0·1 | .. | .. |
| 51. | ఎండ్రిన్–స్కిన్ | .. | 0·1 | .. | .. |
| 52. | ఇథైల్ఎసిటేట్ | 400 | 1400 | .. | .. |
| 53. | ఇథైల్ ఆల్కహాల్ | 1000 | 1900 | .. | .. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| --- | --- | --- | --- | --- | --- |
| 54. | ఇథైలామిన్ | 10 | 18 | .. | .. |
| 55. | ఫ్లోరైడ్స్ (ఎఫ్. రూపములో) | .. | 2.5 | .. | .. |
| 56. | ఫ్లోరిన్ | 1 | 2 | 2 | 4 |
| 57. | ఫార్మల్‌డెహైడ్ (ఎస్.సి) | 1.0 | 1.5 | 2 | 3 |
| 58. | ఫార్మిక్ ఆమ్లము | 5 | 9 | .. | .. |
| 59. | గ్యాసోలిన్ | 300 | 900 | 500 | 1500 |
| 60. | హైడ్రోజైన్-స్కిన్ (ఎస్.సి) | 0.1 | 0.1 | .. | .. |
| 61. | హైడ్రోజన్ క్లోరైడ్-సి | 5 | 7 | .. | .. |
| 62. | హైడ్రోజన్ స్పైనైడ్-స్కిన్-సి | 10 | 10 | .. | .. |
| 63. | హైడ్రోజన్ ఫ్లోరైడ్ (ఎఫ్. రూపములో)-సి | 3 | 2.5 | .. | .. |
| 64. | హైడ్రోజన్ పెరాక్సైడ్ | 1 | 1.5 | .. | .. |
| 65. | హైడ్రోజన్ సల్ఫైడ్ | 10 | 14 | 15 | 21 |
| 66. | అయోడిన్-సి | 0.1 | 1 | .. | .. |
| 67. | ఐరన్ ఆక్సైడ్ ధూమము (ఎఫ్ఓ$_2$ఓ$_3$) (ఎఫ్.ఇ. రూపములో) | .. | 5 | .. | .. |
| 68. | ఐసోయమిల్ ఎసిటేట్ | 100 | 525 | .. | .. |
| 69. | ఐసోయమిల్ ఆల్కహాల్ | 100 | 360 | 125 | 4500 |
| 70. | ఐసోబ్యూటైల్ ఆల్కహాల్ | 50 | 150 | .. | .. |
| 71. | సీసం, ఇన్ ఆర్గానిక్ ధూళి మరియు ధూమము (పి.బి. రూపములో) | .. | 0.15 | .. | .. |
| 72. | లిన్‌డేన్-స్కిన్ | .. | 0.5 | .. | .. |
| 73. | మాలాథియాన్-స్కిన్ | .. | 10 | .. | .. |
| 74. | మాంగనీస్ (ఎమ్.ఎన్. రూపములో) ధూళి మరియు యౌగికములు-సి | .. | 5 | .. | .. |
| 75. | మాంగనీస్ ధూమము (ఎమ్.ఎన్. రూపములో) | .. | 1 | .. | 3 |
| 76. | పాదరసము (హెచ్.జి. రూపములో)-స్కిన్ | | | | |
| | (i) ఆల్కైల్ యౌగికములు | .. | 0.01 | .. | 0.03 |
| | (ii) ఆల్కైల్ భాష్పము తప్ప అన్ని రూపములు | .. | 0.05 | .. | .. |
| 77. | ఎరిల్ మరియు ఇన్ ఆర్గానిక్ యౌగికములు | .. | 0.1 | .. | .. |
| 78. | మిథైల్ఆల్కహాల్ (మిథనోల్)-స్కిన్ | 200 | 260 | 250 | 310 |
| 79. | మిథైల్ సెల్లోసాల్వ్- (2 మెథాక్సీఇథానోల్)-స్కిన్ | 5 | 16 | .. | .. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 80· | మిథైల్ అయినోబ్యూటిల్ కెటోన్ | 50 | 205 | 74 | 300 |
| 81· | మిథైల్ ఐసోసాయనేట్–స్కిన్ | 0·02 | 0·05 | ·· | ·· |
| 82· | నాప్తలిన్ | 10 | 50 | 15 | 75 |
| 83· | నికెల్ కార్బొనిల్ (ఎన్·ఐ· రూపములో) | 0·05 | 0·35 | ·· | ·· |
| 84· | నైట్రిక్ ఆమ్లము | 2 | 5 | 4 | 10 |
| 85· | నైట్రిక్ ఆక్సైడ్ | 25 | 30 | ·· | ·· |
| 86· | నైట్రోబెంజిన్–స్కిన్ | 1 | 5 | ·· | ·· |
| 87· | నైట్రోజన్ డైఆక్సైడ్ | 3 | 6 | 5 | 10 |
| 88· | తైలధూమిక–ఖనిజములు | ·· | 5 | ·· | 10 |
| 89· | ఓజోన్ | 0·1 | 0·2 | 0·3 | 0·6 |
| 90· | పరాథియన్–స్కిన్ | ·· | 0·1 | ·· | ·· |
| 91· | ఫెనోల్–స్కిన్ | 5 | 19 | ·· | ·· |
| 92· | ఫోరేట్ (థిమెట్)–స్కిన్ | ·· | 0·05 | ·· | 0·2 |
| 93· | ఫాస్గాన్ (కార్బొనైల్ క్లోరైడ్) | 0·1 | 0·4 | ·· | ·· |
| 94· | ఫాస్ఫైన్ | 0·3 | 0·4 | 1 | 1 |
| 95· | ఫాస్ఫరిక్ ఆమ్లము | ·· | 1 | ·· | 3 |
| 96· | ఫాస్ఫరస్ (పసుపుపచ్చ) | ·· | 0·1 | ·· | ·· |
| 97· | ఫాస్ఫరస్ పెంటాక్లోరైడ్ | 0·1 | 1 | ·· | ·· |
| 98· | ఫాస్ఫరస్ ట్రైక్లోరైడ్ | 0·2 | 1·5 | 0·5 | 3 |
| 99· | పిక్రిక్ ఆమ్లము–స్కిన్ | ·· | 0·1 | ·· | 0·3 |
| 100· | పైరిడిన్ | 5 | 15 | ·· | ·· |
| 101· | సిలేన్స్ (సిలికాన్ టెట్రా హైడ్రైడ్) | 5 | 7 | ·· | ·· |
| 102· | సోడియం హైడ్రాక్సైడ్–సి | ·· | 2 | ·· | ·· |
| 103· | స్టైరైన్, మోనోమెర్ (ఫినైల్థిలెన్) | 50 | 215 | 100 | 425 |
| 104· | సల్ఫర్ డైఆక్సైడ్ | 2 | 5 | 5 | 10 |
| 105· | సల్ఫర్ హెక్సాఫ్లూరైడ్ | 1000 | 6000 | ·· | ·· |
| 106· | సల్ఫూరిక్ ఆమ్లము | ·· | 1 | ·· | ·· |
| 107· | టెట్రామిథైల్ సీసము (పి·టి· రూపములో)–స్కిన్ | ·· | 0·1 | ·· | ·· |
| 108· | టోలిన్ (టుల్యువోల్) | 100 | 375 | 150 | 560 |
| 109· | ఓ–టుటుయ్యాడైన్–స్కిన్ (ఎస్·సి) | 2 | 9 | ·· | ·· |
| 110· | ట్రైబ్యూటయల్ ఫాస్ఫేటు | 0·2 | 2·5 | ·· | ·· |
| 111· | ట్రైక్లోరొఎథిలెన్ | 50 | 270 | 200 | 1080 |
| 112· | యురేనియం, సహజ (యు రూపములో) | ·· | 0·2 | ·· | 0·6 |
| 113· | వినైల్ క్లోరైడ్ (హెచ్·సి) | 5 | 10 | ·· | ·· |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 114· | వెల్డింగు ధూమము | – | 5 | – | – |
| 115· | జాయలిన్ (ఓ·యమ్–, పి–ఐసోమర్స్) | 100 | 435 | 150 | 655 |
| 116· | జింకు ఆక్సైడు | | | | |
| | ధూమము | – | 5·0 | – | 10 |
| | ధూళి (మొత్తం ధూళి) | – | 10·0 | – | – |
| 117· | జిర్కోనియం సమ్మేళనాలు (జెడ్·ఆర్· రూపములో) | – | 5 | – | 10 |

పిపిఎం$^3$ — 25·సి మరియు 760 టార్ (పాదరసం యొక్క ఎమ్ఎమ్) వాల్యూమ్ గల కలుషితమైన గాలిలోని ప్రతి మిలియను భాగమునకు భాష్పము లేదా గ్యాసు అంశములు·

మిల్లి·గ్రా·/ఎం$^2$ — ప్రతి క్యూబిక్ మీటరు గాలిలో పదార్థపు మిల్లిగ్రాములు·

* — క్రమానుగత తెరచిపెట్టుట మధ్యగల కనీస 60 నిముషముల విరామములతో దినమునకు 4 సార్లకు మించకుండా·

** — మిల్లి·గ్రా·/ఎం$^3$ $\frac{\text{మాలిక్యులర్ వెయిట్}}{24 \cdot 45}$ x పి·పి·ఎం·

సి — సీలింగు పరిమితిని సూచిస్తుంది·

స్కిన్ — మ్యూకస్ మెంబ్రేను మరియు కంటితో సహా, క్యూటానియస్ రూట్ ద్వారా సమగ్రముగా తెరచిపెట్టుటకు చేసే పొటన్షియల్ కాంట్రిబ్యూషనును చూపుతుంది·

ఎస్·సి· — సస్పెక్టెడ్ హ్యూమన్ కార్సినోజెన్స్ సూచిస్తుంది·

హెచ్·సి· — కన్ఫర్మ్డ్ హ్యూమన్ కార్సినోజెన్స్ సూచిస్తుంది·

| పదార్థము | | అనుమతించదగు సమయ-భార సగటు సాంద్రత (టి·డబ్ల్యు·ఏ) (8 గంటలు) |
|---|---|---|
| సిలికా, ఎస్ఐఓ$_2$ | | |
| (ఎ) క్రిస్టాలైన్ | | |
| (i) క్వార్ట్జ్ | | |
| (1) ధూళి గణనను బట్టి | | 10600 / (% క్వార్ట్జ్+10) ఎంపిపిసిఎం |
| (2) శ్వాసనీయ ధూళినిబట్టి | | 10 / (% శ్వాసనీయ క్వార్ట్జ్+2) మిగ్రా/ఎం$^2$ |
| (3) సకల ధూళినిబట్టి | | 10 / (% క్వార్ట్జ్+3) మి·గ్రా/ఎం$^2$ |
| (ii) క్రిస్టొబెలాయట్ | .. | క్వార్ట్జ్‌కు ఎదురుగా తెలిపిన పరిమితిలో సగం |
| (iii) ట్రిడిమైట్ | .. | క్వార్ట్జ్‌కు ఎదురుగా తెలిపిన పరిమితిలో సగం |
| (iv) సిలికా ఫ్యూజుడ్ | .. | క్వార్ట్జ్ కొరకు గల పరిమితి |
| (v)(ఎ) ట్రిపోలి | .. | క్వార్ట్జ్‌కు ఎదురుగా తెలిపిన అంశం (2)లోని సూత్రంలోని పరిమితి |
| (బి) అమోర్ఫాస్ సిలికెట్ | .. | 10 మి·గ్రా/ఎం$^3$ మొత్తం ధూళి |
| ఆస్‌బెస్టాస్ (పెచ్·సి) | .. | *2 ఫైబర్స్/ఎం·ఎల్, పొడవు 5 యు·ఎం·లకు మించి, వెడల్పు 3 యు·ఎం·లకు తక్కువ. |
| పోర్ట్‌లాండు సిమెంటు | .. | 10 ఎం·జి/ఎం$^3$ మొత్తం ధూళిలో 1% కంటే తక్కువ క్వార్ట్జ్. |
| బొగ్గు ధూళి | .. | 2 మి·గ్రా/ఎం$^3$ శ్వాసించగల ధూళి భాగంలో 5% కంటే తక్కువ క్వార్ట్జ్. |

ఎంపిపిసిఎం–లైట్‌ఫీల్డు టెక్నిక్ ద్వారా లెక్కించబడిన ఇమ్‌పిన్‌జర్ నమూనాలపై ఆధారపడి ప్రతి క్యూబిక్ మీటరుకు గాలిలోని మిలియను కణములు.

*మెంబ్రెన్ ఫిల్టర్ పద్ధతి 400 ద్వారా నిర్ణయించిన ప్రకారం–

450 x మెగ్నిఫికేషన్ (4 ఎంఎం ఆబ్జెక్టివ్) ఫేస్ కాంట్రాస్ట్ ఇల్యుమినేషన్.

శ్వాసించగల ధూళి:

ఈ క్రింది లక్షణాలతో స్కిడ్–సెలెక్టరు పోవునపుడు భిన్నము:

| ఎయిరోడైనమిక్ డ్యామీటర్ (యుఎం) (యూనిట్ డెన్సిటి స్పేర్) | %పాసింగ్ సెలెక్టర్ |
|---|---|
| < 2 | 90 |
| 2·5 | 75 |
| 3·5 | 50 |
| 5·0 | 25 |
| 10 | 0 |

## ప్రొవిక్ట్వరేలు

## మూడవ అనుసూచి

(89వ మరియు 90వ పరిచ్ఛేదములు చూడుము)

## అధిసూచించదగు వ్యాధుల సూచి

1. ఏదేని సీసపు తయారీ లేక సీసపు యౌగికము వలన విషప్రయోగము లేక తత్జన్య రోగముతోసహా సీసపు విషప్రయోగము.
2. సీసపు టెట్రా-ఈథైలు విష ప్రయోగము.
3. భాస్వర విష ప్రయోగము లేక తత్జన్య రోగము.
4. పాదరస విష ప్రయోగము లేక తత్జన్య రోగము.
5. మాంగనీసు విష ప్రయోగము లేక తత్జన్య రోగము.
6. పాషాణ విష ప్రయోగము తత్జన్య రోగము.
7. నైట్రసు ధూమములచే విష ప్రయోగము.
8. కార్బను బైసల్ఫైడు విష ప్రయోగము.
9. బెన్జైన్ యొక్క ఏవైనా హోమోలాగులు, వాటి నైట్రో లేక ఏమిడో ఉత్పత్తుల విష ప్రయోగము లేక తత్జన్య రోగముతోసహా బెంజైన్ విష ప్రయోగము.
10. క్రోమ్ అల్సరేషను లేక తత్జన్య రోగము.
11. అంథ్రాక్సు.
12. సిలికోసిసు.
13. అలిఫాటిక్ సిరీసుకు చెందిన హైడ్రో-కార్బనుల హాలోజెన్స్ లేక హాలోజెను ఉత్పత్తుల ద్వారా విషప్రయోగము.
14. (ఎ) రేడియము లేక ఇతర రేడియో ఆక్టివు పదార్థముల.
    (బి) ఎక్స్‌రేల వలని వ్యాధి లక్షణములు.
15. చర్మము యొక్క ప్రాథమిక ఎపిథేలియో మాటసు క్యాన్సరు.
16. టాక్సిక్ రక్తహీనత.
17. విషపదార్థముల వలన కలుగు టాక్సిక్ పచ్చకామెర్లు.
18. ఖనిజ తైలముల మూలముగను తైల ఖనిజములు బేస్‌గా కలిగియుండు యౌగికముల మూలముగను కలుగు ఆయిల్ ఎసిన్ లేక డెర్మాటిటిస్.
19. బైసినోసిస్.
20. అస్బెస్టోసిస్.
21. రసాయనములు, పెయింట్లు నేరుగా అంటుట వలన వచ్చు ఉపజీవికాజన్య (ఆకుపేషనల్) లేక సంస్పర్శజన్య (కాంటాక్టు) డెర్మాటైటిస్; ఇవి రెండు రకములు, అనగా ప్రారంభిక క్షోభకములు (ప్రైమరీ ఇరిటెంట్సు) మరియు అలర్జీ సుగ్రాహికరములు (అలర్జీ సెన్సిటైజర్సు).
22. ధ్వని వలన (అధిక ధ్వనికి గురియగుట వలన) కలుగు వినికిడి నష్టము.
23. బెరీలియం విషప్రయోగము.
24. కార్బన్ మోనో ఆక్సైడ్.
25. బొగ్గుగని కార్మికుల న్యూమోకోనియోసిస్.
26. ఫోస్జెన్ విషప్రయోగము.
27. వృత్తిజన్య క్యాన్సరు.
27. ఇస్సోస్యనెడు విషప్రయోగము.
29. టాక్సిక్ నెఫ్రిటిస్.

రఘుబీర్ సింగ్,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.